తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
విశాఖపట్నం

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

21-3-2023 మంగళవారం సంపుటి : 29
సంచిక : 49, పేజీలు : 10+6 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

# స్కామ్‌ల ఘనత బాబుదే

## స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో కీలకపాత్ర ఆయనదే

## నైపుణ్యత పేరిట వంచనలో నిపుణుడు కూడా ఆయనే

## 371 కోట్లు హారతి కర్పూరం చేయడం అన్యాయం

## సీమెన్స్ సంస్థ రూ. 3 వేల కోట్లు ఇస్తోందని బాబు తప్పుడు ప్రచారం

## ఏపిలో మొదలై విదేశాలకు పాకిన స్కాం: సిఎం జగన్



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అత్యంత నిపుణతతో ప్రభుత్వ, ప్రజల సొమ్మును దోచుకోవడం విపక్షనేత చంద్రబాబు అని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంటు కుంభకోణం రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కీలకంగా వ్యవహరించిన సూత్రదారి చంద్రబాబు అన్నారు. నమ్మిన జనాన్ని,అయిన వాళ్లని మోసగించడంలో ఆయన ఆరితేరిపోయారన్నారు. శాసనసభలో సోమవారం స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై జరిగిన చర్చలో సిఎం జగన్ ఉద్వేగంతో మాట్లాడుతూ స్కిల్ పేరిట చంద్రబాబు ప్రభుత్వం అడ్డంగా దోచుకుందన్నారు.డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతి పెద్దస్కిల్ ఇదన్నారు.రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేసారు.ఈ డబ్బులను డొల్ల కంపెనీ ద్వారా మళ్లించారు.విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారన్నారు. పక్కా స్కిల్డ్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది అన్నారు.నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సిఎం జగన్ మండిపడ్డారు.కేబినేట్‌లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేసారన్నారు.ఈ స్కామ్ ఏపిలో మొదలై విదేశాలకు పాకిందన్నారు. విదేశాల నుంచి డొల్ల కంపెనీల ≫2

## నేటి నుంచి ఉద్యోగుల

# 'వర్క్ టు రూల్'

**ఒంగోలు, మార్చి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర కమిటీ ముందుగా తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి మద్దతు కోరుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఉద్యోగులమంతా చేయి చేయి కలుపుదాం ఉద్యమానికి బలోపేతం చేద్దాం అనే కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగులను ప్రత్యక్షంగా కలిసేందుకు ఒంగోలు కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి పలు ప్రభుత్వ కార్యాలయాల సందర్శన చేసిన అనంతరం ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియా మాట్లాడుతూ ఉద్యోగులు అంతా ప్రభుత్వంలో భాగస్వామ్యాలే ≫2

## విద్యా సంస్కరణల అమలులో

# టీచర్లే కీలకం

### ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాలి

### సిఎం జగన్‌ను కలుసుకొని ధన్యవాదాలు తెలిపిన కొత్త ఎమ్మెల్సీలు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణలను అమలు చేయడంలో ఉపాధ్యాయులు కీలక భాగస్వామం తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల విద్యార్ధులను అక్షరజ్ఞానవంతులుగా, ప్రపంచ స్థాయి విజ్ఞానవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు.శాసనమండలికి ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి ఇటీవల ఎంపికైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రరెడ్డి, ఎ,మధుసూదన్‌లు సిఎం జగన్‌ను సోమవారం ప్రత్యేకంగా కలుసుకున్నారు. తమకు మద్దతును అందించి గెలవడానికి సహకరించిన సిఎం జగన్‌కు ≫2






21-03Pg2exHMNWJQE:Layout 1 3/21/23 12:11 AM Page 1





సోమవారం సిఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

# స్కామ్‌ల ఘనత బాబుదే

≫ ద్వారా తిరిగి సొమ్ము రాష్ట్రానికి వచ్చిందన్నారు. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ.371కోట్లు కొట్టేశారన్నారు,.చంద్రబాబు ముఠా విజన్ ప్రకారం స్కామ్ చేసారన్నారు. దోచేసిన డబ్బు ఎలా జేబులోకి తెచ్చుకోవాలో బాబుకు తెలుసున్నారు. ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏం చేయాలో బాబు పక్కాగా ప్లాన్ చేసాడన్నారు. ఇవన్నీ ఒక క్రిమినల్ మాత్రమే చేయగలడన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ స్కాం ఊపిరిపోసుకుందన్నారు.ఏదైనా ప్రాజెక్టు చేపడితే పూర్తి చర్చ జరగాలన్నారు.చంద్రబాబు టెండర్ల ప్రక్రియకుడా చేపట్టలేదన్నారు. లోపాయికారీ ఒప్పందంతో దోపిడికి పాల్పడ్డారన్నారు. సీమెన్స్ అనే ప్రైవేటు సంస్థ రూ.3వేలు కోట్లు ఇస్తోందని ప్రచారం చేసారన్నారు.ఒక్క ప్రైవేటు కంపెనీ ఎక్కడైనా రూ.మూడు వేలు గ్రాంట్ ఇస్తుందా? డీపీఆర్‌ను సైతం తయారు చేయించలేదన్నారు.సీమెన్స్ కంపెనీలోని వ్యక్తితో లాలూచిపడ్డారు. చంద్రబాబు అన్ని నిబంధనలను బేఖాతరు చేసారు.ఆయన చెప్పిందు వేదం అన్నట్లుగా ప్రవర్తించారు.

ఈ స్కామపై చంద్రబాబు అనుకూల మీడియా ఎందుకు ప్రస్తావించలేదన్నారు.స్కామ్ దత్తపుత్రుడు కుడా మౌనంగా ఉన్నాడన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానమన్నారు.ఎవరు రాయడం, ఎవడూ చూపడన్నారు. ఎవరు అడగడన్నారు. ఈ స్కామ్‌పై ఎందుకు ప్రభుత్వ ప్రతికూల ప్రసార మాధ్యమాలు ఎందుకు స్పందించాడన్నారు.ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు.మిగిలిన రూ.3వేలు కోట్లు సీమెన్స్ ఇస్తుందని ప్రచారం చేసారు.కేబినేట్ నిర్ణయం ఒప్పందానికి సంబంధం లేకుండా జీవో స్వరూపాన్ని మొత్తం మార్చేసారు. జీవో వేరే,ఒప్పందం వేరు అన్నారు.మరి సంతకాలు ఎలా చేసారన్నారు.ఈ ప్రాజెక్ట్ మొత _ంలో చంద్రబాబు కీలక పాత్ర అన్నారు. ఆరు క్లస్టరు ఏర్పాటు చేసామని జీవోలో చెప్పారు.ఒక క్లస్టర్ రూ.546 కోట్లు ఖర్చు చేస్తామన్నారు.మిగిలిన రూ.3వేల కోట్లు సీమెన్ ఇస్తుందని జీవోలో చెప్పారు.90శాతం సీమెన్స్ 10శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు.

**సిఎం జగన్‌ను కలిసిన ఎంఎల్‌ఏలు**

శాసన సభా కార్యాలయంలో సిఎం జగన్‌ను ఎంఎల్‌ఏలు కలుసుకున్నారు. టిడిపి అసెంబ్లీలో చేసిన గలాభా గురించి వివరించారు.వారు జరిపిన దాడిలో తన ముంజేతికి తగిలిన గాయాన్ని ఎంఎల్ఏ సుధాకర్‌బాబు చూపించారు.స్పీకరు విషయంలో వారు వ్యవహరించిన తీరు తెలిపారు. వారి పట్ల ఉపేక్షతగదని తాను ముందు నుంచి చెబుతున్నానని సిఎం జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వాస్తవాలను చంద్రబాబు ఆదేశాలతో ఆయన బృందం చేసే దౌర్జన్యాలను ప్రజలకు చెప్పాలన్నారు.కేమేరాల్లో నిజాలుంటాయి. వాటిని ప్రజల ముందు ఉంచుదామన్నారు.హోం మంత్రి తానేటి వనిత, మంత్రి పినిపె విశ్వరూప్,ఎంఎల్ఏలు ఎలిజా తదితరులు సిఎం జగన్‌ను కలిసారు.

# వివేకా హత్య కేసులో ఎందుకంత జాప్యం

## కేసు వివరాలను షీల్డ్ కవర్‌లో అందజేయండి

## సిబిఐకి సుప్రీంకోర్టు ఆదేశం

## విచారణాధికారిని మార్పు చేయాలని యోచిస్తున్నారా

## సిబిఐ డైరెక్టర్‌ను ప్రశ్నించిన అత్యున్నత న్యాయస్థానం

## తెలంగాణ హైకోర్టులో భాస్కర్‌రెడ్డి పిటిషన్

**కడప క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:** వివేకా హత్య జరిగి 4 సంవత్సరాలు పూర్తయినా ఈ కేసులో ఎందుకు దర్యాప్తు ఆలస్యం అవుతోందని సుప్రీంకోర్టు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఈ కేసులో మరేదైనా కోణంఉందా.. లేక విచారణాధికారి ఆలస్యం చేస్తున్నాడా? ఇప్పటి వరకు జరిగిన విచారణకు సంబంధించి దర్యాప్తు నివేదికను షీల్డ్ కవరులో వెంటనే కోర్టుకు అందజేయాలని అత్యున్నత న్యాయస్థానం సిబిఐని ఆదేశించింది. అంతేకాకుండా ఈ కేసులో ఇప్పటి వరకు ఉన్న దర్యాప్తు అధికారిని మార్చాలని సిబిఐ యోచిస్తోందా అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సిబిఐ డైరెక్టర్ వెంటనే కోర్టుకు తెలపాలని ఈ సందర్భంగా కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదేశించింది. సోమవారం సుప్రీంకోర్టు ఈ కేసులో విచారణపై అసహనం వ్యక్తం చేస్తూ కేసు త్వరితగతిన పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించింది. అందుకు ప్రధాన కారణం ఈ కేసులో మొదటి నుంచి కుట్రదారులుగా, అనుమానితులుగా ఉన్న కడప ఎంపీ, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు విచారణ వేగవంతం అయినట్లు కనిపిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో విచారణ జరగలేదని అంతేకాకుండా కేసు దర్యాప్తును ఎందుకు ముందుకు సాగడం లేదన్న ప్రశ్నలతో ధర్మాసనం ఓ వైపు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇందుకు ప్రధాన కారణం ఈ కేసులో అనుమానితుగా ఉన్న కడప ఎంపీ అవినాష్ సిబిఐ విచారణ పేరుతో తన కుటుంబాన్ని వేధిస్తోందని అంతే కాకుండా విచారణాధికారి ఎస్పీ రాంసింగ్ విచారణ సమయంలో హైదరాబాదులోని కోఠీ సిబిఐ కార్యాలయంలో తన వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా నమోదు చేయలేదని ఆ సమయంలో విచారణాధికారి రికార్డింగ్‌కు సంబంధించిన కంప్యూటర్ మౌస్ తీసుకొని మధ్య మధ్యలో రికార్డింగ్‌ను మార్పులు, చేర్పులు చేస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా మృతుడు వివేకా కుటుంబంలో అంతర్గత కలహాలుండడంతో పాటు ఆయన 2వ వివాహం చేసుకోవడంతో ఆయన కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు ఈ హత్యలో ప్రమేయం ఉందంటూ ఆయన తన పిటీషన్‌లో పేర్కొన్నాడు. అయితే సునీతారెడ్డి ఈ కేసులో తాను కూడా ఇంప్లీడ్ అయ్యి ఒక పిటీషన్ ఆమె దాఖలు చేసింది. ఈ కేసును తప్పు దారి పట్టించేందుకు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ఎంపీ అవినాష్‌రెడ్డి కోర్టు ఎక్కి అడ్డదారులు తొక్కుతున్నారని విచారణను పక్కదారి పట్టిస్తున్నాడని ఆమె తన పిటీషన్‌లోపేర్కొంది. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు గత శుక్రవారం 17వ తేదీ అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన పిటీషన్ కొట్టి వేస్తూ విచారణ సమయంలో కేవలం 2 అంశాలను మాత్రమే ఆయనకు అనుకూలంగా తీర్పునిచ్చింది. సిబిఐ అధికారుల విచారణలో ఆడియో, వీడియో రికార్డులు అవినాష్ న్యాయవాది విచారణ సమయంలో అవినాష్‌రెడ్డి న్యాయవాదికి కనిపించేలా చూడాలని సిబిఐని ఆదేశించింది. ఈ తరుణంలో ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిని కూడా విచారణకు రావాలంటూ పలుమార్లు సిబిఐ నోటీసులు జారీ చేసింది. అయితే గతంలో పులివెందులలో భాస్కర్‌రెడ్డి ఆర్ అండ్ బీ అతిథి గృహంలో పలుమార్లు విచారణకు హాజరైనప్పటికీ తాజాగా ప్రస్తుతం సిబిఐఇచ్చిన నోటీసులకు ఆయన స్పందించలేదు. ఒక దశలో విచారణ కొరకు కడప కేంద్ర కారాగారం అతిథి గృహం వద్దకు వెళ్లగా అక్కడ సిబిఐ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆయన వెనుదిరిగారు. తాజాగా ఈ కేసులో అనుమానితునిగా ఉన్న ఎంపీ అవినాష్ తండ్రి భాస్కర్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో సోమవారం దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని తీసివేయాలంటూ ఒక పిటీషన్ దాఖలు చేశారు. దస్తగిరి ఈ కేసులో ప్రధాననిందితుడని అయితే అతను బెయిల్‌పై అప్రూవర్‌గా మారాడని తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తూ ఈ కేసులో తమను ఇబ్బంది పెడుతున్నాడని ఎలాంటి ప్రమేయం లేని తమ పాత్ర ఉందని సిబిఐకి వాంగ్మూలం ఇచ్చాడని దస్తగిరి బెయిల్ రద్దు చేస్తూ అతన్ని రిమాండ్‌కు తరలించాలని భాస్కర్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నాడు. అయితే వివేకా కుమార్తె సునీత ఈ పిటీషన్‌లో తాను కూడా ఇంప్లీడ్ అవుతున్నట్లు పిటీషన్ దాఖలు చేసింది.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా భేటీ దృశ్యం

# భారత్-జపాన్ ద్వైపాక్షికబంధం మరింత శక్తిమంతం

## ప్రధాని మోడీతో జపాన్‌ప్రధాని కిషిడా భేటీ

**న్యూఢిల్లీ, మార్చి 20:** భారత్ జపాన్‌లమధ్య రక్షణరంగం, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు హైటెక్నాలజీ రంగాల్లో పరస్పరసహకారం మరింత పెంపొందించుకోవాలని ఇరుదేశాలప్రధానమంత్రులు నిర్ణయించారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా ఒకరోజుపర్యటననిమిత్తం భారత్‌కు వచ్చిన సందర్భంగా ప్రధానిమోడీతో భేటీ అయ్యారు. ఇరు దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడాలని ఆకాక్షించారు. జి20 అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ సదస్సును విజయంతంగా నిర్వహించుకునేదిశగా ప్రణాళికలతోపాటు జి7 దేశాలకు జపాన్ అధ్యక్షత వహిస్తుంది. ఈ సందర్భంగానే రెండుదేశాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న కీలక సమస్యలపైనా చర్చలుజరిపారు. ముందు ప్రతినిధిబృందం స్థాయిలో జరిగిన చర్చలుఫలవంతం అయ్యాయని రెండుదేశాలుప్రకటించాయి. భారత్‌జపాన్ భాగస్వామ్యం శాంతియుతంగా స్థిరంగా కొనసాగాలని కొవిడ్ అనంతర ప్రపంచానికి రెండుదేశాలు కీలకం కావాలని ఆకాంక్షను వ్యక్తంచేసినట్లు విదేశాంగ శాఖప్రతినిది అరిందమ్ బాగ్చి వెల్లడించారు. తన పర్యటన రెండుదేశాలమధ్య వ్యూహాత్మక, ప్రత్యేక ప్రపంచ స్థాయి భాగస్వామ్యానికి దోహదంచేస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జపాన్ జి7దేశాల అధ్యక్షతస్థానంలో ఉంది. అలాగేభారత్ జి20 దేశాలకు అధ్యక్షస్థానంలో కొనసాగుతున్నది. ఈసందర్భంలోనే జపాన్; భారత్‌లు అంతర్జాతీయంగా ప్రపంచదేశాలతో ఏవిధంగా స్పందించాలన్న అంశంపైనే ఇద్దరిమధ్య కీలక చర్చలు కూడా చోటుచేసుకున్నాయి. దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా మిలిటరీ విన్యాసాలను వేగంతంచేయడం, దూకుడు ప్రదర్శిస్తున్న తరుణంలో రెండుదేశాల మధ్య సంబంధాలు ఇపుడు కీలకం అయ్యాయి. గత ఏడాది మార్చిలో భారత్ పర్యటన సందర్భంగా కిషిడా భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 3.20 లక్షలకోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లుప్రకటించారు.

# టీచర్లే కీలకం

≫ వారు ధన్యవాదాలు తెలిపారు.విజయం సాధించినవారికి సిఎం జగన్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నారు. నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు.మనం చేసే ప్రతిపని ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు, ప్రజలకు తెలిసే విధంగా ఎంఎల్‌సీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పొరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగివున్నాయన్నారు. పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు. నాడు,నేడు రెండోదశఖర్చు అంచనా రూ.11,267 కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజినీర్లు,సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు,స్కూల్‌లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధను చూపించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.మనబడినాడు-నేడు యథావిధిగా కొనసాగిస్తున్నామన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:20/03/23

| DAY - SINGAM SERIES Dr No:179 | DAY - KUIL SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 324154 | 1st Prize Rs.100000/- 275483 |
| 2nd Prize Rs.7000/- 71930 | 2nd Prize Rs.7000/- 95296 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00040 02518 13751 27158 56232 | 22144 29711 38365 49614 50298 |
| 72983 73885 81076 81964 99080 | 52030 69386 73813 78743 82786 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0356 1511 1801 2160 2362 2499 7914 | 0268 1569 2253 2265 3469 4036 6507 |
| 8022 8454 9028 | 7530 8781 9034 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0896 2361 2457 3354 3856 3971 4754 | 0207 0706 1562 1595 2149 2566 3569 |
| 6470 6993 7127 | 3979 7348 7504 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1002 2614 4709 6468 8225 9232 | 0049 1876 3609 4906 6212 7661 9109 |
| 0172 1269 2714 4766 6469 8236 9267 | 0093 2210 3611 4952 6326 7791 9189 |
| 0211 1285 2847 4866 6507 8249 9349 | 0487 2242 3641 5112 6360 7826 9265 |
| 0417 1292 2869 4876 6566 8276 9465 | 0509 2249 3703 5119 6437 7864 9374 |
| 0553 1311 2914 5000 6668 8300 9561 | 0670 2281 3743 5171 6575 8107 9396 |
| 0663 1332 3083 5056 6749 8357 9566 | 0829 2401 4089 5213 6722 8116 9415 |
| 0731 1479 3137 5099 6849 8407 9620 | 1032 2592 4214 5288 6809 8179 9522 |
| 0737 1537 3480 5526 6862 8576 9788 | 1193 2746 4216 5324 6840 8280 9578 |
| 0787 1589 3999 5567 7134 8604 9830 | 1230 2752 4396 5568 6903 8284 9602 |
| 0793 1658 4107 5763 7376 8774 9980 | 1319 2969 4461 5667 6954 8444 9940 |
| 0824 1686 4189 5770 7458 8781 | 1361 3106 4651 5787 7123 8464 |
| 0834 1913 4312 5801 7589 9045 | 1394 3225 4676 5831 7184 8734 |
| 0865 2398 4421 5856 7603 9048 | 1567 3381 4681 5965 7216 8772 |
| 0877 2414 4543 6070 7776 9076 | 1837 3399 4746 6041 7407 8885 |
| 1000 2464 4604 6406 8096 9225 | 1855 3582 4867 6172 7487 8913 |

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:20/03/23

| DAY - ROSA SERIES Dr No:179 | DAY - DEAR SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.100000/- 728269 | 1st Prize Rs.100000/- 853697 |
| 2nd Prize Rs.7000/- 46083 | 2nd Prize Rs.7000/- 25826 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00407 01986 02419 12970 27166 | 00695 05025 07811 14342 20288 |
| 29723 30582 32600 90880 99035 | 41852 49787 51486 77497 91427 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0973 3134 3606 3824 4288 7220 9073 | 2987 3828 4825 6516 6886 6983 7254 |
| 9352 9430 9557 | 7582 7862 9440 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1602 1827 2115 2204 3648 4302 5912 | 0631 0772 0916 3323 4372 5878 6017 |
| 6155 8181 9560 | 7779 8739 9774 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0215 2099 3077 4594 5819 7112 8443 | 0053 1549 3208 4667 6398 7767 9308 |
| 0313 2129 3427 4732 6008 7184 8727 | 0066 1776 3336 4837 6541 7803 9490 |
| 0416 2133 3473 4740 6057 7483 8752 | 0073 1779 3367 4889 6606 7843 9515 |
| 0447 2542 3603 4770 6078 7503 9001 | 0085 1948 3441 4898 6819 7846 9549 |
| 0628 2709 3645 4816 6118 7515 9065 | 0137 2122 3486 4995 6912 7906 9587 |
| 0885 2779 3698 5169 6135 7523 9164 | 0316 2250 3493 5234 7029 7927 9633 |
| 0920 2825 3700 5252 6196 7556 9177 | 0396 2421 3560 5265 7037 8423 9650 |
| 0925 2864 3708 5272 6257 7634 9359 | 0406 2495 3687 5535 7067 8481 9731 |
| 1159 2880 3730 5348 6260 7652 9836 | 0546 2712 3893 5589 7084 8558 9819 |
| 1264 2933 3757 5465 6366 7772 9987 | 0645 2826 3908 5672 7086 8785 9845 |
| 1310 2981 3821 5543 6379 7780 | 1052 2837 3948 5966 7138 8812 |
| 1642 3004 3937 5580 6450 7798 | 1259 2891 3993 6027 7435 8925 |
| 1916 3021 4395 5587 6812 8134 | 1383 3059 4013 6119 7519 8943 |
| 1963 3035 4514 5645 6994 8145 | 1493 3106 4329 6141 7702 8951 |
| 2062 3060 4554 5687 7085 8271 | 1497 3207 4345 6209 7707 9301 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:20/03/23

| DAY - THANGAM SERIES Dr No:179 | DAY - VAIRAM SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.100000/- 446341 | 1st Prize Rs.50000/- 563126 |
| 2nd Prize Rs.7000/- 33020 | 2nd Prize Rs.7000/- 66293 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13510 16514 26141 31042 49290 | 08655 18103 21858 28027 34676 |
| 52037 61516 62119 65803 68849 | 45582 59546 67696 69029 96568 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0321 1582 3536 3812 4056 5252 7166 | 3223 3825 4220 4429 6361 6769 7155 |
| 7300 7706 8876 | 7216 7357 8539 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0351 0839 1484 2279 2922 3586 4756 | 0117 2240 3038 3236 4776 6679 6707 |
| 5193 6836 9814 | 7783 9157 9710 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0284 1674 3011 4459 5712 7194 8612 | 0101 1668 3074 4415 5431 6746 8786 |
| 0335 1746 3070 4517 5884 7267 8763 | 0476 1887 3224 4470 5469 6755 8822 |
| 0356 1945 3092 4523 6175 7389 8766 | 0545 1919 3310 4672 5578 6779 8882 |
| 0398 2231 3268 4555 6255 7494 8952 | 0648 1960 3338 4871 5664 6806 9083 |
| 0439 2358 3408 4730 6259 7518 9232 | 0836 1990 3425 4884 5689 6922 9107 |
| 0543 2365 3486 4734 6292 7556 9251 | 0881 1999 3483 4902 5844 7028 9522 |
| 0576 2427 3710 4812 6519 7792 9363 | 0994 2046 3539 4971 5847 7048 9539 |
| 0594 2496 3715 4996 6682 8135 9612 | 1038 2235 3563 4987 5951 7186 9594 |
| 0611 2714 3749 5084 6715 8223 9673 | 1104 2351 3712 5097 5958 7332 9681 |
| 0990 2722 3795 5125 6720 8300 9995 | 1178 2529 3750 5132 6029 7334 9698 |
| 1031 2770 3916 5280 6950 8378 | 1292 2663 3848 5228 6319 7623 |
| 1170 2958 3988 5325 7033 8380 | 1401 2675 4188 5255 6338 7652 |
| 1394 2967 4000 5347 7069 8383 | 1501 2733 4249 5335 6505 8126 |
| 1418 2980 4187 5583 7117 8393 | 1571 2820 4354 5381 6546 8279 |
| 1429 2988 4201 5588 7141 8563 | 1595 2953 4398 5383 6637 8298 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:20/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:179 | DAY - MANI SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 193874 | 1st Prize Rs.50000/- 395257 |
| 2nd Prize Rs.7000/- 94828 | 2nd Prize Rs.7000/- 94334 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05898 10880 49931 55614 58121 | 07012 13662 24824 25191 32747 |
| 69432 71187 79649 88205 94284 | 42475 50106 71962 88383 99301 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0051 1935 2215 2331 2717 4066 4884 | 1230 2528 3672 3792 5043 7914 8866 |
| 6173 9421 9831 | 9003 9310 9507 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0544 1474 1825 3109 3409 3535 5791 | 2757 3693 5415 6530 6821 8527 8591 |
| 6394 9442 9712 | 8727 9280 9758 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0298 1665 3720 5036 6399 8023 8789 | 0117 1495 2789 3435 5004 6466 8759 |
| 0314 2052 3755 5140 6402 8051 8820 | 0172 1642 2800 3574 5009 6482 8940 |
| 0328 2204 3763 5225 6449 8054 8995 | 0350 1671 2822 3734 5148 6589 9251 |
| 0410 2317 3788 5237 6751 8101 9126 | 0392 1871 2923 3758 5227 6616 9286 |
| 0495 2397 3828 5319 6967 8158 9257 | 0515 1967 2984 3781 5399 6951 9549 |
| 0608 2516 3842 5459 6980 8186 9429 | 0522 2120 3081 4000 5451 7050 9689 |
| 0637 2723 3970 5479 6993 8259 9447 | 0546 2248 3092 4231 5493 7179 9818 |
| 0684 2858 4150 5800 7056 8306 9491 | 0554 2283 3112 4256 5588 7186 9939 |
| 0860 2938 4214 5854 7301 8328 9824 | 0621 2286 3211 4344 5619 7377 9990 |
| 0909 3054 4322 5911 7705 8403 9894 | 0868 2323 3222 4382 6108 7700 9995 |
| 1139 3160 4730 6018 7789 8459 | 0970 2659 3232 4388 6125 8240 |
| 1405 3230 4826 6118 7873 8504 | 1063 2673 3272 4421 6126 8391 |
| 1436 3233 4908 6253 7993 8668 | 1224 2684 3288 4670 6419 8406 |
| 1437 3337 4998 6275 8005 8677 | 1270 2735 3333 4735 6423 8423 |
| 1494 3663 5019 6375 8010 8715 | 1334 2751 3407 4915 6462 8684 |


**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:20/03/23

| DAY - KUMARAN SERIES Dr No:179 | DAY - VISHNU SERIES Dr No:179 |
|---|---|
| 1st Prize Rs.50000/- 524639 | 1st Prize Rs.50000/- 247641 |
| 2nd Prize Rs.7000/- 85926 | 2nd Prize Rs.7000/- 67584 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00466 08549 24631 28844 31046 | 07738 11074 21639 23192 28948 |
| 32945 40630 56991 95415 97807 | 34169 56754 73254 73868 90795 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0897 1087 2659 3140 3890 4491 5154 | 0694 2426 3909 5544 5650 5727 7153 |
| 6360 8288 8483 | 8416 9226 9870 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1115 1954 2640 2997 3636 5665 6642 | 0191 0865 4335 4624 5192 6850 7267 |
| 6943 8257 8736 | 7308 7520 8210 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1767 2957 3891 5573 6741 8588 | 0037 1081 3095 4632 6367 7892 9397 |
| 0174 1972 2959 4085 5625 6893 8654 | 0180 1224 3175 4674 6575 8067 9450 |
| 0456 1975 3012 4187 5764 7179 8684 | 0259 1282 3395 4890 6769 8109 9504 |
| 0519 2009 3223 4310 6128 7236 8727 | 0287 1369 3475 4988 7053 8166 9640 |
| 0647 2026 3248 4336 6142 7251 8879 | 0300 1632 3527 5022 7100 8221 9669 |
| 0719 2115 3400 4403 6151 7355 8885 | 0369 1730 3619 5035 7118 8259 9689 |
| 0959 2170 3468 4443 6195 7379 8947 | 0372 2093 3659 5077 7148 8302 9740 |
| 0992 2178 3511 4622 6237 7443 8962 | 0410 2119 3853 5359 7301 8614 9768 |
| 1123 2249 3541 4676 6262 7621 9499 | 0417 2431 3908 5479 7318 8883 9804 |
| 1598 2376 3567 4684 6378 7702 9586 | 0606 2515 4152 5730 7371 9061 9960 |
| 1676 2668 3596 4959 6387 7717 | 0641 2816 4161 5827 7404 9062 |
| 1678 2710 3602 5020 6561 7942 | 0738 2912 4183 5857 7594 9077 |
| 1680 2731 3674 5084 6591 7965 | 0739 2924 4398 6067 7861 9270 |
| 1699 2785 3720 5279 6667 8123 | 0745 2955 4408 6247 7866 9313 |
| 1725 2786 3787 5508 6679 8208 | 0986 3012 4617 6273 7890 9381 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:20/03/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:179 | DAY - LION SERIES Dr No:38 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965982 | 1st Prize Rs.50000/- 742468 |
| 2nd Prize Rs.7000/- 36427 | 2nd Prize Rs.7000/- 95342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15790 18563 29576 39786 42785 | 14738 16560 26365 29667 38567 |
| 47602 51274 77443 84139 97423 | 64539 74831 83499 87614 95094 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0003 0333 1236 2476 3446 5176 6842 | 0261 0655 1723 2204 2955 3781 3862 |
| 7104 7218 8910 | 5176 5499 9406 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0754 1151 4151 4691 5019 5170 6467 | 4507 5830 6798 7325 7741 8204 9548 |
| 6825 7452 8785 | 9658 9685 9872 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1415 3011 4710 5684 7854 9104 | 0089 1372 3032 4554 6306 7355 8841 |
| 0018 1447 3117 4795 5747 8216 9135 | 0109 1487 3182 4585 6546 7553 8989 |
| 0071 1463 3274 4796 5969 8269 9199 | 0154 1785 3198 4890 6548 7598 9006 |
| 0097 1514 3275 4807 5985 8338 9278 | 0184 2078 3359 5215 6549 7745 9089 |
| 0105 1735 3294 4826 5988 8505 9373 | 0203 2105 3580 5235 6561 7874 9280 |
| 0124 1786 3367 4835 6039 8518 9388 | 0217 2191 3767 5301 6601 7996 9337 |
| 0207 1866 3377 4892 6049 8548 9487 | 0337 2312 3814 5354 6860 8005 9382 |
| 0567 1887 3585 5236 6086 8603 9593 | 0445 2318 3817 5450 6994 8031 9489 |
| 0579 1929 3744 5319 6562 8658 9807 | 0538 2435 3931 5559 7052 8104 9906 |
| 0661 2012 3808 5447 6971 8697 9811 | 0714 2488 4072 5680 7125 8181 9967 |
| 0827 2176 3809 5475 7020 8709 | 1058 2593 4122 5681 7128 8418 |
| 0926 2192 3930 5545 7281 8846 | 1112 2736 4227 5683 7179 8630 |
| 1146 2194 4052 5594 7342 9006 | 1220 2743 4315 5930 7256 8654 |
| 1240 2401 4345 5629 7729 9077 | 1231 2925 4485 6115 7304 8794 |
| 1414 2526 4479 5634 7782 9098 | 1362 3028 4516 6262 7311 8815 |

# అసెంబ్లీ చరిత్రలో మార్చి20 ఒక చీకటి రోజు: మంత్రి వేణుగోపాల్



**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ చరిత్రలో ఈ మార్చి20 ఒక చీకటి రోజు (బ్లాక్‌డే) అని సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ విమర్శించారు. ఏడు రోజులుగా అసెంబ్లీలో టిడిపి శాసనసభ్యుడు డోలా వీరాంజనేయస్వామి స్పీకర్‌ను పదేపదే దుర్భాషలాడుతున్నారన్నారు, ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ఏకంగా ఈ రోజు స్పీకర్‌పై దాడికి దిగారన్నారు.ఈ రోజు చరిత్రలో దురదృష్టకరమైన దినమన్నారు.ప్రతిపక్షనాయకుడు ఎక్కడో కూర్చొని దశ,దిశ చేస్తుంటాడన్నారు. సభకు రాదని మండిపడ్డారు, అసెంబ్లీ సమావేశాల్లో సభ్యసమాజం తలదించుకునేలా టిడిపి సభ్యులు వ్యవహరిస్తున్నారన్నారు, టిడిపి సభ్యుల చర్చ లేవనెత్తడం,వాకౌట్ చేయడం ఇదే వారి పని అన్నారు.ఏడు రోజులుగా స్పీకర్‌ను దుర్భాషలాడు తున్నారన్నారు.ఈ రోజు స్పీకర్‌పై దాడికి దిగారు. వెల్‌లోకి వెళ్లడమే నేరం, పైగా ప్లకార్డులతో నిరసరన తెలిపారు. హద్దులు దాటి సభాపతిపై దాడిచేసారన్నారు.భర్తను కొట్టినమ్మ భావురుమన్నట్లుంది టిడిపి తీరన్నారు. మాపై వారేదాడిచేసి, నింద మాపై వేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో చర్చ జరుగకూడదనే పథకం ప్రకారం ఈ రోజు గొడవ చేసార అని మంత్రి తెలిపారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘోరంగా విఫలమవుతుందన్నారు.

# నేటి నుంచి ఉద్యోగులు 'వర్క్ టు రూల్'

≫ అంటున్న ప్రభుత్వం ఉద్యోగుల పరిస్థితి చూస్తుంటే మా డబ్బులు మాకు ఇవ్వండి, మా బకాయిలు మాకు చెల్లించండి. మా జీతాలు, మా పెన్షన్లు మాకు ఒకటో తేదీన ఇవ్వండి మహాప్రభో అని వేడుకుంటూ ఇన్నాళ్లు వేచి చూసి తప్పని పరిస్థితుల్లో ఉద్యమానికి సిద్ధపడ్డాయని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక,ఆర్థికేతర సమస్యలతో పాటుగా ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చిన సిపియస్‌ను తక్షణమే రద్దు చేయాలని ఇప్పటికైనా 21 సంవత్సరాలు పూర్తయినా సరే నేటికి క్రమబద్ధీకరణ కాకుండా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని ,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ,ఎంప్లాయిస్ హెల్త్‌కార్డులు (ఇహెచ్‌ఎస్) పూర్తిగా వినియోగంలోకి తేవాలని కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని బొప్పరాజు డిమాండ్ చేశారు.

# ఆత్మకూరు సిఐ గుండెపోటుతో మృతి



**ఆత్మకూరు,మార్చి20, ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో అంకిత భావంతో పనిచేసి పలువులు మన్నన లను పొందిన ఆత్మకూరు సిఐ మల్లిక నాగేశ్వరరావు (49) సోమవారం గుండెపోటుతో మృతిచెందారు.ఆత్మకూరులోని తనింటిలో వుండగా ఒక్కసారిగా చాతిలో నొప్పిరావడంతో కుప్పకూలిపోయారు. ఆయనను ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లారు.చికిత్స చేస్తుండగ తుదిశ్వాసవిడిచారు. బాపట్లజిల్లా చీరాల పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన నాగేశ్వరరావు 1996లో పోలీస్‌శాఖలోచేరి అంచెలంచెలుగ ఎదిగి శబాస్ పోలీస్ అనిపించుకున్నారు.మంగళగిరిలోని సిఐడి విభాగంలో పనిచేస్తున్న నాగేశ్వరరావు గతేడాది అక్టోబర్‌లో ఆత్మకూరు సిఐగా భాధ్యతలు స్వీకరించారు. ఈ ఆరునెలల కాలంలో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తనదైనశైలిలో పనిచేశారు. సమర్థవంతమైన అధికారిగా పేరుతెచ్చుకున్నారు.

నాగేశ్వరావును గొండెపోటురూపంలో మృత్యువు కబళించడంతో పోలీస్‌శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సిఐ నాగాశ్వరరావు మృతి తెలుసుకొని వెంటనే జిల్లా ఎస్.పి విజయారావు,ఎ.ఎస్.పి హిమవతి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు.ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు మృతదేహానిక ఘననివాళులర్పించారు.

## వారం - వర్జ్యం

**21-3-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
అమావాస్య రా.11-22; పూర్వాభాద్ర సా.05-51
వర్జ్యం తె.03-01 ల 04-32
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు శ్రమ అధికం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**వృషభం:** విద్యార్థులకు విజయం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు తీర్పు సానుకూలం.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. సహనంతో వ్యవహరించండి.

**తుల:** ధన లాభం. క్రయ-విక్రయాలు బాగుంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభదాయకంగా ఉంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం. ధన ప్రాప్తి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ప్రతికూలతలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

21-03Pg3exHMNWJQE:Layout 1 3/21/23 12:09 AM Page 1



# 6వ రోజు కొనసాగిన శాసనమండలి సమావేశాలు

## జిఒ నంబర్ 1 రద్దుపై చర్చకు ప్రతిపక్ష సభ్యుల ఆందోళన

## నిరసన తెలుపుతూ వాకౌట్

## కొనసాగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం

**సచివాలయం, మార్చి20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి 42వ సమావేశలలో ఆరో రోజైన సోమవారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ మోషేన్ రాజు అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే జీవో ఎంఎస్ నెంబర్ ఒకటి రద్దు విషయంపై సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించి ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని కొనసాగించగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ వాకౌట్ చేశారు. మొదటగా రాష్ట్రంలో అల్పసంఖ్యాక నిరుద్యోగ యువత కోసం అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా సమాధానం ఇచ్చారు. అనంతరం పోలవం ప్రాజెక్టు గురించి సభ్యులు ప్రశ్న అడగ్గా మంత్రి అంబటి రాంబాబు సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు వ్యయ వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర సమాధానం ఇచ్చారు. తరువారం రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు వ్యవస్థ అమలులో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా అయినచో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలపై అడిగిన ప్రశ్నకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరాలు ఇప్పటివరకు సంక్షేమంపై ఖర్చు చేసిన మొత్తం వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున సమాధానం ఇచ్చారు. 2019 నుంచి ఇప్పటివరకు 14219 మంది ఉపాధ్యాయులు వివిధ డిఎస్సీల ద్వారా ఎంపిక కాబడిన వారికి నియామకం జరిగిందని 507 బ్యాక్ లాగ్ పోస్టుల పరిమితి నియామకం కోసం 2022లో నోటిఫికేషన్ జారీ చేయగా దాన్ని గౌరవ హైకోర్టు నిలిపివేసిందని సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమాధానమిచ్చారు.

చివరగా సూక్ష్మ, నీటి పారుదల పథకం లక్ష్యాల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా నీటి ఆదా అత్యధిక స్థాయి ఎరువులు వినియోగ సామర్థ్యాన్ని సాధించడం ద్వారా ఎరువులు, శ్రమ ఆదా పంట ఉత్పాదకత ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం వ్యవసాయ రంగంలో ఇంధనం సాంస్కృతిక పద్ధతుల్లో ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం వ్యాధులు, చీడపీడల సమస్యలు తగ్గించడం వంటికి సూక్ష్మ నీటి పారుదల లక్ష్యాలుగా మంత్రి సమాధానం ఇచ్చారు.

# వైఎస్సార్సీని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

## టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, మార్చి 20, ప్రభాతవార్త :** తెదేపా ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామిపై సోమవారం అసెంబ్లీ సాక్షిగా జరిగిన దాడి ఘటనపై వైసీపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని,వైసీపీని వదిలే ప్రసక్తే లేదని నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.ఈనెల 25వ తేది నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పర్యటనలు చేపట్టనున్నారు.జీవో నంబర్ 1జారీ చేసిన ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన ఘటన చూస్తుంటే కోపం వసు _ందన్నారు. జీవో నంబర్ 1ను రద్దుచేయమని అడగడం తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆగస్టు సంక్షోభంలోనూ.. తెలంగాణ ఉద్యమం సందర్భంలోనూ సభలో ఎమ్మెల్యేలను కొట్టలేదని గుర్తుచేశారు. ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ జరగలేదన్న ఆయన ఇవాళ ఏపి అసెంబ్లీలో జరిగిన ఘటన చరిత్రలో చీకటి రోజని వ్యాఖ్యానించారు. పెద్దమనిషి బుచ్చయ్య చౌదరి మీదకు వస్తారా?... అని మండిపడ్డారు. స్వామి మీద చేయి వేయకుండా చూసుకోలేకపోయాననే బాధ తనకెప్పుడు ఉంటుందన్నారు వైసీపీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎవ్వరూ శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలి...ప్రతిపక్ష సభ్యులపై దాడులు చేయాలనే ఆలోచన తనకెప్పుడూ రాలేదన్నారు. బాబాయ్ గొడ్డలిపోటు, కోడికత్తి డ్రామా తరహాలోనే ఇప్పుడు సభలో వైసీపీ వ్యవహారం ఉందని ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది చిన్నగాలే. రాబోయేది సునామీ అని హెచ్చరించారు. ఇక్కడ ఎవ్వరూ శాశ్వతం కాదు,కానీ అసెంబ్లీ శాశ్వతమని చంద్రబాబు స్పష్టంచేశారు. రాష్ట్ర విభజన సందర్భంలో మాట్లాడుకునే పరిస్థితి కూడా లేనప్పుడే... ఎమ్మెల్యేలు విజ్ఞతతో వ్యవహరించారని గుర్తుచేశారు. వైసీపీ 150మంది ఉన్నారని... మేం 20మంది ఉంటే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. సభలో మమ్మలి _న చంపేస్తారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్పీకర్ నిస _హాయుడా అని విమరి _ంచారు. నేతల మీద దాడి.. ఆఫీసుల మీద దాడి...ఇదేనా వైసీపీ విధానం అని దుయ్యబట్టారు. 25నుంచి రాష్ట్ర వ్యాప్త పర్యటన... స్వామీ పోరాటం ఊరికే పోదన్న చంద్రబాబు, స్వామిపై విలన్ల మాదిరి వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేశారని మండిపడ్డారు.

స్వామిపై దాడి చేసిన వారిని సభలో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. సభలో స్వామిపై దాడిచేసిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని ..ఈనెల 25వ తేది నుండి టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తారని తెలిపారు. జీవో నెంబర్ 1,సభలో ఘటనలను ప్రజలకు వివరిస్తారని చెప్పారు.ఇవే అంశాలపై ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు.

# షార్‌లో రాకెట్ అనుసంధాన పనులు వేగవంతం

**శ్రీహరికోట (తడ), మార్చి 20 ప్రభాతవార్త** శ్రీహరికోట ఈ నెల 26న ఉదయం 9 గంటలకు జరగనున్న ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. రాకెట్ అనుసంధానం పనుల్లో శాస్త్రవేత్తలు బిజీ అయ్యారు. ఈ రాకెట్ ద్వారా 36 వన్‌వెబ్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నారు. ఇస్రోకు భారీ రాకెట్ ఎల్‌విఎం3 ఇప్పటికే కమర్షియల్ లాభాలను ఆర్జించిపెట్టింది. ప్రస్తుతం జరుగుతున్న రాకెట్ ద్వారా ఒకేసారి 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. గతంలో జిఎస్‌ఎల్‌వి మార్క్ 3గా పిలవబడ్డ ఈ భారీ రాకెట్ భారత భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చడానికి ఇది ఉపయోగపడుతోంది. మూడు దశల ఈ భారీ రాకెట్ 43.5 మీటర్ల ఎత్తు, 5 మీటర్ల వ్యాసం కలిగిన రాకెట్ పైభాగంలో ఉపగ్రహాలను అమర్చే గది (పేలోడ్ ఫెయిరింగ్) కలిగి ఉంది. ప్రయోగ సమయాన 640 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను విజయవంతంగా మరోసారి మోసుకెళితే భారత్‌కు ఎక్కువ వాణిజ్య లాభాలు సమకూరుతాయని ఇస్రో శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. దీనికితోడు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రయోగాలు కూడా ఈ తరహా రాకెట్ల ద్వారానే చేపట్టనున్నారు. స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్ల అభివృద్ధి, మాడ్యులర్ డిజైన్ మరియు అప్‌గ్రేడ్ చేయడం, రాకెట్ దశల అనుసంధానం వంటి అంశాలపై ఇప్పటికే ఇస్రోకి మంచి అనుభవం వచ్చింది.



అంతరిక్షంలోకి భారీ ఉపకరణాలను ప్రయోగించడానికి అంతరిక్ష పరిశోధన సామర్థ్యాలను పెంచుకోవడానికి ఈ తరహా రాకెట్ ఎంతో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు విశ్వాసంగా ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ల ద్వారానే భవిష్యత్‌లో భారతదేశ అంతరిక్ష కార్యక్రమాలు మరింత ఊపందుకుంటాయని వారు ఆశిస్తున్నారు. ఈ నెలలో జరిగే ఈ భారీ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత వెంటవెంటనే రాకెట్ల తయారీ, ప్రయోగాలకు శ్రీహరికోట ప్రధాన కేంద్రంగా మారుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు గట్టి ధీమా వ్యక్తం చేస్తున్నారు.




# తెలుగు సంవత్సరాదికి ముస్తాబైన శ్రీకాళహస్తి

## ఊరంతా పండుగ సంబరం

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం తెలుగుసంవత్సరాదికి ముస్తాబౌతుంది. ఆలయంలోనూ, నాలుగుమాడావీధుల్లోనూ దేవస్థానం ముస్తాబులు ప్రారంభించారు. సోమవారం ఉదయం నుంచి దేవస్థానం నాలుగు మాడావీధుల్లో తెలుగు సంవత్సరాది సంబరాలకు సిద్ధం చేస్తున్నారు. నాలుగు మాడావీదుల్లో మామిడి తోరణాలు, అరటి చెట్లతో నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు తీర్చిదిద్దుతున్నారు.ఇక ఆలయంలో ప్రత్యేకలైటింగ్‌ను ఏర్పాటు చేయగా బిక్షాల గాలిగోపురానికి విద్యుత్ దీపాల అలంకరణతో కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేశారు.గతంలో ఆలయం ఆంగ్ల సంవత్సరాదికి భారీ ఎత్తున ముస్తాబు చేసే వారు.అయితే దేవాదాయశాఖ గత కొన్ని సంవత్సరాలుగా మన పండగలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించటంతో తెలుగు సంవత్సరాది ఉగాదికి ప్రత్యేక చోటు చేసుకుంది.దాంతో నాలుగు గోపురాల వద్ద ఇట్టే ఆకట్టుకునేటట్లు పూల ముస్తాబులు చేస్తున్నారు. దక్షిణ గోపురం నుంచి కంచుగడప వరకు పూల ముస్తాబులు అలాగే విజయస్థంభం, ధ్వజస్థంభంలను చక్కగా బెంగుళూరు పూలతో అలంకరించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని ఉగాది సంబరాలకు ముస్తాబులు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం తెలుగుసంవత్సరాది దర్శనాలకు సిద్ధం చేస్తున్నారు.ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. ఆలయంలో వేకువ జాము నుంచి దర్శనాలకు అనుమతిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడావీధుల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది అనుభవంతో ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక పలు సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాలకు సిద్ధమౌతున్నారు.బుధవారం నిర్వహించే ఉగాది సందర్భంగా స్వామి అమ్మవార్లకు స్వామి సన్నిధి ముందు ఉత్సవమూర్తులకు అబిషేకం నిర్వహించబడుతుందని ఇఓ వి కె సాగర్‌బాబు తెలిపారు. సాయంత్రం నాలుగుగంటలకు పంచాంగ పఠనం,శ్రవణం నిర్వహించబడుతుందన్నారు.సాయంత్రం 7గంటలకు కోట మండపం వద్ద మేడసామి మోహన్‌చే కవి సమ్మేళనం,కవి సత్కారం ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాత్రి 8గంటలకు రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవాలకు సింహాసనం వాహనం మరియు చప్పర వాహనాలపై నాలుగుమాడావీధుల్లో గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు.




# కుప్పంలో మొదలైన వలసల పర్వం

## చంద్రబాబు సమక్షంలో 60 కుటుంబాలు వైఎస్సార్సీ నుంచి టిడిపిలో చేరిక

**కుప్పం, మార్చి 20 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో అధికార వైకాపా పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. కుప్పం నియోజకవర్గ దళిత, వైకాపా నేత కన్నన్ అధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని సుమారు 60 వైకాపా కుటుంబాలు సోమవారం తెదేపా అధినేత చం ద్రబాబునాయుడు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారిని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కుప్పంలో వైకాపా నుంచి అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు తెదేపాలోకి రావడం హర్షణీయమన్నారు. కుప్పంలో పార్టీ బలోపేతంకు మరింత కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. రానున్నది తెదేపా ప్రభుత్వమేనని కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పం టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం మొదలైందని ఈ సందర్భంగా కుప్పంలో అరవై వైకాపా కుటుంబాలు తెదేపాలో చేరడం శుభపరిణామ మన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు త్రిలోక్, బిఎంకె రవిచంద్ర, వెంకటేష్, కల్లై, మురుగేష్, సామిడి, ధర్మ, అంబేద్కర్, విజయ్‌కుమార్, మునస్వామి, సురేష్ పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



**రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త:** 20న విజయవాడలో తలపెట్టిన అంగన్వాడీల మహాధర్నాను విజయ వంతం కాకుండా గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేసారని, నిర్బందాలతో ఉద్యమాలను ఆపలేరని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు ప్రకటనలో ఖండించారు. అంగన్వాడీల వేతనాలు, గ్రాడ్యువిటీ పెంచుతామని సి.యం జగన్ హామీ ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న వారిని అడుగడుగునా పోలీసులతో అణచివేయడాన్ని తప్పుపట్టారు. జగన్ ప్రభుత్వానికి రానున్న కాలంలో గుణపాఠం తప్పదన్నారు. అసెంబ్లీలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రస్తావించి హామీలను సియం నిలబెట్టుకోవాలని రామారావు, రామరాజు అన్నారు.

# అంగన్‌వాడీల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** జీవో నంబర్1ను రద్దుచేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ టీడీపీ ,వామపక్షపార్టీలు సోమవారం ఛలో విజయవాడ పిలుపు నిచ్చాయి.దాంతో ముందుగానే అప్రమత్తమైన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా విజయవాడకు తరలివస్తున్న వందలాది మంది అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలను అరెస్ట్‌చేసి ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లుకు తరలించారు.దీంతో వివిధ పోలీసు స్టేషన్‌లో పోలీసుల అదుపులో అంగన్‌వాడీ కార్యకర్తలు బిగ్గరగా నినాదాలు చేస్తూ ఆందోళన చేసారు.సీఎంఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్‌బాబురావు ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయు పిలుపు మేరకు ఆందోళనకు వస్తున్న మహిళలను దౌర్జన్యంగా అరెస్టులు చేయడం శోచనీయమన్నారు. పెత్తందారులపై యుద్ధమంటూ పేద మహిళ అంగన్‌వాడీలపై ప్రభుత్వం యుద్ధం చేస్తోందన్నారు.ముందస్తు అనుమతి కోరినా,ధర్నాకు అనుమతి ఇవ్వకుండా వచ్చిన వారిని వచ్చినట్లు విచక్షణారహితంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.అంగన్‌వాడీలు న్యాయమైన కోర్కెటు పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంగన్‌వాడీల కోర్కెలపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అసెంబ్లీ వేదికగా ప్రకటన చేయాలని సీఎం తన చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని బాబురావు అన్నారు.

# అసెంబ్లీలో హద్దుమీరిన వైఎస్సార్సీ రౌడీయిజం

## దళిత ఎమ్మెల్యేపైనే దాడి - అసెంబ్లీ చరిత్రలో చీకటి రోజు - అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి , మార్చి, 20 ప్రభాతవార్త :** వైసిపి శాసనసభ్యులు సాక్షత్తూ శాసనసభలోనే రౌడీయిజం చేసారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సోమ వారం ఎపి శాసనసభలో దళిత శాసనసభ్యుడైన డోలా బాల వీరాంజనేయులుపై రౌడి మూకలలా వైసిపి శాసనసభ్యులు దౌర్జన్యం చేసారని శాసనసభ చరిత్రలోనే ఇది చీకటి రోజు అని గొట్టిపాటి అన్నారు. ఈ రోజు బ్లాక్ డే గా మిగిలిపోతుందన్నారు. శాసనసభలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంటే టిడిపికి చెందిన శాసనసభ్యుడు దళిత ప్రజా ప్రతినిధిపై వైసిపి ఎమ్మెల్యేలు దాడి చేయడం హేయమైన చర్యగా గొట్టిపాటి అభివర్ణించారు. డోలా బాలవీరాంజనేయస్వామి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై దాడికి పాల్పడటం ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది అని అన్నారు. ఈ చర్యలను గమనిస్తే జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాడని స్పష్టమైయిందన్నారు. సాక్షత్తూ శాసనసభ్యులపై రక్షణ లేకపోతే ఈ రాష్ట్రంలో 5కోట్ల ప్రజలకు రక్షణ వుందా అని ఆయన ప్రశ్నంచారు. ఈ సంఘటనలను గమనిస్తే ఇది సైకో పాలన కాక మరి ఏమిటి అని ఆయన ప్రశ్నంచారు. ఈ ప్రభుత్వానికి పోయే కాలం దగ్గర పడిందని, ఎన్నికల ఎప్పుడు జరిగినా ప్రజలు తరిమి కొట్టడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. సభలో జరిగే దంతా సభాపతికి తెలుసునని అసెంబ్లీలో వున్నా కెమోరాల ఇన్‌పుట్‌ను ఎటువంటి కత్తిరింపులు లేకుండా విడదల చేయాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు. సభలో దౌర్జన్యానికి పాల్పడిన ప్రజా ప్రతినిధులు ఎవరు అనేది ప్రజలకు తెలుస్తుందని మేము తప్పుచేసివుంటే ఏలాంటి చర్యలు తీసుకున్నా తాము దానికి సిద్దంగా వున్నామని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

# ఏప్రిల్ 27న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజలు

## - పరిశీలించిన ఆర్‌డిఒ కమిషనర్

**శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్నప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాల భూమి పూజలను వైష్ణవ ఆగమ సిద్దాంతం ప్రకారం ఏప్రిల్ నెల 27న నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సోమవారం తెలిపారు. సోమవారం ఉదయం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్ రామారావు, మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్‌లు కలసి ఆలయ పరిసరాలు,ప్రాంగణాన్ని, భూమి పూజలు చేసే ప్రాంతాలను పరిశీలించారు.ఇక్కడ రాజుల కాలంలో నిర్మించిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంను వారి రాణులు దర్శనం చేసుకునేందుకు అనుకూలంగా నిర్మించుకున్నారు.ఈ ఆలయాన్ని పాతికేళ్ళ ముందు వరకు టిటిడి పర్యవేక్షించేది. అయితే స్థానిక శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో టిటిడి అధికారులతో చర్చించిన మీదట ఈ ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అప్పగించారు. అప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రసన్న వరదరాజస్వామి దేవస్థానంకు ప్రత్యేక పాలకమండలిని నియమించుకునే వారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి మొదట స్థానిక అర్చకులు, సీనియర్ల సూచనల మేరకు ఉగాది మరుసటి రోజు ఈ నెల 23న భూమి పూజలకు నిర్ణయించారు.అయితే ఇక్కడి అర్చకులు శ్రీనివాసశర్మ వైష్ణవ ఆలయ నిర్మాణానికి వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం ముహూర్తం నిర్ణయించాలని సూచించారు.దాంతో టిటిడి ఆగమ నిపుణులు, పంచాంగం పరిష్కారకర్త, ప్రొఫేసర్ వేదాంతం విష్ణుభట్టాచార్యులును సంప్రదించినట్లు ఛైర్మెన్ వివరించారు. వారు అన్ని విషయాలను పరిశీలించిన మీదట ఏప్రిల్ 27న సుమూహూర్తంగా నిర్ణయించినట్లు తెలిపారు. దాంతో అప్పటి వరకు నిర్మాణానికి బయటి నుంచి వస్తున్న రాతిని స్కిట్ ఆవరణలో దింపి అక్కడ మలచుకకుంటారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.శిల్పి పనులను పూర్తి చేసుకున్న తరువాత భూమి పూజల వెంటనే నిర్మాణం పనులు చేపడతామని వివరించారు. **పునాదులను పరిశీలించిన అధికారులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి పనులకు సంబంధించిన పునాదుల ఏర్పాటు ఇతర ఏర్పాట్లను పురాతన ఆలయ పునాదులు తొలగింపు పనులను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు, కమిషనర్ బి.బాలాజి నాయక్‌లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఛైర్మెన్ శ్రీనివాసులు అధికారులకు వివరిస్తూ ఇక్కడ ఆలయ నిర్మాణానికి సంబంధించి రాళ్లను కుప్పం నుంచి తెప్పిస్తున్నట్లు వివరించారు. ఆలయ ఆవరణలో తొలగించిన రాళ్ళలో ఉపయోగపడేవి వాడుకోవటానికి ఇంజనీరింగ్ విభాగానికి సూచించినట్లు ఛైర్మెన్ తెలిపారు.




వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

భూమి పూజలు ఆలస్యం అయ్యాయి కాబట్టి స్కిట్‌ఆవరణలోనే శిల్పి పనులు పూర్తి చేసుకోనుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓతో పాటు దేవస్థానం ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసరెడ్డి, ఎఇఇ కిషోర్, ఎఇఓ లోకేష్ రెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీదురాగతాలు, దౌర్జన్యాలు హద్దులు దాటుతున్నాయి : అచ్చెన్నాయుడు

**విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:** వైకా ంగ్రెస్ పార్టీ దురాగతాలు,దౌర్జన్యాలు హద్దులు దాటుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు ఆరోపించారు.నిరంకుశత్వం,అహంకారం వారిలో పరాకాష్టకు చేరిందన్నారు.దేవాలయం వంటి అసెంబ్లీలో తమ పార్టీ ఎంఎల్‌ఎలపై అత్యంత నీచమైన స్థితిలో దాడి చేయించారన్నారు.అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండయిన అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ శాసన సభ్యుడు డోలా బాలవీరాంజనేయ స్వామిపై వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు సుధాకర్ బాబు, ఎలీజాలు దాడి చేసారన్నారు.వెల్లంపల్లి మా స్థానాల్లోకి వచ్చి గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై దాడి చేసారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమితో వైకాంగ్రెస్‌కు తమపై ఉక్రోశం పెరిగిందన్నారు.ఒకరకంగా పిచ్చిపట్టి పరాకాష్టకు చేరిందన్నారు.స్పీకరు సైతం మా ఎమ్మెల్యే పట్టుకున్న ప్లకార్డును తోసేసారన్నారు.ధైర్యం ఉంటే అసెంబ్లీలో జరిగిన ఘటన వీడియో మొత్తాన్ని బయటపెట్టాలన్నారు.మాపై దాడి చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమపైనే అసత్యాలు చెప్తున్నారన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు దాడి చేసినట్లు వీడియో ఉంటే ఎలాంటి చర్యలైనా మాపై తీసుకొండన్నారు.కట్‌అండ్‌పేస్ట్ లేకుండా ఎడిట చేయని వీడియో పుటేజ బయట పెట్టాలన్నారు.



అధికార పార్టీకి ఇక భవిష్యత్తు లేదన్నారు.తప్పుడు ప్రచారాలతో కాలక్షేపం చేయడమేనన్నారు. పట్టభద్రుల ఎన్నికలను సైతం హెచ్చరిక కాదని వాదించడం సరికాదన్నారు,.ఆ పార్టీకి జనాదరణలేదన్నారు.టీడీపీ వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తామన్నారు.

# 40లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలు పట్టివేత.. నలుగురు అరెస్ట్

## - 4 వాహనాలు సీజ్.. నిందితులు ఎపి, తమిళనాడు వాసులు

**కుప్పం, మార్చి 20 ప్రభాతవార్త** శేషాచలం అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న 40లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేసినట్లు కుప్పం అర్బన్ సిఐ శ్రీధర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాం ఠత్‌రెడ్డి ఆదేశాలపై పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి సూచనలతో సోమవారం ఉదయం 5గంటల ప్రాంతంలో తాను, ఎస్సై శివకుమార్, సిబ్బంది కుప్పం మండలం నడిమూరు ప్రాంత ంకు వెళ్లగా అక్కడ నాలుగు కార్లు ఉన్నాయని వాటిలో ఒకకారునుంచి మరో కారులోకి ఎర్రచందనం దుంగలు మార్చుతున్నారన్నారు. తమను గుర్తించిన నలుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకుని కార్లను తనిఖీ చేయగా ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయన్నారు. సుమారు 400కిలోలకు పైబడి ఉన్న 11 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని దీని విలువ 40లక్షల దాకా ఉంటుందన్నారు. పట్టుబడిన ఎర్రచందనం ఎ గ్రేడ్‌కు చెందినదిగా గుర్తించామన్నారు. అన్నమయ్య జిల్లా కూరపర్తికి చెందిన లక్ష్మణాచారి (30), తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంకు చెందిన పవన్‌కుమార్ (33), తమిళనాడు రాష్ట్రం శూలగిరికి చెందిన సయ్యద్ మౌలా (47), కృష్ణగిరి జిల్లా మురుగన్ నగర్‌కు చెందిన కృష్ణన్ (30)లను అరెస్ట్ చేశామన్నారు. అలాగే ఓ ఇన్నోవా, టాటాసుమో, స్కార్పియో, ఇటియోస్ వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండుకు తరలించామన్నారు. కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



వార్త

ఉన్నతమైన వ్యక్తి ప్రసంగాలలో నిరాడంబరంగా ఉన్నప్పటికీ, కార్యాచరణలో దానిని అధిగమిస్తాడు.

-కన్‌ఫ్యూషియస్

# అకాల వర్షాలతో అతలాకుతలం

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా, ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ, గుక్కెడు మంచినీటి కోసం ఎదురుచూస్తూ, ఎండవేడిమిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న ఈ పరిస్థితుల్లో ఒక్కసారి అకాల వర్షాలు అతలాకుతలంచేస్తున్నాయి. పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడలాడిపోతున్నారు. గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులు, పడుతున్న పిడుగులతో ఇప్పటికే అరడజన్ మందికిపైగా మరణించారు. దేశవ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో ఈ పిడుగులు జనావాసాలకు దూరంగా ఎక్కడో అడవుల్లో, మైదానా ప్రాంతాల్లో పడేవి.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల్లో కూడా పడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులు, వడగండ్ల వానలతో యాసంగి పంటకు భారీనష్టంవాటిల్లింది. అన్నదాతలకు తీరని విషాదాన్ని మిగిల్చాయి.ముఖ్యంగా మరో నెలలో మామిడిపండ్లు చేతికి వస్తాయనుకున్న తరుణంలో ఈ మూడు రోజుల వర్షాలతో పిందె, కాయ రాలిపోయాయి. కాయలు దెబ్బతినడంతోపాటు చెట్ల కొమ్మలు విరిగాయి. మరికొన్ని చెట్లు కూడా నేలకొరిగినట్లు వార్తలు అందుతున్నాయి. తెలంగాణలో దాదాపు యాభైవేల ఎకరాల మామిడిపంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాలను బట్టి తెలుస్తున్నది. వేలాది ఎకరాల్లోని వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇలాంటిఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతుంది. ఎందుకో ఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంబూని, ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులను బట్టి కాలాలు, వాటికి అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగానే రూపకల్పన చేస్తారు.రైతులు అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలి?ముందే ప్రణాళికలను వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతువులను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవనవిధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫానులు ఏర్పడడం కొత్తకాదు. వాటివల్ల వర్షాలు కురవడం, జనజీవనాన్ని అతలాకుతలం చేయడం వంటివిరైతులకు కూడా కొత్తకాదు. కానీ ఇదంతా ఖరీఫ్‌సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీ సీజన్‌కు సంబంధించి వేసవిచివరిలో రోహిణికార్తె వెనకో,ముందు వడగండ్లవానలు,గాలిదుమారాలు రావడం,పంటలకు నష్టం జరగడం విన్నాంకన్నాం. అందుకే పంటలను మే రెండోవారానికి ఇంటికి చేర్చుకునే విధంగా రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటారు.ఇటు వ్యవసాయశాఖ కానీ, అటు నీటి పారుదల శాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో జనవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి.ఇప్పుడు తెలుగు రాష్ట్రాలపై మార్చిమూడోవారంలో వరుణదేవుడు విరుచుకుపడుతున్నాడు.వర్షాల రాకపోకల గూర్చి ఖచ్చితమైన అంచనా వేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి అప్పుడప్పుడు హెచ్చరిస్తున్నా పంటలన్నీ పొలాల్లోనే ఉండడంతో ఏమీచేయలేని నిస్సహాయక స్థితిలో రైతులున్నారు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈవర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. ఊహించని విధంగా విరుచుకుపడిన ప్రస్తుత వర్షాలతో జరిగిన బీభత్సంలో నష్టం అంతాఇంతాకాదు. వ్యయప్రయాసాలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని చేతికి అందాల్సిన పంటలు నీటిపాలు కావడంతో రైతులకు దిక్కుతోచడంలేదు. ముఖ్యంగా మామిడిరైతుల పరిస్థితి దారుణంగా ఉంది. యేడాది అంతాకష్టపడితే ఒకేపంట వస్తున్నది. ఎందుకోఏమోకానీ ఈసారి మామిడికి ఆది నుంచి దెబ్బ తగులుతూనే ఉంది.మిరప పంటకు వచ్చిన తామరపురుగు మామిడికి కూడా తాకింది.పూతదశలోనే అరవై, డెబ్బైశాతం పైగా పూతరాలిపోయింది. ఇప్పుడు పడుతున్న వర్షాలు మామిడి రైతులను కోలుకోకుండా చేస్తున్నాయి. మనదేశంలో ఎక్కడలేని విధంగా దాదాపు 1500 రకాలకుపైగా మామిడితోటలు సాగవుతున్నాయి. ప్రపంచంలో మామిడి ఉత్పత్తిలో భారతదేశం ప్రథమస్థానంలో ఉంది. భారత్‌లో తెలుగు రాష్ట్రాలతోసహా ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం పండే పంటల్లో ఇరవైశాతంపైగా ఈ మూడు రాష్ట్రాల నుండే దిగుబడులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మామిడి దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపుఉంది. గత రెండుమూడేళ్లుగా కరోనా ప్రభావంతో లాక్‌డౌన్‌ప్రకటించడం లాంటి చర్యలతో దిగుబడులు బాగానే వచ్చినా అమ్ముకోలేక రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ యేడాది రెట్టింపుఉత్సాహంతో పెట్టుబడిపెట్టి సిద్ధం చేస్తే ఒకపక్క చీడపీడలు, మరోపక్క ఈ అకాల వర్షాలు కోలుకోకుండా చేస్తున్నాయి. మామిడి రైతులకు బీమాసౌకర్యం కూడా అంతంత మాత్రంగానే ఉంది. మామిడి రైతులే కాదు మిగిలినపంటల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. అకాల వర్షాలతో పంటలను కోల్పోయిన అన్నదాతలను ఆదుకోవాల్సిన తరుణమిది.

తప్పనిసరి లేదా లాభదాయకమైతే తప్ప, ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నిలబెట్టుకోవు.



నెపోలియన్

విషాదంలో విశాల విశ్వం ఇరుకుగా ఉంటుంది. ఆనందంలో అదే విశ్వం విశాలంగా ఉంటుంది.



దాశరథి

## ప్రజావాక్కు



### ఆర్థిక క్రమశిక్షణ అవసరం

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో అధికార వైసిపి ఘోర పరాజయం ఆ పార్టీకి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఎలాగైనా సమైక్యంగా పోటీ చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చేయాలని విపక్షాలు మొదటి నుండి దృఢ సంకల్పంతో ప్రణాళికలు రచిస్తూపోగా,అధికారపార్టీ నేతలు మాత్రం నిర్లక్ష్య భావనతో ప్రవర్తించారు.అన్నిరోగాలకూ ఒకటేమందులా ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయనుకోవడం ఉత్త భ్రమ అని అధికారపక్ష నేతలు తెలుసుకోవాలి. రాబోయే ఎన్నికలలో టిడిపి, జనసేన, కమ్యూనిస్టులు కలిసి పోటీ చేస్తారన్న బలమైన సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో అధికార పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు డేంజర్ బెల్స్ వంటివి. ప్రజలలో ప్రభుత్వ విధానాలపట్ల పెరుగుతున్న వ్యతిరేకతను ఈ ఎన్నికలు స్పష్టంచేస్తున్నాయి.ఇప్పటికైనా అధికార పక్షం ప్రజా ప్రతినిధులు తమ నిర్లక్ష్యధోరణిని విడనాడి ప్రజలతో మమేకం అయ్యి వారి ఆదరాభిమానాలను పొందేందుకు కృషి చేయాలి. ప్రజాసంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, అవినీతికి తావులేకుండా అమలయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వ్యర్థ ప్రేలాపనలు కట్టిపెట్టండి!

ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ ముఖ్యమంత్రి అధికార వేదికలపైనుంచి సవాల్ విసరడం తగదు. శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం ఒంటరిగానే పోటీ చేసి విజయం సాధించింది. అధికార పక్షం దొంగ ఓటర్లను చేర్పించడం, డబ్బు పంచినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా బెదిరింపులతో విజయం పొందాలనుకొని చావుదెబ్బ తినడం చూశాం. ఇంకా ముఖ్యమంత్రి ప్రసంగాలు, సవాల్ విసరడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వయోపరిమితి పెంచాలి

ఆరు సంవత్సరాలు నిండిన వయసు గల పిల్లల్లో మెదడు పెరుగుదల మొదలు అవుతుందని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో 1వ తరగతిలో ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకుమాత్రమే అర్హులుగా గుర్తించి ప్రవేశాలు కల్పించాలని నిర్దేశించింది.దానివలె ఇప్పుడు ఓటరు వయోపరిమితి విషయంలోను ప్రభుత్వం చొరవచూపాలి. ఓటు హక్కు వినియో గించుకునేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న 18 సంవత్సరాల వయోపరిమితిని 21కి పెంచాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అన్నదాతలను ఆదుకోవాలి

అకాల వర్షాల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు,ఈదురుగాలులతో మొక్కజొన్న నేలకొరిగింది. మామిడి పూత,పిందెరాలిపోయింది. బొప్పాయి నేలమట్టమయింది. అరటి చెట్లుసగానికి విరిగిపడ్డాయి. పొగాకు, టామోటా, మిరప వంటి ఇతర పంటలకు భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. వరి నీటమునిగింది. కూరగాయల పంటలకు కూడా భారీ స్థాయిలో నష్టంవాటిల్లింది. సరైన గిట్టుబాటుధరలు లేక అంతంత మాత్ర ముంటున్న వ్యవసాయ ఆకాల వర్షం రైతుల కళ్లల్లో కడగండ్లే మిగిల్చింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం వివరాలను అంచనావేసి వెంటనే ప్రభుత్వానికి అందచేయాలి. ప్రభుత్వాలు కూడా తక్షణమే స్పందించి సరైన ఆర్థిక తోడ్పాటు అందించి రైతులను ఆదుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పరిశోధకులకు ప్రోత్సాహం!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోని ఉన్న వివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసి పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకుసంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి వారి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధనలకు గతంలో కేంద్రప్రభుత్వం ఇచ్చేఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. రాష్ట్రంలో పరిశోధనలకు పెద్దపీట వేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### విభజన హామీల అమలు ఏది?

ప్రత్యేకహోదాతో సహా విభజన హామీల అమలుకు గతనాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాల్లో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రికి విన్నవిస్తున్నా, కేంద్రంలో హామీల అమలుకు ఏమాత్రం స్పందనకనపడడం లేదు.మరోవైపు ముఖ్యమంత్రి పార్లమెంటులో బిల్లుల ఆమోదానికి బేషరతు మద్దతు ఇస్తున్నారు. కేంద్రమంత్రులు రాష్ట్రపర్యటనకు వచ్చిన సందర్భాల్లో ప్రధానిముఖ్యమంత్రి గారిని కన్నబిడ్డలా చూసుకుంటున్నారని చెబుతారు.విభజన హామీల అమలుకు నోచుకోకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

**నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యం చేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరిహస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్‌ను రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది.**

టి.నాగరాజు

కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు సాధించి, తమ కలలను సాకారం చేసుకోవాలనుకున్న నిరుద్యోగుల ఆశలు ఆవిరైపోయాయి. నాడు స్వరాష్ట్ర సాధన కోసం అగ్రభాగాన ఉండి పోరాడిన నిరుద్యోగులు, విద్యార్థులు నేడు సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కూడా పోరాడుతున్నారు. తెలంగాణ సాకారమైతే మా నీళ్లు మాకే, మా నిధులు మాకే, మా నియామకాలు మాకే అంటూ కేంద్రంతో ఆత్మహత్యల యుద్ధం చేసిన యువత నేడు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేస్తారో లేదో అనే ఆందోళనలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఎజెండాలో నియామకాలు అనే నినాదాన్ని ప్రధాన ఎజెండాగా చర్చ జరిగేలా చేసింది విద్యార్థులే. ఎంతలా అంటే ఉమ్మడి రాష్ట్రంలో నాటి కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం గ్రూప్స్ నోటిఫికేషన్ విడుదల చేస్తే మా తెలంగాణ వచ్చినంకా రాసి మా రాష్ట్రంలో మేమే ఉద్యోగాలు చేస్తామని వాటిని బహిష్కరించేంతగా విద్యార్థులు నియామకాలను ఉద్యమ ఎజెండా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించినాక ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు స్వరాష్ట్రంలో కనీసం ఉద్యోగాలు ఎలా భర్తీ చేయాలో ప్రణాళికలు లేకుండా తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ పనిచేసింది. జాబ్ క్యాలెండర్ లేదు. గ్రూప్స్‌స్థాయి పోస్టుల భర్తీ లేదు. ఘంటా చక్రపాణి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన గ్రూప్-2 కూడా అనేక వివాదాల నడుమ కోర్టు మెట్టు ఎక్కింది. గత ఎనిమిదేళ్ల నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు 165 ఇస్తే టిఎస్‌పిఎస్సీ ద్వారా 145 నోటిఫికేషన్లు ఇచ్చారు. వాటిలో 109 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్స్, 46 డిపార్ట్మెంటల్ రిక్రూట్‌మెంట్స్ నోటిఫికేషన్లు. వీటిలో భర్తీ చేసింది కేవలం సుమారుగా 79వేల పోస్టులు మాత్రమే. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. చేసిన ఒక్క నోటిఫికేషన్ కూడా పేపర్ లీకేజీల పేరుతో రద్దయింది. మనతోపాటు విడిపోయిన ఆంధ్ర రాష్ట్రంలో రెండుసార్లు గ్రూప్స్ పరీక్షలు నిర్వహిస్తే మనరాష్ట్రంలో ఒక్కటి నిర్వహించలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి సర్వీస్ కమిషన్‌ని దేశంలో ఎక్కడలేని విధంగా తీర్చిదిద్దుతామనీ, యూపిఎస్‌సి మాదిరి క్యాలెండర్ ఇయర్ అమలు చేస్తామని పలికిన ప్రగల్భాలు నీటి మూటలే అయ్యాయి. కనీసం ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేని స్థితిలో సర్వీస్ కమిషన్ ఉంది. అసెంబ్లీ సాక్షాత్తూ ముఖ్యమంత్రి శుభవార్త చెబుతున్న అని చేసిన ప్రకటన కూడా నెరవేర్చకుండానే రద్దయిపోయాయి. ఇలాంటి స్థితి తెలంగాణలో కొనసాగుతుంది. పరీక్షల నిర్వహణలో అతి ముఖ్యమైనది పేపర్ల తయారీ, ప్రింటింగ్, భద్రపర్చడం సాధారణంగా పాఠశాల స్థాయిలో జరిగే పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలకే అత్యంత పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఉంటుంది. కానీ రాష్ట్రస్థాయిలో అత్యంత ముఖ్యమైన పరీక్ష నిర్వహణలో చాలా నిర్లక్ష్యంగా కమిషన్ ఛైర్మన్ ఉన్నారు. ఎవరికి తెలియపర్చకూడని కాన్ఫిడెన్షియల్ విభాగం పనులు సాధారణ సెక్షన్ ఆఫీసర్‌గా బాధ్యతలు చూసే వ్యక్తికి పేపర్లు యేపోల్డర్‌లో ఉంటాయో కూడా తెలిసి దొంగలించేత నిర్లక్ష్యంతో కమిషన్ ఉందంటే వారికి ఈ రాష్ట్ర నిరుద్యోగుల పట్ల, ఉద్యోగాల భర్తీపట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చు. పరీక్ష ఆన్‌లైన్ కాకుండా భౌతికంగా జరిగితే కమిషన్ ఛైర్మన్‌కు పేపర్ ఇతర రాష్ట్రాల నుండి ఎంచుకనే పేపర్ సెట్టర్స్ 3 పేపర్లను సీల్డ్ కవర్‌లో పంపితే వాటిలో రెండింటిని కమిషన్ ఛైర్మన్ పేపర్ చూడకుండా ఎంచుకొని కేంద్ర ప్రభుత్వ ఆథరైజిడ్ ప్రింటింగ్ కేంద్రాలకు పంపి అక్కడ పేపర్ ఓపెన్‌చేసి పరీక్ష ముందు డైరెక్ట్‌గా జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పేపర్ పంపాలి. అదే కంప్యూటర్ టెస్టు అయితే ఇతర రాష్ట్ర పేపర్ సెట్టర్స్‌ను ప్రత్యేక అధికారిగా నియమించుకొని ఛైర్మన్ తన ఆధీనంలో ఉంటే



ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్లోకి పాస్‌వర్డ్స్ పెట్టుకుని తన దగ్గరే భద్రంగా ఉంచుకొని పరీక్ష రోజు మాత్రమే ఓపెన్ చేయాలి. ఇన్ని పద్ధతులు పాటించాల్సిన దగ్గర తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పనిచేస్తున్న చిన్నస్థాయి ఉద్యోగికి ఎలా పాస్‌వర్డ్ తెలిసింది. అతను కంప్యూటర్‌లో నుండి పేపర్ ఎత్తుకెళ్లినా గమనించలేని స్థితిలో కమిషన్ ఉందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదేకాదు. ఎంసెట్ లాంటి పేపర్లను సెట్ చేసేవారి కుటుంబ సభ్యులు ఎవరైనా ఎంసెట్ రాస్తుంటేనే వారిని పేపర్ తయారీకి అనుమతి ఇవ్వరు. కానీ తెలంగాణ పబ్లిక్ సర్వీసులో పనిచేస్తున్న ఉద్యోగి పరీక్ష రాయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. ఇస్తేనో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఎవరు ఇచ్చారు. కోచింగ్ కోసం ఎన్ని నెలలు సెలవు పెట్టాడు. ఎక్కడ కోచింగ్ తీసుకున్నాడు.ఆయా వివరాలు చెప్పరు. అసలు ప్రవీణ్ అనే వ్యక్తి సెలవులు పెట్టకుండా, కోచింగ్ తీసుకోకుండా డ్యూటీ చేస్తూనే 103 మార్కులు ఎలా సాధించాడు. అసలు కమిషన్ ఎందుకు ఎవరికి ఎన్ని మార్కులు వచ్చాయే తెలుపలేదు. ఎందుకు కేవలం రిజిస్ట్రేషన్ నెంబర్‌తోనే క్వాలిఫై ఆర్ నాట్ క్వాలిఫై అని ప్రకటించారు అనే ప్రశ్నలకు సమాధానాలు లేవు. గ్రూప్-1 పేపర్ లీక్ కాకపోతే హ్యాకింగ్ చేసిన రాజశేఖర్ విదేశాల్లో ఉన్న తన బంధువులను పిలిపించి ఎలా పరీక్ష రాయించాడు. రాసిన వాళ్లు ఎలా క్వాలిఫై అయ్యారు. ఇక్కడ గత ఐదు నుండి పది సంవత్సరాలు చదివిన వారు కానీ క్వాలిఫై వీరెలాఅవుతారు. దీనిపై మంత్రి స్పందించలేదు. ప్రభుత్వం స్పందించదు. ఎవరు వీరికి సమాధానం చెబుతారు. కనీసం ఈఅంశాలపై స్పందనలేదు.ఇది మాకు సంబంధం లేదు అనే ధోరణిలో ఉన్నారు.నేడు తెలంగాణలో ఉన్న పబ్లిక్‌సర్వీస్ కమిషన్ కాస్త పర్సనల్ సర్వీస్ కమిషన్‌గా మారింది.ఉద్యోగాలు భర్తీచేస్తాం అని ప్రకటించిన ప్రభుత్వం అసలు ఉద్యోగాలు భర్తీ చేసే కమిషన్‌లో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు.టిఎస్‌పిఎస్సీలో 450శాంక్షన్డ్ పోస్టులు ఉండే దగ్గర కేవలం 125 పోస్టులు ఉన్నాయి. అందులో 82 మంది రెగ్యులర్ ఉద్యోగులు. 20 మంది మాత్రమే ఆఫీసర్ స్థాయి ఉద్యోగులు ఉన్నారు.ఈ సంవత్సరం ప్రభుత్వం తెలంగాణ వచ్చినంకనే మొదటిసారి 23వేల ఉద్యోగాలకు భారీ నోటిఫికేషన్లు ఇచ్చింది. ఇక్కడ ఉన్న ఉద్యోగులు న్యాయం,ఇతర పనులు చూసుకోవడానికి సమయం సరిపోతుంటే పరీక్షలు పారదర్శకంగా జరగడానికి అవకాశం ఎలా ఉంటుంది. ఇక్కడ ఉద్యోగులు లేకుండా ఎలా భర్తీ చేసే ప్రక్రియ అమలు అవుతుంది. దేశంలోనే నెం.1 సర్వీస్ కమిషన్ అయితే మరీ దీనిపై దృష్టి ఏది? వీటి గురించి ఏనాడూ మాట్లాడరు. ఎవరు స్పందించరు. కిందిస్థాయి ఉద్యోగులే పైస్థాయి అధికారిపనిచేస్తుంటే అనేకతప్పులు దొర్లుతున్నాప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదు. తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీల సంఘటనలు ఇది మొదటిది కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి టిఎస్‌పిఎస్సీ వివాదాలు ఎదుర్కొంటుంది. 2015లో సింగరేణి 450 జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 పోస్టుల భర్తీలో గందరగోళం వచ్చిందని ఆరోపణలు వచ్చాయి. పైరవీలు చేసిన వారికి పోస్టులు వచ్చాయని, ఆఫీసర్లు లీడర్లు కుమ్మక్కై 10 లక్షలకు పోస్టు అమ్మారని ప్రచారం జరిగింది. గత యేడాది నిర్వహించిన సింగరేణి ఉద్యోగాలలో సైతం ఇదే వాదనలు ఉన్నాయి. పరీక్ష జరిగిన రోజే క్వశ్చన్ పేపర్ లీకైందని ఆరోపణలున్నాయి. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్‌లోనూ 20పైగా తప్పుడు ప్రశ్నలు ఇచ్చారని హైకోర్టును ఆశ్రయించారు. జూనియర్ లైన్‌మెన్ పరీక్షలోనూ అవకతవకలు జరిగాయి. ఇంటర్ విద్యార్థుల రిజల్ట్స్ తప్పుల తడకలు జరిగిన కారణంగా 23మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఏడుపేపర్లు లీక్ అయ్యాయి. లక్షలాది మంది నిరుద్యోగులు ఏళ్ల తరబడి తమ గ్రామాలను వదిలి హైదరాబాద్‌కు వచ్చి ఎన్నో ఇబ్బందులు పడుతు కోచింగ్ సెంటర్లలో కష్టపడి చదివిన చదువులు, లక్షలాది రూపాయలు ఆగం అయ్యాయి. నిరుద్యోగులకు భరోసా ఇచ్చేట్లు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా నిర్లక్ష్యంచేసింది. ఇప్పుడు టిఎస్‌పిఎస్సీ పై నిరుద్యోగులు,విద్యార్థులు నమ్మకం కోల్పోయారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలి. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపి ఎవరి హస్తం ఉన్నా పారదర్శకంగా విచారణ జరిపి శిక్షించాలి. తెలంగాణలో విద్యార్థులు గందరగోళ పడకుండా తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. ప్రభుత్వ ఉద్యోగులు సెలవులు పెట్టి ప్రిపేర్ అయిన వారికి సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్ రాజీనామా చేయించి కొత్త వారిని నియమించాలి. అప్పుడే విద్యార్థులలో నమ్మకం కలుగుతుంది. ●

# కొన్నివర్గాలకే పవన్ పార్టీ పరిమితమా?



అన్నవరపు బ్రహ్మయ్య

మచిలీ పట్నంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగంలో తనకు తెలియకుండానే ఆయన కాపుల గురించి ఎక్కువగా మాట్లాడారు. పట్టణకాపులు,గ్రామ కాపులు అంటూ గాజువాక, భీమవరంలో కాపులు ఓటు వేస్తే నేను ఎందుకు ఓడిపోతాను అని ప్రశ్నించారు. ఇదే విధంగా ఆవిర్భావ సభ కంటే ముందు జనసేన పార్టీ కార్యాలయంలో కాపునేతలతో జరిగిన సమావేశంలోకూడా ఆయన మాట్లాడిన తీరు చూస్తే రాజకీయంగా ఇంకా తగినంత పరిణితి రాలేదనిపిస్తోంది. కాపు నేతల సమావేశంలో మాట్లాడుతూ కాపులలో ఐక్యత వుంటే నేనెందుకు ఓడిపోతాను అనే వ్యాఖ్యనం జనసేన అంటే కాపుల పార్టీ అనే నానుడిని ప్రజలలో నిజం చేసినట్టు అనిపిస్తుంది. అయినా రాష్ట్రంలో కమ్మవారి పార్టీగా పేరుపడిన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బహిరంగంగా కమ్మనేతలతో సమావేశం నిర్వహించలేదు. అదే విధంగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ రెడ్డి సామాజికవర్గం పార్టీగా ప్రజలలో ఉంది. కానీ ఈ పార్టీ కూడా ఏనాడు ప్రత్యేకంగా రెడ్డి సామాజికవర్గ నేతలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించలేదు. కుల సంఘాలు నిర్వహించే వనభోజనాలు, గెట్ టు గెదర్‌లకు హాజరు కావడం వేరు, నేరుగా పార్టీ నేతృత్వంలోనే కులనాయకుల సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలలో వేరే భావం చోటు చేసుకొంటుంది. ఆవిర్భావ సభలో సుదీర్ఘంగా కొనసాగిన ప్రసంగంలో ఎంతో మంది రాజకీయ నాయకులు, సాహితీవేత్తల, మత గ్రంథాలలోని కొటేషన్లు వినియోగించడం చాలా అద్భుతంగా అనిపించినా సభలో ఎక్కువగా కాపుల ప్రస్తావన చేయడం వల్ల సభకు హాజరైన వారిలోనే కాకుండా టెలివిజన్ల ముందు కూర్చోన్న వారిలో జనసేన కాపు సామాజిక వర్గానికి చెందిన పార్టీ అనే భావన కలిగించింది. ఈ వ్యాసం చదివే వారిలో కొంతమందికి ఇది రంధ్రాన్వేషణ అనిపించవచ్చు. కానీ ప్రజానేతగా ఎదగాలనుకొనే రాజకీయవేత్త మాట్లాడే ప్రతి మాట ఖచ్చితంగా జాగ్రత్త పాటించాల్సిందే. ఆరుశాతం, ఎనిమిది శాతం కూడా లేని కులాల వారు ముఖ్యమంత్రులు అవుతుంటే కాపులు 24 శాతం ఉన్నా ఎందుకు ముఖ్యమంత్రి కావడం లేదు? అని ప్రశ్నిస్తూనే కాపులు సిఎం కావాలంటే ఎలా ఉండాలో వివరించారు. కాపులలో ఐక్యత లేకపోవడమే కదా? అంటూ కాపులు ఒక మెట్టు దిగి బిసిలతో ఒద్దికగా వ్యవహరించాలని, ఇతర కులాల వారితో మమేకం కావాలంటూ బోధ చేశారు. ఈ బోధ ఇతర బిసికులాల కంటే కాపులు ఒక మెట్టు ఎక్కువగా ఉన్నారని, కాపులు వేరు, ఇతరులు వేరు అనే భావన కలిగిస్తుంది. సాధారణంగా బిసి కులాలు, కాపు కులాల మధ్య తెలియని అంతరాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గుర్తిం చడం గొప్పవిషయం. బిసి-కాపుల మధ్య అంతరాలను తొలగించకుండా జనసేన అధికారంలోకి రావడం అసాధ్యమే. ఈ నేపథ్యంలో మీరు ఒక మెట్టు దిగండి, కాపులు అధికారంలోకి వస్తే ఇబ్బంది అని ఇతర కులాలో ఏర్పడిన భావన తొలగించండి అంటూ చేసిన హితబోధ వ్యక్తిత్వ వికాస నిపుణుల ప్రసంగాన్ని గుర్తుచేసింది. ఈ బోధ చేయడం అవసరమే అయినా అది కేవలం కాపులు మాత్రమే హాజరయ్యే సభలలో మాట్లాడితే బాగుంటుంది. వివిధ కులాలకు చెందిన లక్షల మంది హాజరైన సభలో కేవలం కాపులు గురించిన ప్రస్తావన చేయడం ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు తప్పుగా అర్థం చేసుకొనే అవకాశం ఏర్పడింది. రోజుకి రూ.500లు , బిరియాని, సాయంత్రం క్వార్టర్ బాటిల్ వుంటే మినహా జన సమీకరణ చేయలేని ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఎవరికివారే అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం గొప్ప విషయం. సభలో రాజకీయాలకే పరిమితమై అంటే ప్రధానంగా రాజకీయ పార్టీల పొత్తులు, అవినీతికి సంబంధించిన అంశాలపై మాట్లాడి వుంటే బాగుంటుంది. పార్టీల పొత్తులపై మాట్లాడిన తీరు, ప్యాకేజీ నేత అని వ్యాఖ్యానించే వారిని చెప్పుతో బుద్ధి చెబుతానడడం బాగుంది. బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రశాంతంగా, తగినంత ఆవేశంతో మాట్లాడిన తీరు బాగుంది. ఇదే సమయంలో ఆయన ఏటో చూస్తూ కాకుండా ప్రజలవైపు చూస్తూ మాట్లాడితే ఇంకా బాగుంటుంది. అయితే పార్టీ పెట్టిన కొత్తలో మాట్లాడిన తీరు కంటే పరిస్థితి చాలా మెరుగైందనుకుంటున్నారు. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# అడవి తల్లికి అండగా నిలుద్దాం



అంకం నరేష్

వైవిధ్యభరితమైన వృక్ష జాతులు, జీవజాలానికి అడవులు ఆలవాలం. ఉపాధి, వాణిజ్య అవకాశాల సృష్టి ద్వారా ఆర్థిక రంగానికి అడవులు ఊతం ఇస్తున్నాయి. అలాంటి సహజ వనరులను విచక్షణ లేకుండా నరకడం వల్ల మానవ మనుగడ ప్రమాదంలో పడుతున్నది. జనాభా పెరుగుదల అభివృద్ధి ప్రాజెక్టులు, పట్టణీకరణ, కార్చిచ్చులు మొదలైన కారణాల వల్ల అడవులు అంతరించిపోతున్నాయని పలు అధ్యయనాలు చాటుతున్నాయి. అటవీ వనరుల పరిరక్షణపై 2013 మార్చి 21 నుండి ప్రతి యేటా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అటవీ దినోత్సవం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవశ్యకతపై సమితి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ దఫా అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భం 'ఆరోగ్యకరమైన ప్రజల కోసం ఆరోగ్యకరమైన అడవులు 'అనే ఇతివృత్తంపై సమితి పిలుపునిచ్చింది. అటవీ పరిరక్షణ చట్టం 1980 ప్రకారం భౌగోళిక విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలి. కానీ భారత అటవీ విస్తీర్ణం 22శాతం మించక పోవడం గమనార్హం. దట్టమైన వనాలు రెండు శాతానికి మించి లేకపోవడం, పరిస్థితి తీవ్రతకు అద్దంపడుతోంది. ముంచుకొస్తున్న ముప్పును గుర్తించిన ప్రభుత్వాలు ఇప్పుడిప్పుడే కళ్లు తెరుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు కూడా అడవుల పరిరక్షణకు క్రియాశీలకంగా కదులుతున్నాయి. పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలోని జాతీయ అటవీ సర్వే సంస్థ 2019-21కు సంబంధించిన అటవీ విస్తీర్ణం అంచనాలను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం గడిచిన రెండేళ్లలో దేశంలో 2261 చదరపు కిలోమీటర్ల మేర అటవీ విస్తీర్ణం పెరిగింది. 2019 అటవీ లెక్కల ప్రకారం దేశంలో 712249 చదరపు కిలో మీటర్లు ఉండగా అది 2021 నాటికి 713789 చదరపు కిలోమీటర్లు పెరిగింది. ప్రస్తుత 17వ అటవీ నివేదిక ప్రకారం దేశంలో దట్టమైన అడవులు, బహిరంగ అటవీ ప్రాంతాలు మాత్రమే పెరుగుదల చూపాయి. ఇంకోపక్క దేశంలో అత్యంత దట్టమైన అడవి ప్రాంతాలు గత ఈశాన్య రాష్ట్రాల్లో అడవుల శాతం గణనీయంగా తగ్గింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక ప్రకారం 632 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పెరిగింది. కానీ గడచిన



నేడు అంతర్జాతీయ అటవీ దినోత్సవం

రెండేళ్లలో 57 అభివృద్ధి కార్యక్రమాల పనుల కోసం తెలంగాణలో 3315.02 హెక్టార్లలో అటవీ భూమిని బదలాయించారు. అలాగే ప్రత్యామ్నాయ వనీకరణ నిర్వహణ ప్రణాళిక సంస్థ (కంపా) నిధులు ఖర్చు చేయడంలో చాలా రాష్ట్రాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అడవులు సంరక్షించాల్సిన అటవీ శాఖ పలు సమస్యలతో సతమతమవుతోంది. సరైన బీట్, సెక్షన్, రేంజ్ అధికారులు లేక అడవుల రక్షణ అరణ్యరోదన అవుతున్నది. ఒక బీట్ పరిధిలోని ఒక బీట్ అధికారి గరిష్టంగా 70-75 చదరపు కిలోమీటర్ల వరకు పర్యవేక్షిస్తున్నారు. ఇదితలకు మించిన భారం అవుతున్నది. నిర్లక్ష్యం నిప్పవుతోంది. అడవులను దహించి వేస్తుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం గడచిన రెండేళ్లలో దేశంలో 345989 కార్చిచ్చులు రగిలి అగ్ని ప్రమాదాలు తలెత్తాయి. అలాగే తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్లలో 33846 అటవీ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ముఖ్యంగా నాగర్ కర్నూల్, కొత్త గూడెం, కొమరం భీమ్, భూపాలపల్లిజిల్లాల్లో ఎక్కువగా అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి జూన్ మధ్య కాలంలో ఎక్కువగా అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అడవిలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే ఉపగ్రహ సాయంతో సంబంధిత ప్రాంతంలోని సిబ్బందిని మొబైల్ సంక్షిప్త సందేశాల ద్వారా అప్రమత్తం చేసే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా సరైన అడవి యంత్రాంగం లేక ఆర్థిక రవాణా వనరులు అందుబాటులో లేక అడవుల్లోకి చేరుకునేలోపే భారీగా నష్టం నమోదు అవుతున్నది. కనుమరుగవుతున్న అడవుల కారణంగా వాతావరణంపై దుష్ప్రభావాలను నియంత్రించేందుకు అడవులు, జల వనరులు పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అడుగులు వేయాలి. అనుభవాలను పాఠాలుగా మలచుకుని మొక్కల పెంపకంతోపాటు ఇప్పటికే ఉన్న వనాలు, జాతీయ పార్కులు, వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలపై అధిక దృష్టి కేంద్రీకరించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా సామాజిక పెంపు చేపట్టాలి. అడవుల పరిరక్షణకు సిబ్బంది సంఖ్యను పెంచాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక గిరిజన, ఆదివాసులకు అటవీ హక్కులు కల్పించి అటవీ పరిరక్షణ పెంపకంలో వారి భాగస్వామ్యం పెంచే విధంగా చర్యలు చేపట్టాలి. గృహ నిర్మాణంలో కర్రకు ప్రత్యామ్నాయంగా ఇనుము స్టీల్ ఇతర లోహాల వాడకాన్ని ప్రోత్సహించాలి. తెలంగాణ రాష్ట్రం అడవుల పరిరక్షణకు చేపడుతున్న హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుపరచాలి. మానవాళికి కోటలుగా ఉన్న అడవుల పరిరక్షణలో అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగితేనే భవిష్యత్తుకు భరోసా. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 21 మార్చి 2023




# అమ్మవారి జాతరకు సర్వం సిద్ధం

**-ఆలయ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, దాడి జైవీర్**

అనకాపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర సోమవారం రాత్రి ప్రారంభమయ్యింది. అమ్మవారు ప్రత్యేకంగా అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రారంభించిన వైసిపి యువ నాయకులు దాడి జీయవీర్, ఆలయ సహాయ కమిషనర్ ఎస్.చంద్రశేఖర్ అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక హోదా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతర ప్రారంభించిన, జాతర సందర్భంగా ఆలయం అంతా పువ్వులతో అలంకరణ చేశారు. డిఎస్పీ మళ్ళ మహేస్ పట్టణ సిఐ దాడిమోహన్‌రావు ఆధ్వర్యంలో ఐదుగురు సిఐలు, 15 మంది ఎస్సైలు, 200 మందితో భారీ బందోబస్తు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# చుక్కల భూములపై రైతులకు పూర్తి హక్కులు

**ఆమోదంపై ఎమ్మెల్యేల హర్షం-12 ఏళ్లస్వానుభవ రెవెన్యూ రికార్డులే కీలకం-క్షేత్రస్థాయి విచారణ తర్వాత విక్రయ హక్కులు**



విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నో ఏళ్ళుగా పెండింగ్లో ఉన్న చుక్కల భూములకు వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పరిష్కారం చూపింది. దశాబ్దాలుగా చుక్కల భూముల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు సిఎం జగన్ తీపి కబురు అందించారు. రాష్ట్రవ్యాప్తంగాఉన్నచుక్కల భూముల్లోసాగులో ఉన్న రైతులకు పూర్తిస్థాయి హక్కులుకల్పించేందుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలపడంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో క్రయవిక్రయాలకు వీలులేని ఈ భూములను సదరు రైతు 12ఏళ్ళ రెవిన్యూ రికార్డుకల్గి ఉంటే అమ్ముకునే హక్కు లభించనుంది. దీంతో పాటు 12 ఏళ్ళపాటుఇనాం భూములను అనుభవిస్తూ వారికి ఆయా భూములపై సర్వహక్కులు లభించనున్నాయి. ఈమేరకు ఉద్దేశించిన ఏపి చుక్కల భూములు పున:పరిష్కార సవరణ బిల్లు,ఆంధ్రప్రాంత ఇనామ్‌ల (రద్దు, రైత్వారీలోనికి మార్పిడి) సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదించింది. తాజాగా ఆమోదించిన ఈ బిల్లుతో రాష్ట్రంలోని లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. దశాబ్ధకాలంగా కేవలం అనుభవించే హక్కులతో సేద్యం చేస్తున్న రైతన్నలకు ఈ బిల్లు ఆమోదంతో క్రయవిక్రయాల హక్కులు లభించనున్నాయి. రెవెన్యూ శాఖలో కీలకమైన బిల్లులను ఆమోదించి రైతులకు వైఎస్సార్‌సిపి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. ఏళ్ళతరబడి స్వాధీనంలో ఈ చుక్కల భూములను అమ్ముకోవడానికి వీల్లేకుండా ఉన్న రైతుల భూములపూ రెవెన్యూ రికార్డులు ఖచ్చితంగా ఉండి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి పూర్తిస్థాయి హక్కులు కల్పించే ఈ చట్టంతో పాటు క్షేత్ర స్థాయి విచారణ తదితర అంశాలపై అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12 ఏళ్ళకు మించి రెవెన్యూ రికార్డులతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూమి అమ్మకానికి సంబంధించినహక్కు పత్రాలకోసం సంప్రదించవచ్చు. త్వరలోనే వీటి అమలుపై రాష్ట్రప్రభుత్వం కమిటీ వేయనుంది. చుక్కల భూముల వాస్తవ అనుభవదారుల గుర్తింపు అనంతరం స్థానికంగా ఉన్న సచివాలయాల ద్వారానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా పూర్తిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మ్యుటేషన్ తదితర సేవలను కూడా స్థానిక సచివాలయాల ద్వారానే పూర్తిచేస్తామని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రకటించారు. రెవెన్యూ శాఖలో తాజా బిల్లులపై శిక్షణకోసం మూడు రపాంతీయ సదస్సులను నిర్వహించనున్నట్టు అసెంబ్లీలో మంత్రి ధర్మాన ప్రకటించారు. రైతులకు వ్యవసాయంలో వైఎస్సార్ రైతు భరోసా పథకం, ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు అందిస్తూ అండగా నిలవడంతో పాటు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూ సురక్ష పథకం పూర్తయితే భూ వివాదాలకు ఆస్కారం లేని రైతులు హక్కు, యాజమాన్య పత్రాలు లభిస్తాయన్నారు.

# సచివాలయం స్టాఫ్ ముంచేశారా?

**- వైసిపి పెట్టుకున్న నమ్మకం వమ్ము అయ్యిందా? - రాజకీయ విశ్లేషకులు మాటల్లో...**




విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

వైసిపికి మొదటినుంచి టీచర్ల నియోజకవర్గం కంటే పట్టభద్రుల నియోజకవర్గంపైనే ఎక్కువ గురి ఉంది. అభ్యర్థులు ఎమ్మెల్యేలతో కలిసి ప్రచారానికి వెళ్ళిన సమయంలో సచివాలయ స్టాఫ్‌తో రపత్యేకంగా సమా వేశాలు ఎట్టకునేవారు శివశంకర్ చలువాది పట్టభద్రుల నియోజకవర్గాలపై వైసిపి పెట్టుకున్న నమ్మకం వమ్ముఅయ్యింది. ముఖ్యంగా సచివాలయం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వాలంటీర్లలో ఉన్న పట్టభద్రులు, ఇలా అందరూ వైపిపికే ఓటు వేస్తారని ఆ పార్టీ భావించింది. అదే ధీమాతో అభ్యర్థులను బరిలో దించింది. కానీ సీన్‌రివర్స్ అయ్యింది. ఒకటికాదు, రెండు కాదు, పోటీ జరిగిన మూడుచోట్లటిడిపి అభ్యర్థులే గెలిచారు. అధికార పార్టీ వైసిపికి సవాల్‌విసిరారు. ఎపిలో ఐదు స్థానాలకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వూసిపి రెండింట, టిడిపి మూడుచోట్లవిజయం సాధించింది. క్లియర్‌గా చెప్పాలంటే టీచర్ ఎమ్మెల్సీలు వైసిపి ఖాతాలో, పట్టభద్రుల స్థానాలు టిడిపి ఖాతాలో పడ్డాయి. ఒక రకంగా టీచర్ ఎమ్మెల్సీలను గెలవడం వైసిపి గొప్పతనం అనే చెప్పాలి. ఎందుకంటేప్రభుత్వ టీచర్లలో ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్నా దాన్ని అధిగమించి వైసిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంవి రామచంద్రారెడ్డి, టీచర్ ఎమెల్సీలుగా ఎన్నికయ్యారు. ప్రైవేట్ టీచర్ల ఓట్లతో పాటు ప్రభుత్వ టీచర్లలో కూడా కొంతమంది వైసిపి అభ్యర్థులకు జైకొట్టడంతో ఫలితాలు అలా వచ్చాయి. ఇక పట్టభద్రుల స్థానాల్లో వైసిపి నిలబెట్టిన మూడుచోట్ల ఓడిపోయారు. పశ్చిమ రాయలసీమలో హోరాహోరీ పోరునడిచినా అంతిమ విజయం టిడిపిదే కావడంతో తెలుగుతమ్ముళ్ళు సంబరాలు చేసుకుంటున్నారు. పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డి విజయం సాధించారు.

### ఎక్కడ తేడా కొట్టింది?

తాజాగా ఎమ్మెల్సీ ఫలితాలపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా లక్షా ముప్పైవేల సచివాలయ పోస్టులు భర్తీచేసామని చెప్పుకొచ్చారు. మరి తొమ్మిది జిల్లాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో ఆ సచివాలయ ఉద్యోగులంతా ఎవరికి ఓటువేసారు? వారి కుటుంబ సభ్యుల ఓట్లు ఎవరికి వేయించారు? 9 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 90 వేలకుపైగా సచివాలయ ఉద్యోగులే ఉన్నారు. వారి ఓట్లన్నీ వైసిపికి పడితే గెలుపు ఖాయమైపోయి ఉండేది. కానీ అలా జరగలేదు. అందుకే వైసిపి ఓడిపోయింది.

పట్టభద్రుల నియోజకవర్గాల పరిధి చిన్నది, వారిఓటింగ్‌ని అందరికి ఆపాదించలేము. అందులోను అవి టిడిపి ఓట్లుకావు. పిడిఎఫ్, ఇతర ఓట్లన్నీ టిడిపికి పడ్డాయనేది సజ్జల వాదన. మరిటీచర్ల నియోజకవర్గంలో దక్కని విజయాన్ని వారు వైసిపి విజయంగా ఎలా భావిస్తారు? అక్కడ దక్కని విజయం ఇక్కడ లభించకపోవడానికికారణం ఏమిటి అనే విషయం వైసిపి చెప్పలేకపోతుంది. దీన్ని ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతగా చూడటం లేదంటున్నారు నేతలు కానీ, ఒకేసారి 30 వేల మిగతా 7లో

# ఎన్ఎడి బ్రిడ్జి కింద ఇరుక్కుపోయిన లారీ




గోపాలపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు దరి లోవర్ రోటరీ బ్రిడ్జి కింద సోమవారం ఆయిల్ ట్యాంకర్ ఇరుక్కుపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయమేర్పడింది. శ్రీకాకుళం నుంచి రాజమండ్రి వెల్తున్న ఖాళీ ట్యాంకర్ ఎన్ఎడి కింది రహదారి గుండా ప్రయాణిస్తుండగా వెనుక భాగం ఫుట్ ఓవర్ బ్రిడ్జి అడుగు భాగాన ఇరుక్కుపోయింది. లారీ వెనుక భాగంలోని నిచ్చెనతో పాటు ఆయిల్ ట్యాంకర్‌కు సంబంధించిన మూత స్తంభించిపోయింది. వేకువఝామున 3.30 గంటల ప్రాంతంలో జరిగిన సంఘటన వల్ల ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. ఆనక క్రేన్ సాయంతో లారీ ముందు భాగాన్ని లేపి బయటకు తీసారు. లోవర్ రోటరీ బ్రిడ్జి గుండా భారీ వాహనాలను అనుమతించకుండా ప్రవేశం వద్ద ఏర్పాటు చేసిన గడ్డర్‌లను ఇటీవల తొలగించడంతో పలుమార్లు ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వాహన డ్రయివర్లకు స్థానిక పరిస్థితులు తెలియకపోవడం వల్ల ఈ విధమైన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు త్వరితగతిన ఐరన్ గడ్డర్లను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

### కృష్ణా జలాల కేటాయింపులకు లోబడే...

# అప్పర్ భద్రతకు జాతీయ ప్రాజెక్ట్ హోదా

**రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

కృష్ణా నదీ జలాల పంపిణీపై కృష్ణా నదీ జలాల పంపిణీపై కృష్ణా నదీ జలాల పంపిణీ పై కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రెబునల్-1 (కేడబ్ల్యూడిటి-1) జారీ చేసిన అవార్డుకు లోబడే కర్నాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించినట్లు జల శక్తి మంత్రి బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. అప్పర్ భద్ర కారణంగా నదీ పరివాహక ప్రాంతమైన దిగువ రాష్ట్రంల ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతంలో నీటి లభ్యతపై ఏ విధమైన ప్రభావం పడుతుందో అంచనా వేశారా అని రాజ్యసభ లో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జావాబిస్తూ ఈ విషయం తెలిపారు. రాయలసీమతోపాటు కృష్ణా బేసినల్‌లో వివిధ ప్రాంతాల్లో నీటి లభ్యతను పరిశీలించిన మీదటే కృష్ణా వాటర్ ట్రెబునల్ -1 అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును 1976లో కేంద్ర ప్రభుత్వం నోటిపైచేసింది. అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌లో ప్రతిపాధించిన కృష్ణ జలాల వినియోగం కర్నాటక రాష్ట్రానికి ట్రెబునల్ -1 జరిపిన కేటాయింపుల పరిధిలోనే ఉంది. అందుకే సాగునీరు, వరద నియంత్రణ, బహుళార్ధసాధక ప్రాజెక్ట్‌లపై ఏర్పాటైన అడ్వైజరీ కమిటీ అప్పర్ భద్ర ప్రాజెక్ట్ ను ఆమోదించిందని మంత్రి వివరించారు కేంద్ర జల సంఘ (సిడబ్ల్యు ృసి) మార్గదర్శకాల ప్రకారం ట్రెబ్యునల్ అవార్డు ప్రకటించిన ఉండి దానికి అనుగుణంగా కేటాయించిన నదీ జలాల వినియోగం కోసం ప్రణాథికాబద్ధమైన ప్రాజెక్ట్ చేపట్టినప్పుడు ఆ నదీ పరివాహక ప్రాంతంలోని ఇతర రాష్ట్రాల అభిప్రాయాలను కేం ద్ర జల సంఘ కోరబోదని మంత్రి పేర్కొన్నారు. అయితే అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌పై 2021 డిసెంబర్ లో జరిగిన హైపవర్డ్ స్టీరింగ్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలపై కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్, కర్నాటక అధికారులతో పున: విచారణ జరిపింది. అనంతరం 2022 ఫిబ్రవరిలో మిగతా 7లో

# పంచగ్రామాల భూసమస్యపై వినతిపత్రం

**తక్షణమే ఇల్లు మరమ్మత్తులకు మంత్రి హామీ**

**దేవదాయ సలహా కమిటీని కలిసిన 98వ వార్డు ఇన్‌చార్జ్ ఎర్ర వరహానరసింహం**

(పెందుర్తి, ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మాహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరకు నియమించిన సలహ కమిటీ, చైర్మన్ దేవదాయ శాఖ మాత్యులు కోట్టు సత్యనారాయణ సోమవారం మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్‌రాజ్ ఆధ్వర్యంలో 98వ వార్డు వైఎస్సార్సిపి ఇన్‌చార్జ్ ఎర్ర.వరహానరసింహం, వార్డు నాయకలు లంక సత్తిబాబు,





కమిటిని కలిసి పంచగ్రామాల భూ బాధితులు ఇల్లు, ఇళ్ల సధలాలు, జిరాయితి రైతులు భూములు సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కరించాలి అని తక్షణం పాత ఇల్లు రిపేర్లు అదేవిధంగా శిధిలావస్థ చేరిన ఇల్లు తిరిగి నిర్మించుకునేలా అనుమతి ఇవ్వాలి అని విజయవాడ సచివాలయంలో కమిటీని కలిసి వినతిపత్రము అందజేశారు. కమిటీ సానుకూలంగా స్పందించి త్వరలోనే పంచగ్రామాల భూసమస్యను పరిష్కరిస్తానని తక్షణమే పాత ఇల్లు తిరిగి నిర్మించు కోనేలా చేస్తాము అని మంత్రి కోట్టు కమిటీ హామీ ఇచ్చారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావుతో పాటు పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి మిగతా 7లో

# అనకాపల్లి నియోజకవర్గం నేతలను అభినందించిన అచ్చెన్నాయుడు





విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడు చిరంజీవిరావు గెలుపు పాత్రలో అనకాపల్లి నియోజకవర్గం నేతలు కీలక పాత్ర పోషించడంపై రాష్ట్ర అధ్యక్షులు కింజరావు అచ్చెన్నాయుడు అనకాపల్లి మిగతా 7లో

# జి 20 సదస్సు నేపథ్యంలో సమావేశం

**పలు శాఖల అధికారులతో సీపీ శ్రీకాంత్**



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈనెల 28, 29, 30వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా జరగనున్న జి 20 అంతర్జాతీయ సదస్సు సందర్భంగా నగర పోలీస్ కమిసనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా జరగనున్న జి 20 అంతర్జాతీయ సదస్సుకు వచ్చే విదేశీ ప్రతినిధులు షెడ్యూల్లు, రూట్ మ్యాప్ వివరాలు వంటి పలు అంశాలను చర్చించారు. ఈ సమావేశానికి నేవీ రెవెన్యూ, జి.వి.ఎం.సీ, మెరైన్ పోలీస్ కోస్ట్ గార్డు ఐ.బి ఇంటలిజెన్స్ మిగతా 7లో

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజవకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మిగతా 7లో





# విశాఖ బ్రాండ్ విలువ మెరుగుపడుతుంది

**జీ 20 సెన్సిటైజేషన్ కార్యక్రమంలో సీపీ శ్రీకాంత్**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ కార్యాలయం సోమవారం విశాఖలో పోలీసు సిబ్బంది, సిఐఎస్ఎఫ్, జిల్లా పరిపాలన, టూరిజం వాటాదారుల కోసం జీ 20 సెన్సిటైజేషన్ మిగతా 7లో






# ప్రశాంతంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు

## అధ్యక్ష కార్యదర్శులుగా డేవిడ్, కృష్ణవేణి




చోడవరం, మార్చి 20, ప్రభాతవార్త

చోడవరం బార్ అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రెసిడెంట్‌గా కాండ్రెగుల డేవిడ్ ఎన్నిక కాగా జనరల్ సెక్రటరీగా గొర్లె కృష్ణవేణి ఎన్నికయ్యారు. కాండ్రెగుల డేవిడ్ తమ సమీప అభ్యర్థి పూతల ప్రకాశరావుపై విజయం సాధించారు. పూతల ప్రకాశరావు గత ఏడు సంవత్సరాలుగా ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయనపై డేవిడ్ 21ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. ఇక జనరల్ సెక్రటరీగా గొర్లె కృష్ణవేణి గెలుపొందారు. ఈమె తమ సమీ అభ్యర్థులపై ఘన విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఏర్పడి 130 సంవత్సరాలు కావస్తుంది. అలాగే ఉత్తరాంధ్రలో కూడా మహిళ అభ్యర్థిగా గెలుపొందడం ఇదే మొదటిసారి. ట్రెజరర్‌గా ఆర్ఎస్‌ప్రసాద్‌నాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా సరిపల్లి నరసింగరావు, జాయింట్ సె క్రటరీగా జిపిసత్యనారాయణ, స్పోర్ట్స్ సెక్రటరీగా బీ.రాజు, లైబ్రరీ సెక్రటరీగా డీఎస్‌ప్రసాద్, మహిళ ప్రతినిధిగా కే.నలిని ఎన్నికయ్యారు. ఎన్నికల ఆఫీసర్లుగా ద్వాదశి సాంబమూర్తి, సరిపల్లి భవాని శంకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఎంపికైన ప్రతినిధులు అందరికీ బార అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# సర్పంచ్‌చే బోరు ప్రారంభం



చోడవరం, మార్చి 20, ప్రభాతవార్త

చోడవరం బెన్నవోలు గ్రామంలో జగనన్న కాలనీలో వేసిని బోరును గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు ప్రారంభించారు. సర్పంచ్ మూడెడ్ల శంకరరావు మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి కల జగనన్న కాలనీ తోనే నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో మర్రి మాలినాయుడు, మజ్జి సూర్యనాగమణి, ఈశ్వరరావు, జంపా నాగేశ్వరరావు, కొల్లి శ్రీనివాసరావు, నంబరు శ్రీను, గ్రామ సెక్రటరీ సుస్మిత తదితరులు పాల్గొన్నారు

# బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవు

## వైద్యాధికారి, డ్రైవర్ జీతాలు నిలుపుదల - ఐటిడిఎపిఓ గోపాలకృష్ణ రోణంకి



కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

వైద్యసిబ్బంది, అధికా రులు విధుల్లో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుం టానంటూ పాడేరు ఐటిడిఎపిఓ గోపాలకృష్ణ రోణంకి హెచ్చరించారు. సోమవారం ఆయన మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సమయంలో వైద్యాధికారిణి డా.లలిత, అంబులెన్సు డ్రైవర్ జి.కాంతారావు విధులకు గైర్హాజరయ్యారని గుర్తించిన ఆయన వారియొక్క జీతాలను నిలుపుదల చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి ఆదేశించారు. ఆసుపత్రి రికార్డులను, సిబ్బంది హాజరుపట్టీని ఆయన తనిఖీ చేశారు. మందుల నిల్వలు, ఆసుపత్రి ప్రసవాలు, వైద్యశిబిరాలు నిర్వహణపై ఆరాతీశారు. వైద్యసిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనలకు వెళ్లినప్పుడు విధిగా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదుచేయాలని సూచించారు. పిహెచ్‌సివైద్యాధికారులు, సిబ్బంది సక్రమంగా పనితీరు కనబర్చినప్పుడే ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# కాకరపాడు-కొయ్యూరు రోడ్డును పునరుద్ధరించాలి

## ఐటిడిఎపిఓ గోపాలకృష్ణకు విన్నవించిన ఎంపిపి బడుగు రమేష్



కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

నిత్యం వాహనరాకపోకలతో రద్దీగాఉండే మండలంలోని కాకరపాడు నుండి కొయ్యూరు రోడ్డును పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈమేరకు తగచర్యలు చేపట్టాలని పాడేరు ఐటిడిఎపిఓ గోపాలకృష్ణ రోణంకిని ఎంపిపి బడుగురమేష్‌బాబు కోరారు. సోమవారం మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన ఐటిడిఎపిఓ గోపాలకృష్ణ రోణంకిని ఎంపిపి బడుగు రమేష్, ఇతర వైసిపినేతలు, ప్రజాప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా పిఓను ఇలా అభ్యర్థించారు. ప్రస్తుతం కాకరపాడు నుండి కొయ్యూరు వరకు మరమ్మతులపనుల నిమిత్తం రూ.26 లక్షల నిధులు విడిదలచేయడంతో పనులు సాగుతున్నాయని, దీనికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. మండల కేంద్రానికి కాకరపాడు నుండి వాహనాలరద్దీ ఎక్కువగా ఉంటున్ననేపథ్యంలో రోడ్డువిస్తరణ అవసరమని విన్నవించారు. దీనికి ఐటిడిఎపిఓ సానుకూలంగా స్పందించినట్టు వైసిపినేతలు తెలిపారు. ఈ భేటీలో ఆర్అండ్‌బి ఇఇ బాలసుందరబాబు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.శశిధర్, అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.భరతుడు పలువురు వైసిపినేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితులకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్

## పరిహారం మంజూరుపై ఎంపిపి హర్షం - త్వరలో 'నిమ్మలగొంది'కి జిల్లాకలెక్టర్



కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని అంతాడ పంచాయితీ తాటిమానుపాలెం, కొత్తపల్లి గ్రామాల్లో ఇటీవల వరసగా జరిగిన అగ్నిప్రమాదాల్లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ అండగా నిలిచి, నష్టపరిహారం విడుదల చేయడం శుభపరిణామమని ఎంపిపి బడుగురమేష్‌బాబు అన్నారు. సోమవారం వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, అంతాడసర్పంచ్ సుర్లసందరావు, తదితరనేతల ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి పాడేరులో జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిశారు. తాటిమానుపాలెంలో నాలుగు ఇళ్ల కాలిపోయి ఏడుకుటుంబాలు నిరాశ్రయులవగా, కొత్తపల్లిలో రెండుఇళ్లు కాలిపోయి మూడుకుటుంబాలు నిరాశ్రయులుగా మారిన విషయం పాఠకులకు విధితమే. ఈ ప్రమాదాల పట్ల సకాలంలో స్పందించిన జిల్లాకలెక్టర్ తాటిమానుపాలెం బాధితులకు రూ.4 లక్షలు, కొత్తపల్లి బాధితులకు రూ.2లక్షలు నష్టపరిహారాన్ని విడుదలచేశారని, ఈమేరకు సోమవారం తహశీల్దార్ ఖాతాలో జమచేయడం ఎంతో హర్షించ దగ్గవిషయమని ఎంపిపి సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని పలు సమస్యలను జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మర్రిపాక పంచాయితీ నిమ్మలగొంది రోడ్డునిర్మాణ విషయమై స్వయంగా పరిశీలించేందుకు వారంరోజుల్లో నిమ్మలగొంది గ్రామానికి జిల్లా కలెక్టర్ విచ్చేయనున్నట్టుగా తెలిపినట్లు ఎంపిపి బడుగురమేష్ వివరించారు. అంతాడ పంచాయితీ బొంకల పనుకు, పారికెల గ్రామాలకు గ్రావెల్‌రోడ్లను మంజూరు చేసినట్లు ఎంపిపి రమేష్ వివరించారు. అగ్నిప్రమాద బాధితులకు నష్టపరిహారం విడుదల చేయడంలోనూ, మండలసమస్యల పరిష్కారందిశగా జిల్లాకలెక్టర్ స్పందించడానికి ముఖ్యభూమిక పోషించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపినేత బల్లాప్రసాద్, రాజు, కన్నబాబు, పాటిశేఖర్, వెలమభవాని, పాంగిగంగమ్మ, వీర్రాజు, కొర్రవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినికిడిలోపం బాధితునికి వినికిడి మిషన్ వితరణ

## మరోసారి సేవాగుణం చాటుకున్న 'నేనుసైతం శివప్రసాద్'



కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

నిత్యం ఏదోఒక సేవాకార్యక్రమం చేస్తూ, చేయూత నిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్న, సేవాభావాన్ని చాటుకునే అరకు ఎంపి గొడ్డేటి మాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మరో ఓ బాధితునికి వినికిడిమిషన్ అందజేసి తన సేవాగుణాన్ని మరోసారి చాటుకున్నారు. వినికిడిలోపంగల గొలుగొండ మండలం, ఎల్లవరం గ్రామానికి చెందిన బాధితుడు తంగేటిసత్యనారాయణకు ఈ వినికిడి మిషన్ అందించారు. బాధితుడు సత్యనారాయణ కృతజ్ఞతలు వెలిబుచ్చారు. కాగా చిన్నన్నా, పెద్దన్నా అనిపిలుచుకునే ఏదోఒక రూపంలో సేవాకార్యక్రమంలో నేనుసైతం శివప్రసాద్ స్థానికంగా ప్రజల మన్ననలు పొందుతున్నారు. కార్యక్రమంలో నేనుసైతం చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

# షిరిడీ సాయినాథ్ నాట్యమండపంలో గాజువాక చిన్నారుల నృత్యం



గాజువాక, మార్చి 20, ప్రభాతవార్త

ఉగాది నృత్యోత్సవాలలో భాగంగా షిరిడీ సంస్థాన్ ట్రస్ట్ షిరిడీ సాయినాధుని నాట్య మండపంలో విశాఖపట్నం గాజువాక కళారాధన మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ నాట్య గురువు తాళ్లపాక సందీప్ కుమార్ శిష్య బృందం 51మంది చిన్నారులు



షిరిడిలో నృత్యప్రదర్శన చేసి శిరిడి సాయినాథ్ ఆలయ పెద్దల చేతులమీదుగా గురువు సందీప్‌కుమార్‌ని సత్కరించి చిన్నారులకు జ్ఞాపికను, సర్టిఫికేట్‌లను అందజేశారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక దర్శనంతో చేయించి అభినందించారు.

# స్టీల్‌సిటీ రోటరీ క్లబ్ నూతన సభ్యుల ఎన్నిక



గాజువాక, మార్చి 20, ప్రభాతవార్త

వాల్తేరు క్లబ్‌లో వైజాగ్ కపుల్స్ రోటరీ కల్బ్ ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం పెస్ట్ అండ్ సెట్ 2023-24 కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ ఆర్.సుబ్బారావు(దత్తు) గాజువాక స్టీల్‌సిటీ రోటరీ కల్బ్ నూతన ప్రెసిడెంట్, సెక్రటరీలుగా ఎన్నికైన సీహెచ్ రిషీకేష్, బాసంగి తిరుపతిరావులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ దత్తు మాట్లాడుతూ గాజువాక స్టీల్‌సిటీ రోటరీ కల్బ్ ద్వారా మంచి సేవా కార్యక్రమంలు చేసి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు పొందాలని చక్కటి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఏజీ నారాయణరావు, తెంటు సత్యనారాయణ, ఇతర ప్రముఖ రొటీరియన్స్ పాల్గొన్నారు. నూతన ప్రెసిడెంట్ సెక్రటరీలను గాజువాక శిష్టకర్ణ సంఘ నాయకులు బలివాడ సత్యారావు, కరకవలస గౌరీ ప్రసాద్‌రావు, డబ్బీరు హరికుమార్, ఉమా, వెంకటేశ్వరరావు, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాజువాక గాంధీనగర్ పెద్దలు అభినందనలు తెలిపారు.

# విశాఖ విమానాశ్రయం అభివృద్ధికి సహకరించండి

## ఎంపీ జీవీఎల్‌కు కెఎన్ఆర్ వినతి



గాజువాక, మార్చి 20, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానా శ్రయంలో గల పలు సమస్యలను రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి ఢిల్లీలో ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ద్వారా కమిటీ సభ్యులు, బిజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మార్చి నెల 18వ తేదీన విశాఖ విమానాశ్రయంలో జరిగిన సలహాదారు కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్యంగా కార్గో అనుమతి పెంపు, దుబాయ్ బ్యాంకాక్, వారణాసిలకు విమానాల పునరుద్ధరణ, విశాఖలో రాత్రిపూట విమానాలు ఉండడానికి అనుమతి వంటివి ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు దృష్టికి తీసుకొని వెళ్లారని చెప్పారు. దీనిపై ఎంపీ జీవీఎల్ సానుకూలంగా స్పందించి సంభందిత కేంద్రమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గొర్లి శ్రీనివాసునాయుడు, సుప్రీంకోర్టు ప్లీడర్ కె.మల్లికార్జునమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కాపులకు రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలి



గాజువాక, మార్చి 20, ప్రభాతవార్త

ఢిల్లీలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారామ్‌ని కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతిపత్రం రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, తూర్పు కాపు సంఘం నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, గొర్లి శ్రీనివాస్‌నాయుడు, సరిపిడకల రామారావు తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా తూర్పు కాపులు ఉపాధి నిమిత్తం రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో నివాసం ఏర్పర్చుకొని జీవిస్తున్నారని కానీ కేవలం విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం మూడు జిల్లాల్లో ఉంటున్న తూర్పు కాపులకు మాత్రమే ఓబీసీ రిజర్వేషన్ సర్టిఫికేట్ ఇస్తున్నారని ఇదేవిధంగా మిగతా 10 జిల్లాలలో గల తూర్పు కాపులకు కూడా ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో వివిద జిల్లాలకు చెందిన తూర్పు కాపు సంఘం నాయకులు మెరగాని ప్రసాద్, చెనమల గంగాధర్, చంద్రశేఖర్, మజ్జి రాంబాబు, వై.మరిడయ్య, కొత్తకోట ప్రసాద్, వంజరపు దేవీప్రసాద్, సుప్రీంకోర్టు ప్లీడర్ మల్లికార్జునమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరు

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

20న విజయవాడలో తలపెట్టిన అంగన్వాడీల మహాదర్నాను విజయవంతం కాకుండా గృహనిర్భందాలు, అక్రమ అరెస్టులు చేసారని, నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు, సిఐటియు జిల్లా నాయకులు పుట్టా రామరాజు ప్రకటనలో ఖండించారు. అంగన్వాడీల వేతనాలు, గ్రాడ్యువిటీ పెంచుతామని సి.యం జగన్ హామీ ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న వారిని అడుగడుగునా పోలీసులతో అణచివేయడాన్ని తప్పుపట్టారు. జగన్ ప్రభుత్వానికి రానున్న కాలంలో గుణపాఠం తప్పదన్నారు. అసెంబ్లీలో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రస్తావించి హామీలను సియం నిలబెట్టుకోవాలని రామారావు, రామరాజు అన్నారు.

# 38.4 మి.మీ వర్షపాతం నమోదు

రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 19 తేదీ రాత్రి కురిసిన వర్షం 38.4 మి.మీగా నమోదు అయ్యిందని మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. 18 తేదీన రాత్రి కురిసిన వర్షం 44.6 మి.మీ. అని అన్నారు. మార్చి నెలలో 31 తేదీ నాటికి సాధారణ వర్షపాతం 17.0 మి.మీ కాగా 17 తేదీ నుండి 20 తేదీ ఉదయానికి 88.6 మి.మీ వర్షపాతం నమోదు అయ్యిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, శ్రీనివాస్, విఆర్వో భారతి పాల్గొన్నారు.

# లోకులగాంధీ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ వాల్‌పోస్టర్

## ఆవిష్కరించిన అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

లోకులగాంధీ పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్ వాల్‌పోస్టర్‌ను సోమవారం పాడేరుజిల్లాకలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. కేవలం విద్యవలనే సమస్తమూ మార్పుచెందుతుందని నిత్యం నిస్వార్ధపరమైన, సమాజహితమైన ఆలోచనలు చేసే దివంగత బిజెపినేత లోకుల గాంధీ పేరిట ఈ వాల్‌పోస్టర్‌ను విడుదలచేసారు. ఎంతోకష్టపడి ఉన్నతవిద్య నభ్యసించి తద్వారా విదేశాల్లో రూ.లక్షలు ఆర్జించే ఉద్యోగం సంపాదించిన లోకులగాంధీ అటుపై ప్రజలకు సేవసేవాలయన్న కృతనిశ్చయంతో ఉన్నత ఉద్యోగాన్ని తృణప్రాయంగా విడిచిపెట్టి ఏజన్సీలో అందరికీ విద్య,వైద్యం అందాలన్న ధ్యేయంతో పనిచేయడానికి తనజీవితాన్ని అంకితంచేసారని ఈ సంధర్భంగా పలువురు గుర్తుచేసుకున్నారు. అలాగే సైన్స్ అండ్‌టెక్నాలజీ ఏజన్సీలో గిరిజనులకు అందుబాటులోనికి తేవడానికి గాంధీ కృషిచేసారని పలువురు అన్నారు. దీనితో అతని జ్ఞాపకార్ధం అతనిసోదరులు లోకులకిరణ్‌మాస్టారు, లోకుల రమేష్, పలువురు అభిమానులు తోడు లోకులగాంధీట్రస్టును కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వీరంతా ట్రస్టు ఆధ్వర్యంలో ఈ స్కాలర్‌షిప్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. కాగా ఈ పోస్టర్ విడుదల తనచేతులమీదుగా జరగడం తనకు ఆనందంగా ఉందని జిల్లాకలెక్టర్ వ్యక్తపరిచినట్టు ట్రస్టుసభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టుచైర్మన్ లోకులరమేష్, ప్రధానకార్యదర్శి మఠంమురళీకృష్ణ, గౌరవఅధ్యక్షులు లోకుల కిరణ్‌మాస్టారు, సభ్యులు అరిమెలరాజు, రీమెలచంద్రరావు, అర్జున్‌రెడ్డి, మత్యరాజు, సొంటేనిమత్యరాజు, దుక్కెరిప్రభాకర్, పాంగిరామయ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలపై అమానుషం

## అరెస్టు చేసిన టీచర్లను ఆయాలను వెంటనే విడుదల చేయాలి

## నక్కపల్లిలో అంగన్వాడీలు పెద్దఎత్తున నిరసన



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నక్కపల్లి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ చేపట్టారు. యూనియన్ రాష్ట్రసభ్యుల కమిటీ పిలుపుమేరకు అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం పట్ల 20వ తేదీన ఛలోవిజయవాడ కార్యక్రమానికి పిలుపుఇవ్వడం జరిగిందన్నారు. ఛలోవిజయవాడ కార్యక్రమానికి వెళుతుండగా పోలీసులు వెళ్ళనీయకుండా ఇళ్ళదగ్గరనుండే అడ్డుకట్టవేసినట్లు చెప్పారు. అంతేకాకుండా విజయవాడ వెళ్ళనివారిని కూడా ఎక్కడికక్కడ పోలీసులు అంగన్వాడీ టీచర్లను, ఆయాలను అరెస్టులు చేసి వేరువేరు పోలీస్‌స్టేషన్‌లకు తరలించినట్లు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన పోరాటం హక్కును రాష్ట్రప్రభుత్వం ఉల్లంఘిం చిందని తెలిపారు. ఈ విధంగా నిర్భందం చేయడం వలన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టులు చేసిన టీచర్లను, ఆయాలను వెంటనే విడుదల చేయాలని అలాగే సమస్యలపై ధర్నా చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని కోరుతున్నట్లు తెలిపారు. సమ స్యలపై డిమాండ్లను తెలియ జేశారు. అంగన్వాడీలకు తెలం గాణా రాష్ట్రంకన్నా అదనంగా వేతనాలు పెంచాలని, ఫేస్‌యాప్ రద్దుచేయాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, వైఎస్సార్ సంపూర్ణ



పోషణ మెమోచార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, 2017 ఏడాది నుండి పెండింగ్‌లో ఉన్న టిఎ బిల్లులను వెంటనే ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ5 లక్షలు, అలాగే వేతనంలో సగం ఫెన్సన్ చెల్లించాలన్నారు. అంగన్వాడీలకు రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలని, వేతనంతో కూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటుగా భీమా అమలుచెయ్యాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్ధారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు ఎంసత్యనారాయణ, యూనియన్ నాయకులు లక్ష్మీరాజ్యం, సత్యవేణి, పరంజ్యోతి, విజయ, పద్మ, భువనేశ్వరి, జయలక్ష్మి రత్నకుమారి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

## సిఐటియు సంఘం నాయకులు ఆదినారాయణ డిమాండ్



పాయకరావుపేట, మార్చి, 20 ప్రభాతవార్త

హమాలీల సంఘం రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు అలాగే విశాఖ జిల్లా నాయకులు ఎం మన్మధరావు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి త్రినాద్ వీరి ఆదేశాల మేరకు సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ పాయకరావుపేట సివిల్ సప్లై గొడౌన్ వద్ద హమాలీలు సిఐటియు నాయకులు కెఆదినారాయణ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె నిర్వహించనున్నట్టు సంఘం నాయకులు ప్రకటించారు. హమాలీలు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలంటూ గతకొన్నేళ్ళుగా ప్రభుత్వాలను డిమాండ్ చేస్తే ఏప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఏళ్ళతరబడి ఇదే వృత్తిని నమ్ముకున్న తమకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అదేవిధంగా స్టేజ్1, స్టేజ్2 కింద కోటాఢిపోలవద్ద కూడా బియ్యం సరుకులు దించడం తిరిగి వాటిని ఎక్కించడం వంటి వాటికోసం ప్రభుత్వం తమకు కొంతసొమ్ము చెల్లిస్తుందని అయితే ఇప్పుడు కొత్తగా స్టేజ్3 కింద కోటా, డిపోల వద్దకూడా బియ్యం సరుకులు దించాలని ప్రభుత్వం తమను కోరిందని అన్నారు. గతంలో రేషన్ డిపోల వద్ద డీలర్లు తమకు డబ్బులు చెల్లించేవారని అయితే ఇకనుంచి రేషన్ డీలర్లు సొమ్ములు చెల్లించాలని ప్రభుత్వం అమౌంట్ ఇస్తుందని, బియ్యం బస్తాలు డిపోల వద్ద కూడా దించాలని తమను ఆదేశించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము రేషన్ డిపోల వద్ద బియ్యం బస్తాలు దించుతుంటే ప్రభుత్వం తమకు డబ్బులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలే చాలీచాలని జీతాలతో బతుకుతున్న తమతో అదనంగా పనిచేయించుకుని డబ్బులు ఇవ్వకపోవడంపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం స్టేజ్3కి కూడా డబ్బులు చెల్లించాలని అప్పుడే రేషన్ డిపోలో బియ్యం దించుతామని అప్పటివరకూ బియ్యం దించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను ఈశ్వరరావు, కెగోవిందు, గుర్రే నూకరాజు, గాజుల శివకేశ్వరరావు, గట్టెం దివాణం, గట్టెం కాససులు, కొల్లుమళ్ళరమణ, శ్రీలంకఏసు, దేవవరపు వెంకటేశ్వరరావు, కెవీరగోవిందరావు, రైతు నాగేశ్వరరావు, మేడిశెట్టి భూలోక తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు రాష్టంలో ఎక్కడా ఆందోళనలు లేకపోయినా గృహనిర్భందం చేయడం విడ్డూరంగా ఉంది

## ఇదెక్కడి చోద్యం - ఆశా లీడర్ భవానీ



పాయకరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త

ఆశా వర్కర్లకు సంభందించి రాష్టంలో ఎటువంటి ఆందోళనలకు పిలుపు ఇవ్వకపోయినా పోలీసులు తమను గృహనిర్భందం చేయడం అమానుషంగా పాయకరావుపేట పిహెచ్‌సి ఆశాలీడర్ భవానీ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ ధర్నాలు నిరసనన కార్యక్రమాలు ఉంటే పోలీసులు ఆప్రదేశాలకు వెళ్ళకుండా చేయడం పట్ల అర్ధం ఉందని అయితే ఎటువంటి నిరసనన కార్యక్రమాలు లేకపోయినా ఆశాలీడర్‌నైన తమను గతరోజు ఆదివారం సాయంత్రం నుండి సోమవారం సాయంత్రం వరకూ వరకూ గృహనిర్భందం చేయడం పట్ల ఆశాలీడర్ భవానీ తమ గృహనిర్భందం పట్ల పెదవి విరిచారు. ఇది ఇలా ఉండగా ఆశాలీడర్ భవానీ గృహనిర్భందం పట్ల ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఆశాలకు సంభందించిన ఆందోళన కార్యక్రమాలు లేవంటూ అనకాపల్లి ఎస్‌పి వారి దృష్టికి కూడా చెప్పినప్పటికీ పోలీసులు లీడర్ భవానీని విడిచిపెట్టకపోవడం అన్యాయంగా తెలిపారు. ఒకవేళ ఆందోళన కార్యక్రమాలు ఉంటే వాటికి వెళ్ళకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు ఆశాలీడర్ భవానీతో లిఖితపూర్వకంగా కాగితంపై వ్రాయించుకుని గృహనిర్భందం నుంచి విడిచిపెట్టారు.

# డ్రోన్ సర్వే పట్ల గుంటపల్లిలో గ్రామసభ



పాయకరావుపేట రూరల్, మార్చి 20 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామంలో గతంలో డ్రోన్ సర్వే చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో తహశీల్దార్ జయప్రకాష్ అధ్యక్షతన సోమవారం దోన్‌సర్వేవిధి విధానాల పట్ల గ్రామసభ నిర్వహించారు. డ్రోన్‌సర్వేకు సంభందించిన పలు అంశాలను గ్రామసభలో తహశీల్దార్ జయప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసిఆర్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి, విఆర్ఓ, ఎంపీటీసి పల్యాల లచ్చబాబు, మాజీ ఎంపీటీసి పల్లిదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్డంగిలో పెట్రోల్ బంకు నిర్మాణ స్థలాన్ని అగ్నిమాపక అధికారి తనిఖీ



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామశివారున 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే నిర్మించనున్న జిసిసి పెట్రోల్ బంకు స్థలాన్ని రంపచోడవరం అగ్నిమాపక అధికారి (స్టేషన్ ఫైర్ ఆఫీసరు) పి.శ్రీనివాస్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. బంకు నిర్మాణ ప్రాంతం జనవాసాలకు 100 మీటర్లు దూరాన్ని దాటి ఉందని, హైటెన్షన్ విద్యుత్ లైన్ ఈప్రాంతం లేదని పరిశీలనలో గుర్తించామని ప్రభాతవార్తకు తెలిపారు. బంకు నిర్మించిన తరువాత ఆవరణలో 10 వేల లీటర్లు నీటిని భూగర్భ నిల్వ చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. బంకుకు మూడు పారాపీట్‌లో గోడ ఉండాలన్నారు. ప్రస్తుతం బంకు స్థల ప్రాంతం గ్రామానికి చాలా దూరంలో ఉందన్నారు. ఈ వివరాలను జిల్లా ఫైర్ ఆఫీసరుకి పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం స్టేషన్ ఫైర్ ఆఫీసరు పి.శ్రీనివాస్, జెడ్డంగి జిసిసి గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, ఫైర్‌మెన్ శంకర్రావు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందజేత



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామశివారున యం.కె.రైసుమిల్లు సమీపంలో ఆదివారం ఆవాల ఎర్రగురయ్యకు చెందిన తాటాకుయిల్లు ఆకస్మిక అగ్ని ప్రమాదంలో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. సోమవారం దూసరపాము విఆర్వో గొర్లె సూర్యాకాంతం ఆధ్వర్యంలో సర్పంచ్ చీడి శివ చేతులు మీదుగా ప్రభుత్వ సహాయంలో భాగంగా 25 కిలోలు బియ్యం, కందిపప్పు, పంచదార, పామాయిల్ ఒకొక్క కిలో వంతున ఎర్రగుర్రయ్యకు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, యంపిటిసి నల్లా సత్యనారాయణ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, జిసిసి డీలరు కంచెం రాజ్యలక్ష్మి, విఆర్వో గొర్లె సూర్యాకాంతం, సచివాలయ కన్వీనర్లు కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, రాయుడు అర్జునుడు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అన్నదానం



పాడేరు, మార్చి20, ప్రభాతవార్త

మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమోదమాంబ పాఠశాల ప్రిన్సిపాల్ నాగమణి కుమారుడు జన్మనోత్సవం సందర్భంగా పాడేరులో ఉన్న 30 మంది అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్, సభ్యులు ముకుందరావు, పాఠశాల సిబ్బంది సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలు లేక

# పైపు కల్వర్టు లేక రోడ్డు కొత్తకు గురవుతున్న వన్నాడ తారు రోడ్డు



పాడేరు, మార్చి20, ప్రభాతవార్త

భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా అరడగూడెం నుండి వన్నాడ వరకు 2.50 కిలో మీటర్లు పొడవు గల తారు రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు లేక పైపు కల్వర్టు లేక రోడ్డు కొత్త గురవుతుందని, తక్షణమే రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ తెలిపారు. రాధాకృష్ణ మాట్లాడుతూ వన్నాడా గ్రామస్తులు కాంట్రాక్టు జేఈ, డి ఈ లను తారు రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువలు చేయాలని చెప్పినా కనీసం స్పందించిన పరిస్థితి లేదు. ఎన్నో ఏళ్ల తర్వాత మా గ్రామానికి తారు రోడ్డు వచ్చిందని ఆనందం ఉన్నప్పటికీ ఒక్కరోజు వర్షానికి తార్ రోడ్డు కోతకు గురవుతుంది. సైడ్ కాలువలు ఏర్పాటు చేయకపోతే ,కోట్లాది రూపాయలు వృధా అవుతుంది. అధికారులు స్పందించి సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్ర రాజయ్య, రాజబాబు, పాంగి శ్రీను, మత్స్యరాజు, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి 20, ప్రభాతవార్త

ఏప్రిల్ మూడవ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టర్ చాంబర్ నుండి సంబంధిత అధికారులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన 63 పరీక్షా కేంద్రాలలో పరీక్షార్ధులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగు నీరు, విద్యుత్, మరుగు దొడ్ల ఏర్పాటు చూడాలని ఆదేశించారు. అందుకు సంబంధించి మండల స్థాయిలో ఎం.ఇ.ఓలు, ఆయా పాటశాలల ప్రదానోపాధ్యాయులతో సమావేశాలు జరిపి తగు సూచనలు జారీ చేయాలని, పరీక్ష కేంద్రాల సూపర్ వైజర్లకు అవసరమైన ఓరియంటేషన్ ఇవ్వాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని, డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. విద్యుత్ కోత లేకుండా చూడాలని, ముఖ్యంగా అనంతగిరి, జికె వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలలో పవర్ కట్ జరుగుతోందని, నిర్వహణ లోపాలు ఉంటె ముందుగానే సరిదిద్దాలని, పరీక్షల సమయంలో విద్యార్ధులకు అసౌకర్యం కలగకుండా చూడాలని విద్యుత్ శాఖ పర్యకేక్షక ఇంజినీర్‌ను ఆదేశించారు. 63 పరీక్షా కేంద్రాల జాబితా ప్రకారం సకాలంలో బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌టిసి డిపో మేనేజర్‌ను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగా కుండా చూడాలని, పరీక్ష పత్రాలు రవాణాలో తగు భద్రత కల్పించాలని ఎస్పీని కోరారు. అదేవిధంగా పరీక్ష అనంతరం తగు విధంగా పేపర్లు సంబంధిత కేంద్రానికి పంపించాలని పోస్టల్ శాఖ అధికారులను ఆదేశించారు. పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల పరిధిలో పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆయా ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు.

### పది పరీక్షలకు హాజరు కానున్న విద్యార్ధులు 11,522

ఏప్రిల్ మూడు నుండి 18వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లా నుండి 11,522 మంది విద్యార్ధినీ విద్యార్ధులు హాజరు కానున్నారు. అందులో వివిధ పాటశాలలో చదువుతున్న తెలుగు మీడియం 8,281 మంది, ఆంగ్ల మాధ్యమంలో 2,694 మంది రెగ్యులర్ విద్యార్ధులతో పాటు 547 మంది ప్రవేట్ విద్యార్ధులు హాజరు కానున్నారు. వీరిలో 5,374 మంది బాలురు, 6,148 మంది బాలికలు ఉన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 39, రంపచోడవరం డివిజన్ పరిధిలో 24 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ జూమ్ సమావేశంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, పాడేరు, రంపచోడవరం ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు రోణంకి గోపాలకృష్ణ, సూరజ్ గనోరే, జిల్లా విధ్యాశాఖాదికారి షేక్ సలీం బాషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ప్రజా రవాణా శాఖ డిపో మేనేజర్ ఆర్ఎస్ నాయుడు, ట్రాన్స్ కో ఎస్.ఇ, పాల్గొన్నారు.

# సిఎం జగన్‌కు వివాహ ఆహ్వానం

పాడేరు,మార్చి20, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని విజయవాడ అసెంబ్లీ ప్రాంగణం లో మర్యాద పూర్వకంగా కలిసి తమ కుటుంబ సభ్యులు వివాహ శుభకార్యానికి ఆహ్వానిస్తూ శుభలేఖను రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్ కుమార్ దంపతులు సిఎం జగన్‌కు అందజేసి ఆహ్వానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జరగనున్న వివాహానికి హాజరైన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసినట్టు ఎస్టీ కమిషన్ మెంబర్ జంపరంగి లిల్లీ, వైఎస్సార్సీపీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారికి సురేష్ కుమార్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను మాజీ డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమశాఖ మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణి సమక్షంలో కలిశారు.

# ఛీఫ్ ఇంజనీర్ శ్రీధర్ చేతులమీదుగా 1535 సిల్వర్ జూబ్లీ వేడుకలు



మోతుగూడెం, మార్చి20 ప్రభాతవార్త

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కార్మిక సంఘాలలో తమ యూనియన్‌కు ఓ ప్రత్యేకమైన గుర్తింపును తీసుకోచ్చేలా నాడు నాటిన మొక్క నేడు వట వృక్షమైయ్యింది. ఆనాడు కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకుడు యం.ఏ.వజీర్ అంటే నేటికి ఇరు రాష్ట్రాల విద్యుత్ సంస్థలలో పనిచేసే వారందరికో అతనంటే ఓ దేవుడులా అభిమానిస్తారు. 25 సంవత్సరాల క్రితం ఏ.పి పవర్ జనరేటింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఇ-1535 అనే నామకరణతో కార్మిక సంఘాన్ని ఏర్పరిచారు. స్థాపించి నేటికీ 25 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజనీరు బి.శ్రీధర్ చేతుల మీదుగా ఏ.పి వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లూరి.లక్ష్మణ్ రావు సీలేరు కాంప్లెక్స్‌ల చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ చేతులమీదుగా సి.ఇ కార్యాలయంలో కేకు కట్ చేసి డైరీని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మల్లూరి లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ నాయకునిగా నేటికి బాధ్యతలతో కొనసాగు తున్నా ఆయన సుమారు పది వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలకు జీవనోపాధి కల్పించన విధా తని వేల మందిని శాశ్వత ఉద్యోగులుగా కొనసాగేలా శ్రమపడ్డారని రెండు సార్లు శ్రమశక్తి అవార్డుతో పాటు జాతీయ ఇందిరాగాంధీ గోల్డ్ మెడల్ తీసుకోవటం జరిగిందని అన్నారు. చీఫ్ ఇంజనీర్ శ్రీధర్ మాట్లాడుతూ అంచలంచలుగా కార్మిక సంఘం కార్మికులకు అంకిత భావంతో పని చేయటమే నేడి సిల్వర్ జూబ్లీ వేడుక జరుపుకునే స్థాయికి రావటం ఘర్వించ దగిన విషయం అని అన్నారు. అలాగే సంస్థకు కార్మికులు అందరు అంకిత భావంతో పని చేసీ లాభాల బాటలో నడిచేలా అందరం పని చేద్దామని ఆయన అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.రామా రావు రీజినల్ ప్రెసిడెంట్ ఇమంది నరసింహమూర్తి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కే.కృష్ణారావు బ్రాంచ్ ప్రెసిడెంట్ సిహెచ్ చంద్రశేఖర్ బ్రాంచ్ కార్యదర్శి, రంజాన్ వల్లి బ్రాంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్, పి శ్రీను, మోహన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి, శివ, హెచ్ 43 కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



సీఫా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గ్రీన్ అంబాసిడర్స్ కలెక్టివ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ చిల్డ్రన్ లెడ్ నెట్‌వర్క్ డైరెక్టర్ డా. శశిప్రభ ఆధ్వర్యంలో స్కూల్స్‌లో విద్యార్థులకు పక్షుల దినోత్సవం, పక్షులకు నీటిని అందించడం, పక్షుల గూళ్లు పెట్టే చెట్లు పెంచాలి నీటిని వృధా చెయ్యకూడదు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

# స్పందన ఫిర్యాదుకు స్పందించిన అధికారులు



పద్మనాభం మార్చి 20 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామపంచాయతీ, ఏనుగులపాలెం గ్రామంలో మురుగు కాలువల సమస్యలపై పద్మనాభం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, పాండ్రంగి గ్రామ పంచాయతీ 1వ వార్డు సభ్యులు మహంతి అప్పల రమణ (శ్రీనివాస రావు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన అధికారుల ను నేరుగా గ్రామంలోకి వెళ్లి ప్రజలు ఎదురుకుంటున్న మురుగు కాలువల సమస్యలును ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాలను పరిశీలించారు. అక్కడ నివసిస్తున్న నిర్వాసితులు త్వరగా కాలువలు నిర్మాణం చేపట్టాలని లేనియెడల ప్రజల అనారోగ్యాలకు గురై ఆర్థికంగా నష్టపోతున్నారని డయేరియా కరోనా వంటి వ్యాధులు వచిస్తాయని వెనువెంటనే కాలువ నిర్మాణాలు చేపట్టాలని అధికారులను వేడుకున్నారు. అధికార్లు ఈ సమస్యపై నివేదికలను తయారుచేసి పై అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఈ సమస్యపై తగు పరిష్కారం కొరకు ఏఈ, పంచాయతీ కార్యదర్శి కే. రామకృష్ణ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సౌమ్య, వెల్ఫర్ అసిస్టెంట్ నాయుడు (రాజు) గ్రామ వాలంటీర్ వి శివాజీ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# త్రైత్ర సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

పద్మనాభం మార్చి 20 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పద్మనాభం జడ్పిటిసి ఎస్ గిరి బాబు చేతుల మీదుగా పద్మనాభంలో సోమవారం త్రైత్రసిద్ధ ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉగాది పండుగను పూర్వం ఎలా జరుపుకునే వారు ఉగాది విశిష్టతలను ఈ సందర్భంగా త్రైత్ర సిద్ధాంతకర్తలు తెలిపారు. ఉగాది అంటే యుగానికి ఆది అని దేవుని చేత ఆదివారం సృష్టి ఏర్పడిందని కాబట్టి మొట్టమొదటి పండుగ ఉగాదిని తెలిపారు. త్రైత్ర సిద్ధాంత అధ్యక్షుడు కె త్రినాధ రావు మాట్లాడుతూ యోగీశ్వరులు స్వామి వారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు తెలుగు నెలల విశిష్టత త్రైత్ర సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతోపాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలను ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచారని స్వామివారి ఈ విధంగా రచించడం జరిగిందని అన్నారు. అనంతరం తదితర సిద్ధాంత ఉగాది క్యాలెండర్లను పలువరకి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు సభ్యులు కే త్రినాధరావు ఎస్ శ్రీనివాస్ బి పైడ్ అన్న మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

# సాయిప్రియరాగ ప్రభ దశమ వార్షికోత్సవం

## పలువురికి ఉగాది పురస్కారాలు

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన సాంస్కృతిక సంస్థ సాయి 'ప్రియరాగప్రభ దశమ వార్షికోత్స వాన్ని ఉగాది రోజున ఈనెల 22న సాయంత్రం 5 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో పాడనా తెలుగుపాట పేరిట ఘనంగా నిర్వహిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు గిరిజాశంకర్‌పాత్రో, కార్యదర్శి సూర్యప్రభ తెలిపారు. ఈ సందర్భంగా ఆధ్యాతి ృకరంగం నుంచి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.ఉరాజశేఖర్‌కు కళారంగం నుండి చెన్నా తిరుమలరావు, సిహెచ్‌వి సత్యనారాయణ, ఎస్.జగదాంబ, యు.ఉమా ప్రియలకు శుభకృత్‌నామ సంవత్స ర ఉగాది పురస్కారాలను అందచేయడం జరుగుతుందని తెలిపారు. అతిధులుగా సెంచూరియన్ విశ్వఇద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎస్ఎన్ రాజు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు హాజరవుతున్నారు.నగరానికి చెందిన పలువరు గాయనీ, గాయకులు పాల్గొని తెలుగు చలనచిత్రాలలోని సినీగీతాలను ఆలపిస్తారు. కళాసంస్థల అధినేతలు కళాభిమానులు యావన్మంది పాల్గొనిపై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అధ్యక్షులు గిరిజాశంకర్‌పాత్రో కార్యదర్శి సూర్యప్రభ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి ఎంపిక పట్ల విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

పాయకరావుపేట, మార్చి 20 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో జరిగిన ఇఎండిపి కార్యక్రమంలో పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన డ్రైవింగ్ అలర్టింగ్ సిస్టమ్‌ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసారు. ఎఎంఎఎల్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో 403 ప్రాజెక్టులో 10 జిల్లాస్థాయికి ఆపదిలో 2 రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం పట్ల విద్యార్ధులు దుర్గాప్రసాద్, దుర్గాస్వామిలను పాఠశాల చైర్మన్ ప్రసాద్, హెచ్‌ఎం నరేష్, సిబ్బంది అభినందించారు.

# రాజవొమ్మంగిలో రన్‌ఫర్ జీసస్ కోఆర్డినేటర్ల సమావేశం



రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో సోమ వారం వధువు సంఘంనచర్చి నందు స్థానిక పాస్టర్ రూబేను అద్యక్షతన రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ ఆరోగ్యరాజ్ మాట్లాడుతూ గత 12 సం.లుగా ఆరాధన చానల్ ద్వారా నిర్వహించబడుతున్న రన్ ఫర్ జీసస్ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించడానికి కోఆర్డినేటర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చేనెల 8 తేదీన గుడ్ ఫ్రైడే ఈస్టర్‌కు మద్యలో వచ్చే శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రైస్తవులను ఐక్యపర్చుట, నాయకత్వం బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. అల్లూరి జిల్లా అంతా కోఆర్డినేటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం బాబూరావు, జి.సామ్సన్, ఎస్.దానియేలు, జకరయ్య, ఎం.జాన్., ఎం.ఆంటోనిరాజ్, బి.దైవానందం, సి.హెచ్.సూర్యప్రకాశరావు, కె.సామ్యూల్‌రాజు, టైటస్ జకరియా, ఎం.ఇజ్రాయేల్, డి.ఇమ్మానియేల్, కె.భూషణం, రాజవొమ్మంగి, కొయ్యూరు, కెడిపేట, గొలుగొండ మండలాల నుండి పాస్టర్స్, లీడర్స్ పాల్గొన్నారు. పాస్టర్ రూబేన్ ఆద్వర్యంలో విందు ఏర్పాటు చేశారు.

# దివీస్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో వైద్య శిబిరం

భీమునిపట్నం, మార్చి 20 ప్రభాతవార్త

చిప్పాడ దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ ఏటా విద్యార్థులకు నిర్వహించే వార్షిక ఆరోగ్య శిబిరం సోమవారం గుడివాడ పంచాయితీలోని ప్రభుత్వం పాఠశాలల్లోని 92 మంది విద్యార్థులకు నిర్వహించారు. పొలిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.తిరుపతి స్వామి, పంచాయితీ సర పంచ్ చిల్లజమున సమక్షంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను దివీస్‌చే ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డా.తిరుపతి స్వామి ప్రస్తుతం దేశంలో ప్రబలుతున్న హెచ్3ఎన్2 ఇన్ఫ్లూయెంజా వ్యాధి యొక్క లక్షణాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలిపారు. వ్యాధి సమయంలో చేయకూడని పనులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిపల్లి ఆసుపత్రి సిబ్బంది ఎ.గాయత్రి, సూర్యకుమారి, కె.రవికుమార్, దివీస్ అధికారి నాగరాజు, కె.నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంతి, రవి, లావణ్య, జనార్ధన్‌రావు పాల్గొన్నారు.




# కృష్ణా జలాల కేటాయింపులకు లోబడే... అప్పర్ భద్రతకు జాతీయ ప్రాజెక్ట్ హోదా

5వ పేజీ తరువాయి

జరిగిన పవర్డ్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కృష్ణా ట్రెబ్యునల్-1 అవార్డులో కర్నాటకకు చేసిన నదీ జలాల కేటాయింపులకు లోబడే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తున్నట్లు కేంద్ర జల సంఘం పునరుద్ఘాటించిందని జలశక్తి శాఖ సహాయ మంత్రి వివరించారు.

### 2024 జూన్‌కల్లా కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్

కాకినాడ, వైజాగ్, శ్రీకాకుళం సహజవాయువు పైప్‌లైన్ నిర్మాణం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తవుతుందని పెట్రోలియం శాఖ సహాయమంత్రి రామేశ్వర్‌తెలీ తెలిపారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ పైప్‌లైన్ నిర్మాణం 2022 జూన్30 నాటికి పూర్తి కావాల్సి ఉంది. దీని నిర్మాణ భాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ విజ్ఞప్తి మేరకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డునిర్మాణం గడువును 2024 జూన్30 వరకు పొడిగించినట్టు వెల్లడించారు. కాకినాడ, విశాఖపట్నం వరకు 2022 జూన్ 30 నాటికి విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వరకు గ్యాస్‌పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేయాలని గడువు విధించిందని మంత్రి తెలిపారు. కోవిడ్ మహమ్మారి ప్రభావం, వర్షాకాలం కారణంగా పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో ఎదురైన ఇబ్బందులు, నిధుల విడుదలలో జరిగిన జాప్యంకారణంగా నిర్మాణ గడువును పొడిగించాలని ఎపి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషనన్ చేసిన విజ్ఞప్తి మేరకు పెట్రోలియం బోర్డు 2024 జూన్ 30 వరకు పొడిగించినట్టు మంత్రి తెలిపారు

# జి 20 సదస్సు నేపథ్యంలో సమావేశం

5వ పేజీ తరువాయి

టూరిజం హెల్త్ డిపార్ట్మెంట్ ఎయిర్పోర్ట్ ఆథారిటీ సి.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఐ.బి ఫైర్ డిపార్ట్మెంట్, ఎయిర్ పోర్టు ఇమ్మిగ్రేషన్ ప్రముఖ హోటళ్ల భద్రతా అధికారులు, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచగ్రామాల భూసమస్యపై వినతిపత్రం

5వ పేజీ తరువాయి

అదీప్‌రాజ్ వైఎస్ఆర్సిపి నాయకులు లంక సత్తిబాబు, రామరాజు ఎన్.అప్పారావు తోమురోతు రాము, సిరిపురపు. కృష్ణ, సాడి మధురెడ్డి, కంచుబోయిన సింహాద్రి, అక్కిరెడ్డి శ్రీను బొట్ట శ్రీనివాస్ తదితరలు దేవాదాయ మంత్రిని కమిటీని కలిశారు.

# అనకాపల్లి నియోజకవర్గం నేతలను అభినందించిన అచ్చెన్నాయుడు

5వ పేజీ తరువాయి

నియోజకవర్గం నేతలను ప్రత్యేకంగా అభినందించారు. మంగళిగిరి టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలను ప్రత్యకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం నాయకులు మాజీ శాషనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర జిల్లా క్యాదర్శి పోలారపు త్రినాధ్, పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం స్టాఫ్ ముంచేశారా?

5వ పేజీ తరువాయి

ఉద్యోగాలు భర్తీచేసి డిఎస్సీ పూర్తిగా లేకపోవడం,గ్రూప్స్‌లో పోస్టులు అరకొరవంటివి భర్తీచేయడం వంటివి రాష్ట్రప్రభుత్వంపై వ్యతిరేకతనుపెంచాయని చెప్పొచ్చు. అందుకే పట్టభద్రుల నియోజకవర్గాల్లో వైసిపి బోల్తాపడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

5వ పేజీ తరువాయి

పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకు స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిస్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు, 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు, ముమ్వల పోలరావు సీనియర్ నాయకులు కిరణ్‌రాజు, నీలి రవి హరిపట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ బ్రాండ్ విలువ మెరుగుపడుతుంది

5వ పేజీ తరువాయి

కార్యక్రమాన్ని నిర్వహించింది. వర్క్‌షాప్ యొక్క లక్ష్యం జీ 20, క్రాస్ కల్చరల్ హ్యాండ్లింగ్‌లోని వివిధ అంశాలపై ముఖ్యంగా విశాఖపట్నంలో జరగబోయే జీ 20 సమ్మిట్‌లో కీలకమైన వాటాదారులకు అవగాహన కల్పించడం జీ 20 సమ్మిట్ పరిచయం జీ 20 సమ్మిట్ యొక్క ప్రాముఖ్యత, భారతదేశానికి పర్యాటకం, ప్రాథమిక మర్యాదలు, మర్యాదలు, జీ 20 దేశాలకు ప్రత్యేకమైన క్రాస్ కల్చరల్ హ్యాండ్లింగ్, వ్యక్తిగత వస్త్రధారణ శుభ్రత పరిశుభ్రత వంటి అనేక అంశాలను ఈ శిక్షణలో పొందుపరిచారు. బేసిక్ లైఫ్ సపోర్ట్ టెక్నిక్స్, సెక్యూరిటీ బ్రీఫింగ్. హైదరాబాద్‌లోని ఐహెచ్ఎం రిసోర్స్ పర్స న్‌లు సెషన్స్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖపట్నం పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ప్రసంగించారు. విశాఖపట్నం కోసం జీ 20 సమ్మిట్ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. విశాఖ బ్రాండ్ విలువను ఎలా మెరగుపరుస్తుంది, దానిని దేశంలో ఎమ్ఐసీగాఈ హబ్‌గా ఎలా ఉంచుతుంది.సమ్మిట్ కోసం లైన్ డిపార్ట్‌మెంట్ మధ్య సమన్వయం యొక్క ప్రాముక్‌యతను దానిని విజయవంతం చేయడానికి పోలీసుల కంటే ఎక్కవ పోలీసింగ్ అవసరమని ఆయన అన్నారు. జీ 20 సెక్రటేరియల్ జాయింట్ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ భావన సక్సేనా వర్చువల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జీ 20 శిఖరాగ్ర సమేశాలు భారతదేశానికి వాటి ప్రాముఖ్యతతో సహా జీ 20 యొక్క వివిధ అంశాలపై వివరణాత్మక ప్రదర్శన అందించారు. సమ్మిట్ నిర్వహణ ఈ 20 సమావేశాల వర్క్‌ఫ్లో, డెలిగేట్‌లకు పాస్‌లు, వేదిక యొక్క జోనింగ్ ఆహ్వానించబడిన ప్రతినిధులు భద్రత మొదలైన వాటి కోసం ఆమె వివిధ భద్రతా బ్రీపింగ్‌లను కూడా హైలైట్ చేసి చెప్పారు. ఈ కార్యక్రమం దేశీయ, విదేశీ ప్రతినిధులతో ముఖ్యంగా జీ 20 సమ్మిట్ ప్రతినిధులతో సహృదయ పరస్పర చర్యను సులభతరం చేయడం, ప్రారంభించడం, అవసరమైన క్రాస్ కల్చరల్ అంశాలు ఆకస్మిక నిర్వహణ, ప్రోటోకాల్ హ్యాండ్లింగ్ పోస్ట్‌కోవిడ్ 19 ప్రోట్‌కాల్‌లు మొదలైన వాటిని అర్థం చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. జీ 20 సమ్మిట్ యొక్క ప్రాముఖ్యతను అభినందించడానికి, అతిధ్య ప్రవర్తనను ప్రదర్శించడానికి చివరికి సానుకూల హోస్ట్ అతిథి సంబంధాలు, గమ్యం చిత్రంకి దోహదపడటానికి ఈ శిక్షణ అధికారలకు సహాయపడింది. ఇండియా టూరిజం అసిస్టెంట్ డైరక్టర్ శంకర్ రెడ్డి ప్రారంభోపన్యాసంతో కార్యక్రమం ప్రారంభమైనది. ఏపీ టూరిజం, రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్‌తో సహా 220 మందికి పైగా పాల్గొన్నారు. ఏపి హోటల్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎవి పవన్ కార్తీక్, ఎయిర్‌పోర్ట్ హ్యాండ్లింగ్ స్టాఫ్, సిఐఎస్ఎఫ్, పోలీసు శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది టూరిజం వాటాదారులు, విశాఖపట్నం కార్పొరేషన్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ పర్యాటక శాఖ అధికారలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు

# 30 సీసాల మద్యంతో దొరికిన ఒకరి అరెస్ట్

మాకవరపాలెం మార్చి 20 ప్రభాతవార్త

అక్రమంగా మద్యం అమ్ముతున్న గేదె శ్రీనివాసరావు అనే వ్యక్తిని అరస్టుచేసి కేసునమోదు చేసినట్లు ఎస్సై పి.రామకృష్ణ తెలిపారు. ఈమేరకు సోమవారం అయన స్థానిక విలేకరులకు అందించిన వివరాలు ప్రకారం మండలంలోని బూరుగుపాలెం గ్రామానికి చెందిన గేదె శ్రీనావాసరావు అనే వ్యక్తి వద్ద అక్రమంగా 30 మద్యం సీసాలు దొరికినట్లు తెలిపారు. దీంతో అతనిని అదుపులో తీసుకొని కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇళ్ళస్థలాలు ఇప్పించాలంటూ కలెక్టర్‌ను కలిసిన బి.బి.పాలెం గ్రామస్తులు



మాకవరపాలెం మార్చి 20 ప్రభాతవార్త

అర్హులైన మాకు ఇంటి స్థలాలు ఇప్పించాలంటూ జిల్లా కలెక్టర్‌కు బి.బి.పాలెం గ్రామస్తులు ధరఖాస్తులు అందజేసారు. సోమవారం మండలంలోని బీమబోయిన పాలెం గ్రామానికి చెందిన 60మంది మహిళలు సర్పంచ్ రుత్తల నందకిషోర్ పాత్రో అధ్వర్యంలో అనకాపల్లి కలెక్టర్‌ను కలిసి వినతులు అందజేసారు. మాకవరపాలెం మండలం బి.బి.పాలెం గ్రామానికి చెందిన ప్రజలు మతకు ఇళ్ళస్థలాలు లేక ఒకే ఇంటిలో ఎక్కువ మంది ఉమ్మడిగా ఉండవలసి వస్తుందని అందువలన చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నందకిషోర్ మాట్లాడుతూ తమ గ్రామంలో సుమారు వంద మంది అర్హులైన లబ్ధిదారలుకు ఇంటి స్థలం కోస ం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.స్థానికంగా స్థలాలు నిమిత్తం ధరఖాస్తులు చేసుకున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో మత గోడును సోమవారం జరిగే స్పందనలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి జాయిట్ కలెక్టర్ కల్పనాకుమారిలకు ధరఖాస్తులు అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్ వారు స్పందించి మాగ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేస్తారని అయన అశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో బి.బి.పాలెం గ్రామానికి చెందిన మహిళలు గ్రామస్తులు 60మంది పాల్గొని తన వినతులు అందజేశారు. లబ్ధిదారులతో అదే గ్రామానికి చెందిన మణిబాబు తదితర యువకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




యలమంచిలి, మార్చి 20 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పర్యావరణాన్ని పరిరక్షించే నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థుల చేత పాఠశాల ప్రాంగణంలో తమ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా పాఠశాలలో ఒక మొక్క నాటి (ఒక మొక్కకి ప్రాణం) ప్రాణం పోయాలని ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్య రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేనాపతి సంధ్యారాము మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన స్కూల్ ప్రధానోపాధ్యాయులు నేతి సత్యనారాయణ, స్కూల్ చైర్మన్ మొల్లేటి ప్రసాద్ అభినందించారు. మొక్కల వల్ల ప్రకృతి నిర్మలైన ఆక్సిజన్ లభిస్తుందని తెలి పారు. పిల్లలు ప్రతి ఒక్కరూ తమ జన్మదినోత్సవం రోజున ఒక మొక్కను నాటాలని దానిని ఈ స్కూలులో చదువుకున్నంత కాలం ఆ మొక్కను పెరిగేలా బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సీపి నాయకులు గ్రామ అధ్యక్షులు కరణం రవి, వైఎస్ఆర్సీపి నాయకులు వేపం బంగారు బాబు, యర్రంశెట్టి రమణ, హైస్కూల్ చైర్మన్ డి.రమణ, స్కూల్ ఉపాధ్యాయులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

యలమంచిలి, మార్చి 20 ప్రభాతవార్త



యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది అనటానికి ఆసుపత్రిలో ఈ నేమ్ బోర్డు ఉదాహరణగా చెప్పవచ్చన్న ఆరోపణలు న్నాయి. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్యుల నేమ్ బోర్డులో ఉన్న వైద్యుల పేర్లు బదిలీ అయిపోయి ఎక్కడ ఉంటున్నారు సరే మార్పు చేయకపోవడం విశేషంగా కనిపిస్తోందన్న ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది ఎంతమంది పనిచేస్తున్నారు వారి పూర్తి వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేస్తుంటారని గత మూడు సంవత్సరాల నుండి బోర్డు మారక పోగా అదే నేమ్ బోర్డు కొనసాగుతుందని బయట వారు ఎవరైనా ఆసుపత్రికి వచ్చినదో ఆ నేమ్ బోర్డులో ఏ వైద్యాధికారి ఉంటారో తెలుసుకునే వీలుంటుంది కానీ ఇక్కడ అలా లేదు ఇక్కడ కిందిస్థాయి ఉద్యోగులే ఆజమాషి ఎక్కువగా చలాయిస్తున్నారని డాక్టర్ని సంప్రదించాలంటే కింది స్థాయి ఉద్యోగస్తుల్ని నేరుగా సంప్రదిస్తే డాక్టర్తో నేరుగా సంప్రదించవచ్చు అదే డాక్టర్ దగ్గరికి వెళ్లాలంటే ముందుగా ఓపిజి ఓపి చీటీ రాయించుకుని వెళ్ళవలసి వస్తుందని క్రింది స్థాయి ఉద్యోగుల దగ్గర నుండి డాక్టర్ని సంప్ర దించడానికి చీటీతో అవసరం లేకుండా వెళ్లవచ్చని విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎవరికైనా గెజి టెడ్ సంతకం కావాల్సి వస్తే కిందిస్థాయి ఉద్యోగులతో సంప్రదించాలి లేకపోతే ఆ సంతకం పెట్టడానికి డాక్టర్ దగ్గరికి వెళ్లి అవకాశం ఉండదని ప్రధానంగా యలమంచిలిలో ఈ తరహా దందా ఎక్కువగా నడు స్తుందని కనీసం డాక్టర్ గెజిటెడ్ సంతకం ఎవరి అఫిషియన్ మీద పెడుతున్నారని కనీసం తెలియకుండా పోతుందని ఇక వైద్య దగ్గరికి వస్తే ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నప్పటికీ వీరు చిన్న చిన్న వాటికలు మాత్రమే రక్తపరీక్షలు నిర్వహిస్తున్నారని మిగతావి బయట ప్రైవేట్ క్లినిక్లకు పంపి స్తున్నారని వారు దొరికినంత దండుకుంటున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రోగుల దగ్గర నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని స్వయంగా డాక్టర్లే బయట క్లినిక్ తాలూకా ల్యాబ్ చీటీల మీద రాసి ఇస్తున్నారని ఫలానా దగ్గరికి వెళ్లి మీరు ల్యాబ్ టెస్ట్ పరీక్షలు చేయించుకోమని చెబుతు న్నారని మరి ప్రభుత్వ ఆసుపత్రిలో కోట్లు రూపాయలు వెచ్చించి ల్యాబ్లు డాక్టర్లను ఏర్పాటు చేస్తున్నారు కానీ టేబుల్ నుంచి గాని డాక్టర్ నుంచి గాని సరియైన స్పందన లేకపోవడంతోటి బయట వ్యక్తులు దండ ఎక్కువగా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి.

## రక్త హీనత పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


పాడేరు, మార్చి20,ప్రభాతవార్త



జిల్లాలో రక్తహీనత పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించి న ఎస్.బి.సి.సి. (సోషల్ బిహేవియర్ ఛేంజ్ కమ్యుని కేషన్) చైర్మన్, కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక ప్రవర్తనలో మార్పు తీసు కురావాలని, తద్వారా రక్త హీనతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లాలో అనీమియా పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం, దానివల్ల కలిగే నష్టాలు వారికి తెలియటం లేదని, వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పిల్లలలో 70 నుండి 80 శాతం రక్త హీనతతో బాధ పడుతున్నా రని, దానిని నివారించి ఆరోగ్యకరమైన సమాజంగా తీర్చిదిద్దటానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపుని చ్చారు. ఐసిడి ఎస్, వెలుగు, విద్య, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమ శాఖల వారి వారి సమావేశాలలో రక్తహీనతకు సంబంధించిన బాల్య వివాహాలు, పారిశుద్య నిర్వహణ, చేతుల పరిశుభ్రత, విద్య, పౌష్టికా హారం, తదితర అంశాలపై చర్చించాలన్నారు. ఆదివాసిధర్మ పాఠశాలలలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలన్నారు. ఈ అంశాలపై చర్చించటమే కాకుండా క్రింది స్థాయి సిబ్బంది ద్వారా వారి వారి సమా వేశాలలో విస్తృతం గా చర్చించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి నెలలో రెండు, మూడు మండలాలలో కార్యక్ర మాలు చేపట్టి అవగాహన కల్పించటం ద్వారా మార్పు సాధ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశాలు పక్కాగా నిర్వహించాలని, ముందస్తు షెడ్యూల్ పంపి, షెడ్యూల్ ప్రకారం నిర్వ హించాలని, అందుకు సంబంధించిన ఫోటోలు కూడా, వీడియో క్లిప్పింగులు సమర్పించాలని ఆదేశిం చారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి అన్ని మండలాలు పూర్తిగా కవర్ చేయాలని ఆదేశించారు. ఆదివాసులు జిల్లాలో సుస్థిర అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలు సాధించటానికి కృషి చేయాలని, తద్వారా జిల్లాను సుస్థిర అభివృద్ధిలో ముందు భాగాన నిలబెట్టాలని కోరారు. అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సామాజిక మార్పు సాధించవచ్చన్నారు. విద్యాశాఖకు సంబంధించి డ్రాప్ ఔట్స్ లేకుండా చూడటం,పాఠశాలలలో శతశాతం మౌళిక సదుపాయాల కల్పన, బాలికల టాయిలెట్ల నిర్వహణ, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 10 నుండి 19సం.ల యుక్త వయసు బాలికలపై ప్రత్యేక దృష్టి సారించి రక్తహీనతకు గురి కాకుండా చర్య లు, రక్త హీనతతో ఉన్న గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ఐసిడిఎస్కు సంబంధించి ఎదుగుదల లోపంతో ఉన్న పిల్లలు, తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. శిక్షణ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, సభ్యులైన గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు, ఇ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డా.జమాల్ బాషా, జిల్లా విద్యాశాఖాధికారి, షేక్ సలీంబాషా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్. సూర్యలక్ష్మి, ఎల్ డిఎం రవి తేజ, సిపిఒ ఎస్ఎస్ఆర్ పట్నాయక్, ఎస్.బి.సి.సి. కోఆర్డినేటర్ ఎం.రమేష్ నాయుడు, పరిమళ ఫౌండేషన్,స్నైల్, గిరిజన చైతన్య వెల్ఫేర్ సొసైటీ, ట్రైబల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ, సంజీవని మొదలగు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు మాజీ మంత్రి కిడారి అభినందన

పాడేరు/అరకులోయ, మార్చి20, ప్రభాతవార్త



అమరావతి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యా లయంలో నారా చంద్రబాబు నాయుడుతో ఉత్త రాంధ్ర నియోజకవర్గ ఇన్‌చార్జులతో సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంత రం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజ యం సాధించిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంతక అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి కిడారి శ్రావణ కుమార్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో చోడవరం విద్యార్థులు విజయ దుందుభి

చోడవరం మార్చి 20 ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ నెల 19న పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారని యోగా గురువు పుల్లేటి సతీష్ సోమవారం మీడియాకు తెలిపారు. రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో వివిధ విభాగాల్లో పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు కొట్టాపు హరి కిరణ్, గొంతిన లయ వర్ధన్, పందిరి వెన్నెలశ్రీ, వేచలపు హరి దుర్గ, గోకడ హేమంత్ శ్రీనులు మొదటి స్థానం సాధించగా, పొట్నూరు పవన్ కుమార్, పుల్లేటి క్రాంతి సాగర్, పెద్దపల్లి సాయి సుధీర్ లు ద్వితీయ స్థానంలో నిలిచి విజయం సాధించారని తెలియజేశారు. విజేతలను యోగా గురువులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి బీమా అందజేత

మాడుగుల మార్చి 20 ప్రభాతవార్త



ఇటీవల హఠాన్మరణం పొందిన మాడుగుల గ్రామానికి చెందిన జెసిబి ఓనర్ గండి నాగు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద సోమ వారం పదివేల రూపాయలను మృతి ని భార్యకు అందజేశారు. మిగిలిన రూ.90వేలు నామిని బ్యాంకు ఖాతా లో జమవుతుందని తెలిపారు. సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వి.రామధర్మజ, గ్రామ సర్పంచి ఎడ్ల కళావతి, ఎంపీటీసీ పొలిమేర విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేకు అత్యధిక ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు మార్చి 20,ప్రభాతవార్త



రెవెన్యూ అధికారులు భూముల రీ సర్వేకు అత్య ధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో చేపట్టిన భూముల రీసర్వే, పివిటిజి ఓటర్ల నమోదుపై సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఐటిడిఏ పిఓలు, సబ్ కలెక్టర్లు, 22 మండలాల తాహాశీల్దారులు, సర్వేయర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 65 గ్రామాలకు ఫారం 13 నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించామని చెప్పారు. ముసాయిదా భూముల రిజిష్టరు తయారీపై తహాశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. 485 గ్రామాల్లో సర్వే పూర్తి చేశారని 216 గ్రామాలలో వెక్టరైజేషన్ పూర్తయ్యిందని, సర్వేయర్ల డేటా ఎంట్రీ ప్రారంభించాలని స్పష్టం చేశారు. సర్వేలో లోపాల లేకుండా తగిన నాణ్యతలు పాటించాలని చెప్పారు. నోడల్ అధికారులు రీ సర్వేపై సమీక్షలు నిర్వహించాలని, సర్వే, డిఎల్ఆర్, వెక్టరైజేషన్ వేగంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాలకు కేటా యించిన రోవర్లు ఎక్కడా ఖాళీ ఉండకుండా క్షేత్ర స్థాయిలో సర్వే ప్రక్రియలో ఉండాలన్నారు. రోవర్లను సక్రమంగా వినియోగించి ప్రతి రోజు వంద సర్వే పాయింట్లు సేకరించాలని చెప్పారు. విఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు బృందాలుగా సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. సర్వే పూర్తి చేసిన చోట సర్వే నంబర్లు, ఎల్పి ఎం నెంబర్లు సక్రమంగా నమోదు చేయాలన్నారు.

### పక్కాగా పివిటిజి ఓటర్ల నమోదు..

పివిటిజి ఓటర్ల నమోదు ప్రక్రియ పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈనెలాఖరు నాటికి పివిటిజి నమోదు పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ మండలానికి రెండు వేల ఫారం-6, వెయ్యి ఫారం-7 పత్రాలు సరఫరా చేస్తామని పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లు ఇంటికి ఫారం-6లు సేకరించాలన్నారు. 2019 నుండి మృతి చెందిన ఓటర్ల వివరాలను ఎంపిడిఓ లనుండి సేకరించి ఆయా కుటుంబాల ఇళ్లకు వెళ్లి ఫారం 7 సేకరించాలన్నారు. ఓటర్ల జాబితా నుండి మృతి చెందిన వారిన తొలగించాలని చెప్పారు. మ్యూటేషన్లను వేగంగా పూర్తి చేయాలన్నారు. డి.ఫారం పట్టాలు పంపిణీకి సర్వం సిద్ధం చేయాలన్నారు. పౌర సేవల్లో జాప్యం చేయకూడదన్నారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ, డిఆర్ఓ అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, 22 మండలాల తహాశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఉద్యమిస్తున్న అంగన్వాడీలపై నిర్బంధం తగదు..

పాడేరు,మార్చి20,ప్రభాతవార్త



సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లకై ఛలో విజయవాడ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను వెళ్లకుండా పోలీసులు చేత అరెస్టు చేసి నిర్బం ధించడం తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభు త్వం అంగన్వాడీ పట్ల అమానుషంగా ప్రవర్తించినందుకు నిరసనగా అల్లూరు జిల్లా పాడేరు కేంద్రంలో ప్రదర్శన చేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో కార్యక్రమంలో మాట్లాడుతూ గత కొంతకాలంగా సమస్యలు పరిష్కరించాలని ఆందోళన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా చర్చించాలని అందుకు విజయవాడలో ధర్నాకి వెళ్లేందుకు ప్రయత్నం చేశా రని ఇదేదో పెద్ద నేరంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి ఎక్కడికక్కడ సిఐటియు నాయకులను అంగన్వాడీ లీడర్లను హౌస్ అరెస్టు చేసి నిర్బంధించిందని ఆయన తెలిపారు. ఉద్యమాల్ని ఉక్కుపాదంతో ఆపితే గత ప్రభుత్వాలు గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వా డీలు న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చర్చించి న్యాయం చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని వ్యతిరేకంగా అల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అభ్యర్థన నిరసన జరిగాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ అంబికా, చిన్నారి, దేవి, ఇంద్ర, సత్యవతి సీఐటీయూ నాయకులు ఎల్.సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల ఫలసాయం ఆదాయం పెంచడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి20, ప్రభాతవార్త



కాఫీ రైతుల ఫల సాయం, ఆదాయం పెంచడమే లక్ష్యంగా సేవలందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కాఫీ బోర్డు ఆధ్వర్యంలో కాఫీ లైజాన్ వర్కర్లకు కాఫీ యాజమాన్య పద్ధతులపై కలెక్టర్ కార్యా లయపు సమావేశ మందిరంలో సోమవారం కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ జయంతి ఘోష్ అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. రైతు ఆదాయం ఉత్పత్తులు పెరగా లన్నారు. కాఫీలో మెరుగైన సస్యరక్షణ, పొదలు తొలగింపు, పురుగుల నివారణ పనులపై రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. ఏజెన్సీలో కాఫీ అభివృద్ధికి ఐటిడిఏ, కాఫీ బోర్డు, స్పైసెస్ బోర్డులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్వి నగర్ ఆర్సి ఆర్ఎస్డిడి డా.అటిఖర్ రెహ్మాన్ బోరా, సబ్జెక్టు స్పెషలిస్టు డి.సునీల్ బాబు మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కాఫీ సాగులో మెళకువలు, సస్యరక్షణ, కాండం తొలుచు పురుగుల నివారణపై అవగాహ కల్పించారు. పురు గు ఆశించిన మొక్కల నుండి దిగుబడి తగ్గుతుందన్నారు. తెల్లపురుగు ఆశించిన మొక్కలను గుర్తించి కాఫీ మొక్కలను తొలగించాలని, వెలుతురు ఎక్కువగా ఉన్న తోటల్లో కాండం తొలుచు పురుగులు ప్రవేశిస్తాయని అన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ఎస్ఎల్ఓ విష్ణు, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్రావు, పిహెచ్ఓ ఎన్.అశోక్, కాఫీ ఎక్స్ టెన్షన్ ఇన్స్పెక్టర్ ఇ.రమేష్, స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డు ఆఫీసర్ కళ్యాణి, కాఫీ ఉద్యాన అధికారులు, లైజన్ వర్కర్లు పాల్గొన్నారు.

## మాలిపుట్ బ్రిడ్జి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ వినతి

పాడేరు, మార్చి20, ప్రభాతవార్త



ముంచంగిపుట్ మండలం దారెల పంచాయితీ మాలి పూర్ గ్రామంలో శిధిల వ్యవస్థలో ఉన్న బ్రిడ్జిని వెంటనే నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే గిరిజన మాలీలు అనేకమంది ఉన్నారని వాళ్లు కూరగాయలు పండిస్తున్నారని పండించిన కూరగాయలకు పచ్చళ్లు తయారు చేసే విధంగా గిరిజన ప్రాంతంలో జిలుగుకల్లు దొరుకుతుందని జీలుగు కల్లుతో బెల్లం తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను సర్పంచ్ పాండురంగస్వామి కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ పంచాయితీ సమస్యలపై దపదపాలుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తున్నారని అయితే మాలిపోటు బ్రిడ్జి శిథిలమై ఉందని దానివల్ల దారెలా పెదగూడ పంచాయితీలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరగా వెనువెంటనే సంబంధిత అధికారులను ఫోన్ చేసి వెంటనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కోరారని సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని సర్పంచ్ పాండురంగ స్వామి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లో లైకోన్ మండి కిషోర్ నారంజి ప్రసాద్ ఉన్నారు.



## కొలువుతీరిన నూకాలమ్మ నేడు జాతర

మాడుగుల మార్చి 20 ప్రభాతవార్త

మాడుగుల వేంచేసి ఉన్న శ్రీ దుర్గాల అమ్మవారి జాతర పురస్కరించుకొని సోమ వారం ఆలయ ప్రాంగణంలో కొలువు ఏర్పాటు చేశారు. పలువు భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మంగళ వారం కొత్త అమావాస్య పరిష్కరించుకొని అమ్మవారి జాతర నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి భక్తులు అమ్మవారి దర్శిం చుకుని మొక్కులు తీర్చుకుంటారని నిర్వాహకులు తెలిపారు. కాబట్టి జాతరను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

## మాడుగుల్లో దంత సంరక్షణ దినోత్సవం


మాడుగుల మార్చి 20 ప్రభాతవార్త



ప్రపంచ దంత సంరక్షణ దినోత్స వం పురస్కరించుకొని సోమవారం మాడుగుల బస్టాండ్ ఆవరణలో మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వరల్డ్ హెల్త్ డే పురస్కరించుకుని ఆస్పత్రి దంత వైద్య అధికారిని డా.ఎస్.సునీత ప్రజలకు పలు వివరాలు అందిస్తూ దంత సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని దంత దావనం పరిశుభ్రంగా చేయాలని సూచించారు. అందువల్ల నోటి దుర్వాసన రాకుండా ఉండడమే కాకుండా దంతాలు పాడవకుండా ఉంటాయని తెలిపారు. అలాగే నోటి క్యాన్సర్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది, దాని నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలు దంత పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆమె వివరించారు. వరల్డ్ ఓరల్ హెల్త్ డే పురస్కరించుకొని గతవారం రోజులుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు దంత పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందని చెప్పారు. అలాగే కేజాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు గర్భిణులకు అవగాహన కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీవీ రామధర్మజ, ప్రభుత్వ వైద్యులు డా.సంతోష్ కుమార్ డా.శివ ఆసుపత్రి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## వేపాడను అభినందించిన దేశం నాయకులు

మాడుగుల మార్చి 20 ప్రభాతవార్త



ఈనెల 13న జరిగిన ఉత్తరాంధ్ర శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వేపాడ చిరంజీవి రావును సోమవారం మాడుగుల చోడవరం తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి అభినందించారు. తన విజయాన్ని సాధించిన వారికి ఎమ్మెల్సీ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ చిరంజీవిని కలిసిన వారిలోమాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎన్నికల మాడుగుల, చోడవరం నియో జకవర్గాల పరిశీలకులు గొల్లపల్లి సూర్యారావు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు, పివిజి కుమార్, చోడవరం నియోజవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు కోరాడ రాజబాబు తదితరులు ఉన్నారు.

## కొత్త అమావాస్య జాతరకు ముస్తాబైన చోడవరం నూకాలమ్మ అమ్మవారు



చోడవరం మార్చి 20 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర కల్పవల్లి పేరెన్నికగన్న చోడవరం శ్రీ నుకాలమ్మ అమ్మ వారు భక్తులచే కొత్త అమావాస్య పూజలందుకునేందుకు ముస్తాబయ్యారు. చోడవ రం చుట్టుపక్కల సుమారు నలభై గ్రామాల నుండి భక్తులు, మహిళలు తరలి వచ్చి అమ్మ వారికి ముడుపులు చెల్లించుకోవడం ఆనవాయితీ. స్థానిక దియ్యా వంశస్థులు ఇక్కడి అమ్మవారి ఆలయాన్ని స్థాపితం చేసి సుమారు ఐదు తరాల నుండి నూకాలమ్మ ఆలయ నిర్వహణ బాధ్యతలు కొనసాగిస్తున్నారు. తరాలు మారినా అమ్మ వారి ఆచార, సాంప్రదాయాలను అనుసరించి ప్రతీ శుక్ర, ఆది వారాల్లోను, కొత్త అమావస్యకు శ్రీ సూక్త పూర్వకంగా పంచామృత అభిషేకం, మహిళలచే ప్రత్యేక కుంకుమ అభిషేకాలు నిర్వహిస్తూ ఉంటారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## పాడి రైతులకు చెక్కుల పంపిణీ

చోడవరం మార్చి 20 ప్రభాతవార్త



చోడవరం మండలంలోని లక్ష్మీపురం పాలు కేం ద్రం-2 పరిధిలో సోమవారం ఇద్దరు పాడి రైతులకు నష్ట పరిహారం చెక్కులను విశాఖ డెయిరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. రెం డు పాడి ఆవులు చనిపోయినందుకు బోండా దేవికి రూ.30 వేలు, గొల్లవిల్లి కొండల రావుకు రూ.33 వేల చెక్కులను అందజేశారు. డైరెక్టర్ దాడి పవన్ మాట్లాడుతూ రానున్న వేసవిలో పశు సంరక్షణ పట్ల జాగ్రత్త వహించాలి అన్నారు. సంచార వై.ఎస్.ఆర్. యానిమల్ హెల్త్ క్లినిక్‌లు, డైరీ పశు వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఏ.ఎం.రాము, పాల సంఘం అధ్య క్షుడు భూతనాధు రమేష్, పాలకవర్గం సభ్యులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి సిహెచ్‌సికి మౌళిక సదుపాయాలు : ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ

చింతపల్లి, మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) వైద్యపరమైన మౌళిక సౌకర్యాలను సమకూరుస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ స్పష్టం చేశారు. సోమవారం సిహెచ్‌సిని సందర్శించి వైద్య సేవలపై సమీ క్షించారు. ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన వైద్య పరికరాలు అందిస్తామన్నారు. సిహెచ్‌సిలో శస్త్ర చికిత్సలు నిర్వహించ డానికి ఆపరేషన్ థియేటర్ సిద్ధం చేయాలని సూచించారు. ఏపీ ఎస్ఎం ఐడిసి నుంచి సరఫరా చేసిన ఉపకరణాలను ఇన్‌స్టాల్ చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బంది ఖాళీలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం లంబసింగి, తాజంగి గ్రామ సచివాలయాల ను తనిఖీ చేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది కార్యాలయపు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను పౌరులకు సచివాలయం నుండి అందించాలన్నారు. సచివాలయ సిబ్బంది క్షేత్ర పర్యటనకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. సచివా లయ సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ శంకర్ ప్రసాద్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కృష్ణరావు, సిహెచ్‌సి సూపరింటెండెంట్ డా.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం

అరకులోయ, మార్చి 20 ప్రభాతవార్త



అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాల ని ఛలో విజయవాడను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ద్వారా అడ్డుకోవడంతో అంగ న్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అరకు లోయ మండలంలోని సోమవారం మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మం డల తహాశీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు డి.నాగమ్మ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు పి.వెంకటలక్ష్మి కె.లక్ష్మి మాట్లా డుతూ అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చెయ్యాలని, అంగన్వాడీ కేంద్రాలకు మౌళిక వసతులు కల్పిం చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు సకాలంలో జీతాలు చెల్లించడంలేదని దీంతో చాలా ఇబ్బంది పడవ ల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణా రాష్ట్రం కన్నా అదనంగా రూ.1000లు వేతనాలు పెంచుతా మని ఇచ్చి హామీ నేటికీ అమాలు చేయలేదని అన్నారు. అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంలేదని మండి పడ్డారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెను ఛార్జీలు పెంచి నాణ్యమైన పౌష్టికాహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ అమలుకు కొన్ని ప్రాజెక్టుల్లో సక్రమంగా బిల్లులు చెల్లించలేదని దీని వలన అంగన్వాడీలు అప్పులు చేసి లబ్ధిదారులకు ఆహారం వండిపెడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రకరకాల యాప్లు తీసుకొచ్చి పనిభారం పెంచుతున్నా రని పేర్కొన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు సరిగా పనిచెయ్యడం లేదని మారుమూల గ్రామాల్లో నెట్ సౌకర్యం ఉండటం లేదని, ఫేస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు రోజు రోజుకు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు సమన పనికీ సమాన వేతనం ఇచ్చి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధా, భారతి, నిర్మల, వంజన, సుశీల, భవాని, లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతరిస్తున్న అడవులు.. ఆచరణకు నోచుకోని ప్రతిజ్ఞలు

### -నేడు అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం



వి.ఆర్.పురం, మార్చి 20, ప్రభాతవార్త

వృక్షో రక్షిత, రక్షిత: అన్నారు మహా కవి. చెట్లను మనం కాపాడితే, ఆ చెట్లు మనకు ప్రాణవాయువును అం దించి కాపాడతాయని దీని అర్థం. మనిషిలో పెరిగిన స్వార్థానికి చెట్లను పెంచకపోగా, చెట్లను అడ్డగోలుగా నరికి వేస్తున్నాడు. ఫలితంగా ప్రకృతి సమతుల్యత కోసం దేశ వైశా ల్యంలో 33% ఉండాల్సిన అడవులు 21% తగ్గిపోయాయి. ఇంకా దీని సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుండటం పట్ల పర్యావరణ ప్రేమికులు, శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవులు తరిగిపో తున్న విషయాన్ని సెంట్రల్ చీఫ్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్టు సైతం వెల్లడించింది. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సి ఉపగ్రహం ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం దేశంలో ప్రతీ ఏటా 13,101 చదరపు కిలోమీటర్ల అటవి భూమిని కోల్పోతున్నట్లు స్పష్టమవుతుంది. దేశంలో సుమారుగా 6 కోట్ల 49 లక్షల హెక్టార్ల భూమి అటవి ప్రాంతం కింద ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి.

### ప్రపంచ వ్యాప్తంగా తరిగిపోతున్న అడవులు.......

ఇక్కడ, అక్కడ అనే తేడాలేకుండా ప్రపంచ వ్యాప్తంగాను అడవులు తరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తం గా ప్రతీ మాసం 20లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోని అడవులు నరకబడుతున్నాయని, పర్యావరణ శాస్త్రవే త్తలు ఆందోళన చెందుతున్నారు. అడవుల నరికివేత ఇలానే కొనసాగితే, భవిషత్‌లో పర్యావర్ణం పూర్తిగా దెబ్బతిని ఘోరాతి ఘోరమైన ప్రకృతి విపత్తులు సంభవించే ప్రమాదం లేకపోలేదని మేధావులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్య సమితి 2011 సంవత్సరాన్ని అంతర్జాతీయ అటవీ సంవత్సరంగా పాటించి, ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. 2012 డిశంబర్ 21న ఐక్యరాజ్య సమితి మార్చి 21న అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం తీర్మానం చేసింది. 2013లో తొలిసారిగా ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం నిర్వహించి, చెట్లు, అడవులు వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, చెట్లు నాటే కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఐక్యరాజ్య సమితి ప్రజలకు పిలుపు నిచ్చింది. నేడు అంతర్జాతీయ అటవీ సంరక్షణ దినోత్సవం సందర్భంగా, ప్రభాతవార్త పాఠక దేవుళ్ళకు ఈ ప్రత్యేక కథనం. చేయి.. చేయి కలుపుదాం.! చెట్లను నాటుదాం..! పర్యావరణాన్ని కాపాడుదాం...!

## స్పందనలో ఏడు ఆర్జీలు

భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

భీమునిపట్నం జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 07 అర్జీలు వచ్చినట్లు జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-01, ఇంజనీరింగ్ విభాగానికి - 02, రెవెన్యూ విభాగం -03, ప్రజారోగ్యం విభాగం-01 వచ్చాయి. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 21 మార్చి 2023

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



## సెబ్ జిల్లా జెడి అస్మా ఫర్వీన్

**నెల్లిమర్ల, మార్చి 20 ప్రభాతవార్త :** విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంటు బ్యూరో (సెబ్) జాయింట్ డైరెక్టర్ అస్మా ఫర్వీన్ అన్నారు. స్థానిక మిమ్స్ మెడికల్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం -నష్టాలు, ర్యాగింగ్ అంశాలపై సోమవారం స్థానిక సెబ్ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడి అస్మా ఫర్వీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ కీలకమైనదని అన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. లక్ష్యంతో ముందుకు వెళ్లి పట్టుదలతో విజయావకాశాలను అందుకోవాలన్నారు. సమాజంలో మంచి గుర్తింపు పొందడంతో పాటు తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా నడుచుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలను వినియోగించినా, అమ్మకం చేసినా, కొనుగోలు చేసినా కఠిన శిక్షలు తప్పవని అన్నారు. అలాగే విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడడం వల్ల జీవితం నాశనమవుతుందని ఈ విషయాన్ని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థులకు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్‌తో పాటు సెబ్ నెల్లిమర్ల సిఐ రాజశేఖర నాయుడు, ఎస్ఐ నాగలక్ష్మి, శాంతిభద్రతల ఎస్ఐ పి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# భూసారం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలి



**పాచిపెంట, మార్చి 20 ప్రభాతవార్త :** రైతుల్లో తమ తమ పంట భూముల్లో భూసారం పెంచడమే లక్ష్యంగా గ్రామస్థాయి వ్యవసాయ సహాయకులు రైతులకు అవగాహన కల్పించాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు ఆదేశించారు. మండల కేంద్రమైన పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ రానున్న ఖరీఫ్‌సీజన్‌కు ముందు రైతులలో భూసారాన్ని పెంచుటకు, చిరుధాన్యాలపై అవగాహన కల్పించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. వేసవికాలమంతా దీనిపైనే పనిచేయాలని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గడప గడపకు నవధాన్యాలు ప్రతి రైతుకు చిరుధాన్యాలు అనే నినాదంతో రైతుల సమావేశాలు ర్యాలీలు జరపాలని గ్రామాలలో నవధాన్యాలు, చిరుధాన్యాల ఆవశ్యకతను పాటల ద్వారా రామమందిరాల వద్ద రైతులకు వినిపించాలన్నారు. రానున్న ఖరీఫ్‌సీజన్లో దిగుబడులను పెరగాలంటే భూసారంగా పిలవబడే సేంద్రీయ కర్బనాన్ని పెంచాలని పశువుల గెత్తం లభ్యత లేని ఈరోజుల్లో సేంద్రీయ కర్బనాన్ని పెంచాలంటే నవధాన్యాలను సాగు చేసి కలియదున్నడం ఒక్కటే ఏకైక మార్గమని, కాబట్టి లవధాన్యాల సాగుపై రైతులలో విస్తృతమైన అవగాహన కల్పించాలని కోరారు. నవధాన్యాల సాగువల్ల భూమిలో జీవవైవిద్యం పెరిగి పంటల వేర్ల దగ్గర జీవద్రవ్యం అభివృద్ధి చెంది పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని అంతేకాకుండా వానపాముల వృద్ధి చెంది, సూక్ష్మ స్థూల పోషకాలు సమపాళ్లలో పంటకు లభిస్తాయని, గాలి, నీరు సమపాళ్లలో భూమిలో నిల్వ ఉండడం వలన వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందడమే కాకుండా భూమిలో ఉన్నటువంటి పోషకాలను గ్రహించి పంటకు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన పంట పండించడంలో సహాయపడుతుందని అన్నారు. డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం ప్రధాన లక్ష్యాన్ని సాధించడంలో నవధాన్యాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని అన్నారు. కాబట్టి గడపగడపకు నవధాన్యాలు ప్రతి రైతుకు చిరుధాన్యాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అప్పుడే రైతులకు వీటిపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలతో పాటుగా ఎంసీఆర్పి లు యశోదమ్మ, బాలకృష్ణ, తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

# దళిత ఎమ్మెల్యేపై దాడి హేయమైన చర్య



## – మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు

**గజపతినగరం, మార్చి 20 ప్రభాతవార్త :** దళిత శాసనసభ్యుడు డోల బాలవీరాంజనేయ స్వామి మీద అసెంబ్లీలో వైకాపా ఎమ్మెల్యేలు దాడి హేయమైన చర్యని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఏ.నాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ సారాంశం ఇలా ఉంది. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళిత ఓట్లతో గెలిచిన జగన్మోహన్‌రెడ్డి, అసెంబ్లీ సాక్షిగా దళిత నాయకుడు డోల బాలవీరాంజనేయస్వామిపై దాడి చేయించటం దుర్మార్గం అన్నారు. అలాగే సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై, వేల్లంపల్లి శ్రీనివాసు దురుసుగా ప్రవర్తించడం వైకాపా రౌడీయిజానికి నిదర్శనమన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటమినీ జీర్ణించుకోలేక వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా రౌడీయిజం చేస్తున్నారని విమర్శించారు.

# మన నోటిని చూసి మనం గర్వపడాలి

## – డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎస్.వి.ఆర్.రమ్య




**సాలూరు, మార్చి 20 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా డెంటల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎస్.వి.ఆర్. రమ్య ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది నోటి పరి శుభ్రత, దంతాల సమస్యలపై సోమవారం ఉదయం ప్రజలకు అవగాహన కల్పించిచారు. ముందుగా ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బయలుదేరి శివాజీబొమ్మ వరకు కొనసాగింది. అనంతరం డాక్టర్ రమ్య మా ట్లాడుతు ధూమపానం చేయడం వల్ల నోటి సమస్యలు అలాగే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని అందువల్ల వాటికి దూరంగా ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రతిరోజూ రోజుకు రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని నోటి పరిశుభ్రత పాటించాలని తెలిపారు. రోజు తీసుకునే ఆహారంలో పండ్లు, కాయగూరలు ఉండేటట్టుగా చూడాలని, తీపి పదార్థాలకు దూరంగా ఉండాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో డా.వేణు, డా.రత్నకుమారి, ఆశ వర్కర్లు, ఎ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

# సీజింగ్ వాహనాలు వేలంపాట : ఎస్ఈబి సీఐ ధర్మారావు



**శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త :** ఎస్.కోట ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబి) ఆధ్వర్యంలో వివిధ కేసులు కింద సీజ్ చేసిన పలు వాహనాలను సంబంధించి వేలంపాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్.కోట ఎస్ఈబి సీఐ ఎస్.ధర్మారావు తెలిపారు. ఒక ఆటో, ఆరు ద్విచక్రవాహనాలకు వేలంపాట నిర్వహిస్తామన్నారు. ఈ నెల 23 వతేదీన ఉదయం 11 గంటలకు ఎస్.కోట ఎస్ఈబి పోలీసు స్టేషన్ వద్ద వేలంపాట కార్యక్రమం నిర్వహిస్తామని ఆసక్తి కలవారు ఈవేలం పాటలో పాల్గోన వచ్చునని సీఐ ధర్మారావు తెలిపారు.

# పౌరుల హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వం



**విజయనగరంటౌన్, మార్చి20 (ప్రభాత వార్త) :** జీవో నెం.1 రద్దు పోరాట ఐక్యవేదిక కన్వీనర్, రాజమండ్రి బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు ముప్పాల సుబ్బారావుని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా న్యాయ విభాగ అధ్యక్షులు ఉపాధ్యాయుల రవిశంకర్ అన్నారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటి జీవో నెం.1ను తీసుకువచ్చిన ఈ ప్రభుత్వం పౌరుల హక్కులను కాలరాస్తుందన్నారు. ఇటువంటి నల్ల జీవోను రద్దు చేయమని శాంతియుత పోరాటాలు చేస్తున్న వారిని అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. శాసనసభలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలపై వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు భౌతికంగా దాడి చేయడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు చరమగీతం పడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉపాధ్యాయుల రవిశంకర్ విమర్శించారు.

# చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలి

## ఉప కలెక్టర్ సుదర్శన దొర



**శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త :** చిరుధాన్యాలను రోజూ ఆహారంగా తీసుకుంటే నిత్యం ఆరోగ్యంగా ఉంటారని ఉపకలెక్టర్ సుదర్శనదొర తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవ కార్యక్రమంలో బాగంగా సోమవారం ఎస్.కోటలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాలుతో కలిగే ప్రయోజనాలు గురించి పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన చిరుధాన్యాలతో కూడిన పలు వంటకాల పధార్ధాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపకలెక్టర్ సుదర్శనదొర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శించిన చిరుధాన్యాల వంటకాలును పరిశీలించారు. ప్రస్తుతం చిరుధాన్యాలకు, వాటితో చేసే ఆహార పదార్థాలకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని ఉప కలెక్టర్ సుదర్శన దొర తెలిపారు. మొత్తం20 వంటకాలును ప్రదర్శించారు. ఇందులో కొర్రపాయసం, బొబ్బర్లు, రాగిహల్వాలు తయారు చేసిన పొదుపు సంఘాల మహిళలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కింద బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు, ఎంపీడీవో శేషుబాబు, ఉపాధి ఏపీఓ తిరుపతిరావు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలకు సత్వర పరిస్కారం చూపాలి

## అర్జీలు రీఓపెన్‌కు తావు లేకుండా పరిష్కరించాలి : కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, మార్చి 20 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటీషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీఓపెన్ కాకుండా ఆయా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల వారి స్పందనలో వచ్చిన అర్జీలను వారం చివర రోజున తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతిరోజు, అర్జీ వచ్చిన 24 గంటల లోపు వెబ్ సైట్ ఓపెన్ చేసి అర్జీని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 75 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఓ ఆనంద్ ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి విష్ణుచరణ్, రెవెన్యూ అధికారి వెంకట్ రావు అన్ని శాఖల అభికారులు పోలీస్ అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల వంటకాలపై అవగాహన కల్పించండి



**వేపాడ, మార్చి 20 ప్రభాతవార్త :** చిరుధాన్యాల వంటకాలతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని వీటిపై ప్రజలను చైతన్యవంతం చేయాలని ఎంపీడీవో బి.ఎస్.కె.ఎన్ పట్నాయక్ కోరారు. అంతర్జాతీయ మిల్లెట్స్ మహోత్సవం లో భాగంగా సోమవారం వేపాడ మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద మిల్లెట్స్‌తో తయారుచేసిన వంటకాలు పోటీని నిర్వహించారు. ఈ వంటకాల పోటీల్లో గ్రామ సంఘం ఈసి సభ్యులు, వివోఏలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పట్నాయక్ , మండల తహశీల్దార్ కృష్ణంరాజు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి పాల్గొని ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. కృష్ణారాయుడుపేట వివోఏకి ప్రధమ బహుమతి, అరిగిపాలెం వివోఏకి ద్వితీయ బహుమతి ,ఎస్ కోట సీతారాంపురం వివోఏకి తృతీయ బహుమతి అందజేశారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ముగ్గురు వివో ఏ లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి బి సింహాచలం నాయుడు, ఏపిఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**గుర్ల, మార్చి 20ప్రభాతవార్త :** శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం గుజ్జంగి వలస గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 30 రోగులు మెరుగైన వైద్యం కోసం విజయనగరంలో ఉన్న డాక్టర్ శ్రీరాంమూర్తి ఆసుపత్రికి సొంత రవాణా ఖర్చులతో తీసుకెళ్ళి ఉచితంగా వైద్య పరీక్షలు, ఆపరేషన్లు చేయించడం జరుగుతోందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రెడ్డి అప్పలనరసయ్య, వెంపడాపు సూర్య నారాయణ, అట్టాడ అప్పలరాజు తదితర గ్రామ పెద్దలు, విద్యాధికారులు, పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని రోడ్డెక్కిన అంగన్వాడీలు



**పార్వతీపురం, మార్చి 20, ప్రభాతవార్త :** అంగన్వాడీల జీతాలు పెంచాలని , పనిభారం తగ్గించి, ఫేస్ యాప్ రద్దు చేయాలని, ప్రభుత్వ నిర్బంధ జీవో నెంబర్ 1 రద్దు చేయాలని ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు తమ నిరసనను తెలిపేందుకు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు నాయకులను గృహ నిర్బంధం చేయడం అన్యాయమని సిపిఎం నాయకులు అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో అంగన్వాడీలు ర్యాలీగా కలక్టరేటుకు కలెక్టర్‌ని కలవటానికి ప్రత్నించగా అయన అందుబాటులో లేకపోవటంతో రోడ్డు పై బైఠాయించి తమ నిరసనను తెలిపారు. అదేసమయంలో జడ్‌పి చైర్మన్ రావటంతో ఆయనకు నిరసనను తెలియజేస్తూ వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేసి తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు జీతం పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి మర్చిపోయిందన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్టు గ్రాడ్యుటి అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యం అంగనవాడీలకు టిఏ , డిఏలు అంగనవాడి సెంటర్ అద్దెలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం చేయలేని ప్రభుత్వం నిర్బంధానికి పోనుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం



**వీరఘట్టం, మార్చి 20 ప్రభాతవార్త :** పాలు పోసిన పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఇందుకు రైతులు కూడా సహకరించాలని సూపర్ వైజర్ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని చిదిమి గ్రామంలోని విశాఖ డెయిరీకి ప్రతిరోజు పాలు పోసిన 45 మంది పాడి రైతులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. విశాఖ డెయిరీకి మీరు పాలు పోసి అభిమానాన్ని చాటుకున్నారో అంతకంటే మీపై ఎక్కువ శ్రద్ధ ఉంటుందని ఆయన అన్నారు. పాలు పోసిన మీరందరూ విశ్వాఖ డెయిరీ కుటుంబ సభ్యులేనని ఆయన అన్నారు. పాడి రైతులు బాగోగులు కోసం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. రైతుల కోసం వారి అభ్యున్నతి కోసం సంస్థ ఎప్పటి కప్పుడు వారిని ఉత్సాహపరిచేందుకు ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చిదిమి సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలి

## – నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 20 ప్రభాతవార్త :** సకల జగాలను ఏలే నూకాలమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక కర్రల మార్కెట్లో వేంచేసియున్న నూకాలమ్మ వారి ఆలయాన్ని దర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నూకాలమ్మ 65వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ కమిటీ ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం అన్నారు. గతంలో కర్రల మార్కెట్ ప్రాంతంలో పశువుల సంత కూడా జరిగేదని ఆ సంతలో అనకాపల్లి నుండి నూకాలమ్మ ఇక్కడకు విచ్చేసి ఆలయ నిర్మాణం గావించాలని కోరడం అటుపై స్థానిక పెద్దలు నూకాలమ్మ కు ఆలయాన్ని నిర్మించి పూజలు ఓనర్చడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆనాటి నుండి ప్రజలు అంటు రోగాలకు ప్రబలకుండా ఆరోగ్యవంతంగా జీవించడం ప్రారంభమైందన్నారు. నూకాలమ్మ కరుణాకటాక్షాల వలన ఇదంతా జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు మిక్కిలి భక్తి భావంతో ప్రజలు నూకాలమ్మకు పూజలు చేస్తున్నారు. కొత్త అమావాస్య పర్వదినం రోజున అమ్మవారికి విశేషాలు అలంకరణలు పూజాదికాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని ఆలయ కమిటీ కల్పించడం అభినందనీయమన్నారు.

# గౌరవ సభను కౌరవ సభగా మార్చిన వైకాపా

## – విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత



**విజయనగరం టౌన్, మార్చి20 (ప్రభాత వార్త) :** దేవాలయం లాంటి శాసనసభ గౌరవాన్ని వైకాపా నేతలు మంటకలిపి కౌరవ సభగా మార్చేశారని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు బాల వీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై అధికార పక్ష ఎమ్మెల్యేలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని భరించలేక ఇలాంటి రౌడీయిజానికి పాల్పడినట్లు కనిపిస్తోందన్నారు. అసెంబ్లీలో చరిత్రలో ఇది ఒక చీకటి రోజు అని అన్నారు. స్పీకర్ సాక్షిగా జరిగిన ఘటన వీడియో బయటకు రిలీజ్ చెయ్యాలని, దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షంతో మొక్కజొన్న పంటకు తీవ్రనష్టం



**గరివిడి, మార్చి 20 ప్రభాతవార్త :** అకాలవర్షాలతో రైతుబతుకు ఛిద్రమైంది. చేతికందే పంట నీటి పాలవడంతో రైతు మోములో దిగులు చోటు చేసుకుంది. అప్పులు చేసి ఇంటిల్లి పాది స్వేదాన్ని చిందించి సాగుచేస్తే ప్రకృతి కన్నెర్రతో కళ్లెదుటే పంట పాడయ్యే పరిస్థితి సాక్షాత్కరించడంతో వారి కంట కన్నీరుదొలికే పరిస్థితి ఉన్నన్నమైంది. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం ప్రధానంగా మొక్కజొన్న పంటకు నష్టం చేకూర్చింది. మొక్కజొన్న కంకులు నేలమట్టమై నీటిలో మునిగి పోవడంతో తీవ్రనష్టం వాటిల్లింది. ఎం.దుగ్గివలస, ఐతంవలస గ్రామాల్లో 15 మంది రైతులకు చెందిన 12 ఎకరాలు మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లింది. మండే వేసవిలో ఆకస్మికంగా వరుణుడు ప్రతాపం చూపడంతో మొక్కజొన్న పంట సమూలంగా నాశనమయ్యే పరిస్థితి ఎదురవడం రైతాంగానికి ఎంతైనా బాధాకరమే. కాగా మండల వ్యవసాయాధికారి శైలజ మాట్లాడుతూ మొక్కజొన్న పంటనష్టంకి సంబంధించి ప్రాథమిక నివేదికను జిల్లా వ్యవసాయశాఖ సంచాలకులకు నివేదించామన్నారు. 12 ఎకరాలు నష్టం వాలిల్లిందన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించామని ఆమె పేర్కొన్నారు.

# బాల్య వివాహాలను అడ్డుకున్న సిబ్బంది



**బొబ్బిలి, మార్చి 20 ప్రభాతవార్త :** బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని తాహశీల్దార్ ఇన్‌ఛార్జి గౌరిశంకర రావు, ఎంపిడిఒ అల్లు బాస్కరరావు తెలియజేసారు. సోమవారం మండలంలో మెట్టవలస గ్రామంలో వెళ్ళి రేగాన రమ 16 వంత్సరాలు, బోగాది హాసిని 16 సంవత్సరాలు, గేదెల పూజిత 16 సంవత్సరాలు వీరి తల్లిదండ్రులు వివాహం చేయడానికి నిశ్చయించారు. దీని పై గ్రామం పెద్దలు, సచివాలయ సిబ్బంది, విఆర్ఓ అంగ్‌నవాడీ కార్యకర్తలు మీరు 18సంవత్సరాలు నిండ కుండా పెండ్లి చేయడానికి అనర్హులులని తెలియజేసినా ఎంతకీ వినకపోతే మండల టీమ్ మెట్టవలస గ్రామం వెళ్ళి ఎంపిడిఓ తాహశీల్దార్, ఆర్ఐ, ఎస్సై చదులువాడ సత్యనారాయణ, ఐసిడిఎస్ పిఓ విజయ లక్ష్మి వెల్లి నచ్చ జెప్పారు. లేని పక్షంలో బలవంతంగా వివాహం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పువ్వల మాదవరావు, ఎంపిటీసి అరసాడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజన పథకంలో అదనంగా రాగిజావ

## జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి



**రామభద్రపురం, మార్చి 20 ప్రభాతవార్త :** నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకంలో భాగంగా అదనంగా రాగి జావా ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ హై స్కూల్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి మంచి ఆహారాన్ని అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. అలాగే మధ్యాహ్న భోజనాలను ఏ విధంగా తయారు చేస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తేదీ నుంచి 18వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 25 వేలమంది విద్యార్థిని విద్యార్థులు, 127 సెంటర్లలో పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడానికి ఏడూ తనిఖీ బృందాలు పనిచేస్తాయని తెలిపారు. విద్యార్థులందరూ పరీక్ష సమయానికి అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్ష రాసే సమయం ఉంటుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు. అలాగే మాల్ ప్రాక్టీస్ పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తిరుమలప్రసాద్. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగభూషణరావు. పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెరిగిన జీతాలు ఇప్పించాలి




**విజయనగరం టౌన్, మార్చి20 (ప్రభాత వార్త) :**
హాస్పిటల్లో ప్రాణాలకు తెగించి పనులు చేస్తూ కంటికి రెప్పలా కాపాలా కాస్తున్న శానిటేషన్, పేస్ కంట్రోల్, సెక్యూరిటి గార్డులు, సుపర్వైజర్లు మొదలైన కాంట్రాక్టు వర్కర్స్‌కి పెరిగిన జీతాలు కాంట్రాక్టర్లు చేత ఇప్పించడంలో చిత్తశుద్ధి చూపించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పిలుపు మేరకు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో గత 29 రోజులుగా జరుగుతున్న పోరాట కార్యాచరణలో భాగంగా విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద నుండి కలెక్టరేట్ వరకు పెద్దఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ దగ్గర నిరసన ధర్నా చేపట్టి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పూదోట ప్రకాష్ మీడియాలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తుంటే కాంట్రాక్టర్లు, జిల్లా వైద్యాధికారులు కనీసం స్పందించకుండా మొండివైఖరితో ఉంటారా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఫేస్ రికగ్నైజింగ్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్) అంటే సెల్ ఫోన్ల ద్వారా హాజరు విధానాన్ని బలవంతంగా అమలు చేసి ఇప్పటికే చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న వారి బ్రతుకులు బుగ్గిపాలు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2021లో శానిటేషన్ వర్కర్స్‌కి 16000 వేతనం ఇవ్వాలని జీఓ నెంబర్ 549, సెక్యూరిటి గార్డులకు 11,912 వేతనం ఇవ్వాలని జీఓ నెంబర్ 43 విడుదల చేస్తే ఇంతవరకు పట్టించుకోకుండా కొత్తగా వచ్చిన ఎఫ్ఆర్ఎస్‌ను బలవంతంగా అమలు చేయడానికి కార్మికులపై ఒత్తిడి తెస్తారా అని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది మాణిక్యం, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె.వి.రమణ, నెల్లిమర్ల సిపిఐ కార్యదర్శి తాలాడ సన్నిబాబు, ఆర్టీసీ రిటర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రాములులు సంఘీభావం ప్రకటించారు. విజయనగరం మహారాజా, ఘోషా, గజపతినగరం, నెల్లిమర్ల, రాజాం ఆసుపత్రుల నుంచి శానిటేషన్, సెక్యూరిటి, పెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ దుర్గారావు



**వంగర, మార్చి 20 ప్రభాతవార్త :**
మండలంలో లక్ష్మీపేట ఎంపీపీఎస్ పాఠశాలను సోమవారం ఎంఈఓ వై.దుర్గారావు పరిశీలించారు. ఆయన ముందుగా స్కూల్ రికార్డులు పరిశీలించారు. పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడుకు సూచనలు చేస్తూ పిల్లలపై శ్రద్ధ చూపి పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులపై చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు ఎదిగేలా చూడాలని అలాగే పిల్లలు ఆటపాటల్లో ప్రతిభ కనిపించేలా చూడాలని ఆయన అన్నారు. పిల్లలకు వండి పెడుతున్న జగనన్న గోరుముద్ద వంటలు పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు వండినటువంటి వంటలను పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజనము రుచికరంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ పర్యావరణలు ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

# దళితుడు హత్య కేసులో పోలీసులు వైఖరి మారాలి : దళిత జేఏసీ



**రాజాం, మార్చి 20 ప్రభాతవార్త :**
రెల్లి కులస్థుడైన దేవులపల్లి వెంకటేష్ హత్య కేసుపై మెంతిపేట ఎస్.సి కాలనీలో నిరసన సభ ఏర్పాటు చేశారు. హత్య జరిగి సుమారుగా 40 రోజులు కావస్తున్న ఇంతవరకు పోలీసులు ఎటువంటి చర్య చేపట్టకపోవడంతో పోలీసులపై విరుచుకుపడ్డారు. పోలీసులు ఈ హత్య కేసుపై ఎటువంటి దర్యాప్తు చేపట్టక పోవడంతో ముందస్తుగా పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని తెలపడంతో, అగ్రవర్ణ కులస్తులకు కొమ్ముకాస్తూ రాజాంలో ముందస్తుగా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్ట రాదంటూ రాత్రికి రాత్రే సెక్షన్ 30, 144 విధించడం జరిగిందని, ఇది ముమ్మాటికి దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తుందంటూ పోలీసులపై విరుచుకుపడ్డారు. హత్య చేసిన అగ్ర వర్ణ కులస్తులు ఎవరైతే ఉన్నారో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయవలసిందని డిమాండ్ చేశారు. హత్య కాబడిన వెంకటేష్ మృతదేహాన్ని ముందస్తుగా పోస్టుమార్టం చేసిన వైద్యుల్లి తొలగించి వారి స్థానంలో కొత్త వైద్యుల్ని నియమించి రీ పోస్టుమార్టం చేయవలసిందిగా తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే పోలీసులు విధించిన ఆంక్షలు తొలగించకపోతే ఏప్రిల్ 10 తేదీన విజయనగరం కలెక్టరేట్‌ను ముట్టడి చేస్తామని విలేకర్ల సమావేశంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత జేఏసీ నాయకులు నల్లబరికి. గురుమూర్తి, బొత్స, బుద్ధుడు. లక్ష్మీనారాయణ, అనసూయమ్మ, గౌరీ శంకర్ రెల్లి కులస్తులు పాల్గొన్నారు.

# రామ్‌గోపాల్ వర్మపై చర్యలు చేపట్టాలి

## – టిడిపి మహిళా అధ్యక్షురాలు వనజాక్షి డిమాండ్



**నెల్లిమర్ల, మార్చి 20 ప్రభాతవార్త :**
మహిళల గురించి అసభ్యకరంగా మాట్లాడిన సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై తక్షణమే మహిళా కమిషన్ చర్యలు చేపట్టాలని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి డిమాండ్ చేశారు. ఆమె నెల్లిమర్లలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో రామ్‌గోపాల్‌వర్మ చేసిన ప్రసంగం యువతను పెడత్రోవపట్టించే విధంగా ఉందని ఆమె విమర్శించారు. ఆయన చేసిన వ్యాఖ్యల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. అయినప్పటికి మహిళా కమిషన్ ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం దారుణమని అన్నారు. రామ్‌గోపాల్ వర్మ పై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని ఆమె సూచించరు. మహిళా కమిషన్ స్పందించకపోత తెలుగు మహిళ ఆధ్వర్యంలో ఉద్యమించడానికి సైతం వెనుకాడబోమని వనజాక్షి హెచ్చరించారు.

# చిరు ధాన్యాల వంటకాలు ఆరోగ్యానికి ఉపయుక్తం



**గరివిడి, మార్చి 20 ప్రభాతవార్త :**
చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని తహశీల్దార్ టి.గోవింద్, ఎంపిడిఒ ఎఫ్ఏసి) కృష్ణ మూర్తి అన్నారు. ప్రతీ ఇంట చిరు ధాన్యాల వంటకాలు వినియోగించా లని వారు కోరారు. ప్రధానంగా స్వయం సహాయక సంఘాల మహిళలు చిరుధాన్యాల వంటల తయారీకి ప్రాధాన్యత ఇచ్చి తమ కుటుంబాల్లో ఆరోగ్యస్థితిని మెరుగుపరుచుకోవాలని వారు సూచించారు. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్ ఫెస్టివల్‌ని పురస్కరించుకుని వైఎస్సార్ క్రాంతి పథం ఎంపిఎం లోపింటి పద్మ ఆధ్వర్యంలో చిరు ధాన్యాల మహోత్సవ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎంపిడిఒ (పూర్తి అదనపు బాధ్యతలు) కృష్ణమూర్తి, తహశీల్దార్ టి.గోవింద్, ఐసిడిఎస్ సిడిపిఒ ఆరుద్ర, మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్, ఎపిఎం పద్మ పాల్గొని చిరుధాన్యాల ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలు వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు చిరుధాన్యాలపై దిశా నిర్దేశం చేశారు. మహిళలు చేసిన వంటకాఉల రుచి చూసిన అధికారులు ఆయా మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు.

# ఘనంగా మిల్లెట్స్ మహోత్సవం



**సంతకవిటి, మార్చి 20 ప్రభాతవార్త :**
మండలంలో మిల్లెట్స్ మహోత్సవంలో బాగంగా (చిరుధాన్యాల ) మండల సమాఖ్యలో మహిళా సంఘాల సభ్యులు మిల్లెట్స్‌తో తయారు చేసిన ఆహార పదార్థాలను ఎంఎంఎస్ ఆఫీస్‌లో ప్రదర్శన జరిగింది. ఇందులో ఎంఎంఎస్ అధ్యక్షుడు, తహశీల్దార్, ఎంపిడిఒల ద్వారా ఇవ్వడం జరిగింది.

# 80 సెల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేసిన ఎస్పీ



**విజయనగరం క్రైం, మార్చి 20 ప్రభాతవార్త :**
జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 80 మొబైల్స్‌ను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పీ ఎం. దీపిక చెప్పారు.సోమవారం ఆమె జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్స్‌ను ట్రేస్ చేసేందుకు గత సంవత్సరం ప్రారంభించిన వెబ్ పోర్టల్, వాట్సాప్ నెంబరు 8977945606 కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పోయిన మొబైల్స్‌ను కనుగొనేందుకు సైబరుసెల్ పోలీసులు, సిబ్బంది నిరంతరం చర్యలు చేపట్టి, రూ.13.83 లక్షల విలువైన 80 స్మార్ట్ ఫోన్లును రికవరీ చేసినట్లుగా వివరించారు. వాట్సాప్ నెంబరుకు వచ్చిన ఫిర్యాదులు ఆధారంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మరో 80 స్మార్ట్ ఫోన్లును తిరిగి స్వాధీనం చేసుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, ఒడిసా, ఝార్కండ్, బీహార్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న వారు పోయిన మొబైల్స్‌ను వినియోగిస్తున్నట్లుగా గుర్తించామన్నారు.సైబరు సెల్ పోలీసులు మొబైల్స్ వినియోగిస్తున్న వారితో మాట్లాడి, ఆయా ప్రాంతాల నుండి వాటిని తిరిగి రికవరీ చేయడం జరుగుతుందన్నారు. స్వాధీనం చేసుకున్న మొబైల్లో రియల్ మీ, ఒప్పో, రెడ్మీ కంపెనీలతోపాటు మరికొన్ని ఇతర కంపెనీలకు చెందిన మొబైల్ ఫోన్లు ఉన్నాయన్నారు. ఈ మొబైల్స్‌ను రికవరీకి పని చేసిన సైబరు సెల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ కుమార్, కానిస్టేబుళ్ళు బి.వాసుదేవరావు, ఎం.శ్రీనివాసరావు, ఎన్.రాజేష్, టి.తిరుపతినాయుడులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు. ఈ సమావేశంలో విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ జి.రాంబాబు, ఎ.ప్రశాంత కుమార్, నజీమా బేగం, సాగర్ బాబు, వీరబాబు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యేలపై దాడి దుర్మార్గం

## – టీడీపీ నేత కరణం శివరామకృష్ణ

**గజపతినగరం, మార్చి 20 ప్రభాతవార్త :**
అసెంబ్లీ సాక్షిగా టిడిపి ఎమ్మెల్యేల పై వైకాపా ఎమ్మెల్యేలు దాడి చేయడం దుర్మార్గపు చర్య అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టసభల్లో ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పట్టభద్రులు ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైకాపా ఎమ్మెల్యేలు ఇలాంటి దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. అలాగే దళిత టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి పైన దాడి హేయమైన చర్య అన్నారు. అసెంబ్లీలో కూడా దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అసెంబ్లీలో కూడా రాజారెడ్డి రాజ్యాంగన్ని అమలు చేస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. టిడిపి సీనియర్ నేత బుచ్చయ్య చౌదరి మీద అసెంబ్లీ సాక్షిగా వెల్లంపల్లి శ్రీనివాస్ దురుసు ప్రవర్తనను ఖండిస్తున్నామన్నారు.

# అంతర్జాతీయ మిల్లెట్స్ మహోత్సవం




**బాడంగి, మార్చి 20 ప్రభాతవార్త :**
మండలంలో మండలి మహిళా సమాఖ్య వద్ద మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాలతో పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వంటకాల పోటీల్లో గ్రామ సంఘం ఈసి సభ్యులు, వివోఏలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొని వివిధ రకాల చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహశీల్దార్ ఆర్. బాలమురళీకృష్ణ, డిటి చిన్నారావు, ఎన్ఆర్ఐజిఎస్ ఎపిఒ విజయలక్ష్మి పాల్గొని ముగ్గురు విజేతలను ఎంపిక చేయడం జరిగింది. మొదటి బహుమతి గొల్లాది విఒఏ త్రివేణికి, రెండవ బహుమతి గజరాయునివలస విఓఏ నాగమణికి, మూడవ బహుమతి ముగడ విఒఏ కవితకి ఇవ్వడం జరిగింది. పై ముగ్గురిని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల జీతాలు తక్షణమే చెల్లించాలి




**పాచిపెంట, మార్చి 20 ప్రభాతవార్త :**
పారిశుధ్య కార్మికులకు రావలసిన 8నెలలు జీతాలు బకాయిలను తక్షణమే చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పాచిపెంట మండలం క్రివలసలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్స్ చింతల సింహాచలం, గొంప జయరాం, కుచ్చుల రాంబాబు మాట్లాడుతూ తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా పల్లెలను పరిశుభ్రంగా ఉంచిన మాకు వేతనాలు సక్రమంగా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకించి యూనిఫామ్ గ్లౌజులు, మాస్కులు, శానిటైజర్సు,పంపిణీ చేసి రక్షణ కోసం బూట్లు కూడా ఇచ్చి ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారన్నారు. సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో ప్రజలందరి ఆరోగ్యం కోసం మురికి కాలువల్లో దిగి పల్లెలను శుభ్రం చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం గుర్తించి వేతనాలు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీరికి హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలన్నారు. పంచాయతీలకు సర్వాధికారాలు ఇచ్చి పంచాయతీలను అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# చిరు ధాన్యాలు వంటకాల్లో మహిళలు ప్రతిభ



**గుర్ల, మార్చి 20 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మిల్లెట్స్ మహోత్సవంలో భాగంగా గుర్ల మండలంలోగల మండల మహిళా సమైక్య డిఆర్‌డిఏ కార్యాలయం వద్ద మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాలపై పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ వంటకాల పోటీల్లో గ్రామ సంఘం ఈసి సభ్యులు, విఓఏలు ,స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను ప్రదర్శన చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కళ్యాణి, ఏపీఎం భారతి పాల్గొని ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి గోశాడగ్రామానికి చెందిన విఒ లీడర్ అమ్మాజీ , రెండవ బహుమతి దమరసింగి విఓఏ మాలతి, మూడవ బహుమతి రాగోలు గ్రామానికి చెందిన విఓఏ రమలకు బహుమతులు అందజేశారు. పై ముగ్గురిని త్వరలో జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని ఎంపిడిఒ కళ్యాణి తెలిపారు.

# చిరుధాన్యాలతో ఎన్నో ఉపయోగాలు : ఎంపిపి



**వంగర, మార్చి 20 ప్రభాతవార్త :**
మండలంలో చిరు దాన్యాలతో తయారు చేసి పదార్థాలను ఎంపిపి సురేష్ ముఖర్జీ పంపిణీ చేశారు. అనంతరం చిరుదాన్యాలతో కలుగ ఆరోగ్య లాభాలను ఆయన వివరించారు. ముఖ్యంగా సామలు తీయగా ఉంటాయి వీటిని ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. పైత్యం ఎక్కువ వడం వల్ల భోజనం తరువాత గుండెలో మంటగా వుండడం, పుల్లతేన్పులు రావడం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు ఔషదంగా పనిచేస్తుందన్నారు. సుఖవ్యాధులు, అతిసారం, అజీర్ణం, పురుషుల శుక్ల కణాలవృద్ధికి, ఆడవారి రుతు సమస్యలకు మంచిదగా వివరించారు. చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందన్నారు. చిరుధాన్యాలపై మహిళలకు అవగాహన కల్పించారు. రైతులు కేవలం వరి, ఇతర వాణిజ్య పంటలే కాకుండా చిరుధాన్యాల సాగు చేయడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జొన్నలు, కొర్రలు, సా మలు, రాగులు, అరికెలు, ఊదలు, వరిగలు సాగు చేసుకోవచ్చునితెలియ జేశారు. కార్యక్రమంలో ముందుగా చిరు దాన్యాలతో తయారు చెసిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ఓనెఅగ్రహారంకు చెందిన టి.శ్రీదేవి, ప్రధమ బహుమతిని, ద్వితీయ బహుమతిని వీవీఆర్ పేట గ్రామానికి చెందిన వై.శోభారాణికి, తృతీయ బహుమతి అరసాడ గ్రామం వ్యక్తి గౌరీశ్వరీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ఎఫ్ పివో ఏపీఎం బి.గోవిందరావు, ప్రెసిడెంట్, విఓఎలు,ఎం.ఎస్.ఓబిప పి ఎం,రైతు మిత్ర,సీసీలు,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నేలకొరిగిన మొక్క జొన్నపంట



**గుర్ల, మార్చి 20 ప్రభాతవార్త :**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో మండలంలో పలు గ్రామాల్లో పలువురు రైతులు మొక్క జొన్న పంట నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికొచ్చిన పంట అకాల వర్షాలు కారణంగా నేలపాలు అవ్వడంతో లబోదిబో మంటున్నారు. పాలవలస గ్రామ పరిధిలో ఉన్న రైతులు వల్లూరు సన్యసమ్మ, వల్లూరు రాము, వల్లూరు లక్ష్మణ, వల్లూరు నరసింహమూర్తి మొక్కజొన్న రైతులు అకాల వర్షాలకు రైతులు చాలా నష్టపోయారు. ఒక్కొక్క రైతు ఒకటి, రెండు, మూడు, ఎకరాల పంట వేశారు ఎకరానికి పంటకు 20 వేల రూపాయలు చొప్పున పంట పెట్టుబడులు పెట్టారు. పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అకాల వర్షాలకు మొక్కజొన్న పంట బాగా ఒరిగిపోయి దెబ్బతినడంతో రైతులకు నష్టం వాటిల్లిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టం అంచనావేసి నష్టపరహారం అందించి ఆదుకోవాలని రైతులకు కోరుతున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మిల్లెట్స్ మహోత్సవం



**కొత్తవలస, మార్చి 20 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మిల్లెట్స్ మహో త్సవం ఘనంగా జరిగింది. మండలంలో మండల మహిళా సమైక్య ఆఫీస్‌లో మిల్లెట్స్‌తో తయారు చేసిన వంటకాలు పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వంటకాల పోటీల్లో గ్రామ సంఘం ఇసి సభ్యులు, వివోఏలు, స్వయం సహాయక సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాలను ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వై.పద్మజ, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, పాల్గొని ముగ్గురు విజేతలను ఎంపిక చేయడం జరిగింది. బహుమతును ఎంపిడిఓ, సీడీపీఓ, మొదటి బహుమతి 202 కోలని వివోఏకి, రెండవ బహుమతి చినరావుపల్లి వివోఏకి, మూడవ బహుమతి రెల్లి వివోఏకి బహు మతులు పంపిణీ చేసారు, పై ముగ్గురిని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎపిఎంలు వెంకటరమణ, శ్రీనివాసరావు, సీసీలు అప్పలస్వామి, ఈశ్వరరావు, సన్యాసి, ఆనందరావు, మహేష్ పాల్గొన్నారు.

# వెంటనే పనులు ప్రారంభించండి : సిపిఎం



**కురుపాం, మార్చి 20 ప్రభాతవార్త :**
పూర్ణపాడు లాబీస్ వంతెన పనులు వెంటనే ప్రారంభించకపోతే ఆందోళన చేపడతామని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి తెలియజేశారు.వార్త దినపత్రికలో సోమవారము ప్రచురించిన 'ఎన్నాళ్ళు ఈ కష్టాలు ..హామీలకే పరిమితం' వార్తకు స్పందించి సోమవారం సగంలో నిలిచిన పూర్ణపాడు లాబేస్ బ్రిడ్జిని సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు కలసి పరిశీలించారు. ఈ వంతెన వేసవి లో జనవరి నుండి జూన్ నెలలోపు పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి హామీ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని వేసవిలో పూర్తి చేయకపోతే మరలా యధాస్థానానికి వంతెన పనులు పూర్తికాక నిలిచిపోతుందని వారు ఆవేదన చెందారు. ఈనెల 25వ తేదీ లోపల పనులు ప్రారంభించాలని లేనిచో కొమరాడ తాలూకా కార్యాలయం ఎదుట అన్ని సంఘాలు కొమరాడ ఏటువద్దు గ్రామాలు ప్రజలు కలసి ఆందోళన చేపట్టదామని సిపిఎం నాయకులు సాంబమూర్తి తెలిపారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గిరిజన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కనుక వెంటనే డిప్యూటీ సీఎం గిరిజన మంత్రి రాజన్న దొర స్థానిక ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి స్పందించి పనులు జరిగే విధంగా నిధులు మంజూరు చేయించాలని వారు కోరారు.

# చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలు ప్రదర్శన



**గంట్యాడ, మార్చి 20 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మిల్లెట్స్ మహోత్స వంలో భాగంగా మండలంలో మహిళా సమాఖ్య ఆఫీస్ వద్ద వెలుగు ఏపీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిల్లెట్స్‌తో తయారుచేసిన వంటకాల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వంటకాల పోటీల్లో గ్రామ సంఘం ఈసీ సభ్యులు వివఓలు మహిళా సంఘ సభ్యులు వివిధ రకాల చిరుధాన్యాలతో తయారుచేసిన వంటకాల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో భవాని ఐసిడిఎస్ సిడిపిఓ పాల్గొని ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి మదనాపురం వివో ఏకి రెండో బహుమతి కొటారుపల్లి వివోఏకి మూడో బహుమతి లక్కిడం వివోఏకి ఇచ్చారు. పై ముగ్గురిని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏపీఎం సైలేష్, సీసీలు చినబాబు, ముత్యాల నాయుడు, గౌరీశ్వరి, అచ్చంనాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ వాసు, అకౌంటెంట్ దేవుడమ్మ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలి

## విజయనగరం ఆర్‌డిఓ సూర్యకళ



**నెల్లిమర్ల, మార్చి 20 ప్రభాతవార్త :**
ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఈ నెల 30న జరుగునున్న శ్రీరామనవమి ఉత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు ప్రణాళిక బద్దంగా సమిష్టి కృషి చేయాలని విజయనగరం రెవెన్యూ డివిజినల్ అధికారిణి సూర్యకళ సూచించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సోమవారం రామతీర్థంలో ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇఓ డివివి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్‌డిఓ సూర్యకళ హాజరై ఉత్సవ నిర్వహణలో వివిధ శాఖల అధికారుల పాత్ర, విధులు గురించి చర్చించారు. గత ఏడాది జరిగిన ఉత్సవాలను ఆధారంగా తీసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వారిని అవసరమైన టెంట్ హౌస్ ఏర్పాట్లు, మంచి నీరు, మజ్జిగ సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదే రోజు దేవస్థానంలో దర్శనానికి కూడా భక్తులు అధిక సంఖ్య రానున్నందున క్యూలైన్‌లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.ముత్యాల తలంబ్రాలు పంపిణీలో తొక్కిసలాట జరుగకుండా పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలని సూచించారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లును కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇఓ ప్రసాదరావుతో పాటు తహసీల్దార్ కెవి రమణరాజు, ఎస్ఐ పి.నారాయణరావు, ట్రస్టుబోర్డు సభ్యులు తిరుమరెడ్డి శ్రీనివాసరావు, దాట్ల సత్యనారాయణరాజు, ధవళ లక్ష్మణరావు, రామతీర్థం సేవా పరిషత్ అధ్యక్షుడు వివిఎస్ఆర్ ప్రసాద్ (జ్యోతి ప్రసాద్),మాజీ సర్పంచ్ కంచరాపు రాము, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు,రామ్‌గోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ టాలెంట్ టెస్ట్‌లో

# మండల టాపర్‌గా సాయి చరణ్ తేజ



**కొత్తవలస, మార్చి 20 ప్రభాతవార్త :**
భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ ఎస్ యు ఐ) ఆధ్వర్యంలో వాగ్దేవి విద్యాసంస్థల్లో నిర్వహించిన పదోతరగతి టాలెంట్ టెస్ట్‌లో సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన లెంక సాయి చరణ్ తేజ 88 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని ఎన్ఎస్‌యుఐ సభ్యులు తెలిపారు. ద్వితీయ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన కే. జస్వంత్ దేవ్ రామ్, సూర్యోదయ హై స్కూల్ కు చెందిన పి .గణేష్ సంయుక్తంగా 86 మార్కులతో నిలిచారని,తృతీయ స్థానంలో ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన పి. పవన్ కుమార్, ఓపి జిందాల్ భారతి విద్యా మందిర్ కు చెందిన లోడ యోగేంద్ర, అమరావతి పాఠశాలకు చెందిన ఎల్. జస్వంత్ 85 మార్కులు సాధించారని, నాలుగో స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వియ్యంపేట కు చెందిన ఆర్. లీల ప్రశాంత్, వైజయంతి హై స్కూల్ కు చెందిన కే .అలేఖ్య, విద్యా వికాస్ పాఠశాల కు చెందిన ఎం. ఈషాక్ 84 మార్కులతో నిలిచారని వీరికి త్వరలోనే మెమొంటోస్ అందజేస్తామని తెలియజేశారు.

## సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, మార్చి 20, (ప్రభాతవార్త)

సోమవారం ఉదయం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ సమావేశ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి రోజా పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ఆర్ నిధులతో వార్డు అభివృద్ధికి సహకరించాలి



లంకెలపాలెం, మార్చి 20, (ప్రభాతవార్త)

ఎన్టీపీసీ గ్రూప్ జనరల్ మేనేజర్‌ని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి వార్డులో సమస్యలు, సీఎస్ఆర్ నిధులతో హోమియోపతి క్యాన్సర్ ఆసుపత్రికి ధర్మశాల నిర్మించాలని, చుట్టుపక్కల గ్రామాలకు స్కూల్స్‌లకు కంటి పరీక్షలు నిర్వహించాలని, స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని వార్డులో గల శ్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని, లైబ్రరీ, స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని, అలాగే అగనంపూడి జూనియర్ కాలేజీకు పిల్లలు కూర్చోవడానికి బల్లలు ఇవ్వాలని, గొల్లపేట గ్రామానికి శుద్ధి మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎన్టీపీసీ జీఎం సంజయ్‌సింహను కోరారు.

## ఎన్టీపీసీ సారథ్యంలో గ్రామీణ క్రీడా పోటీలు



లంకెలపాలెం, మార్చి 20, (ప్రభాతవార్త)

ఎన్టీపీసీ సారథ్యంలో గ్రామీణ క్రీడా పోటీలు లంకెలపాలెం హైస్కూల్లో ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీపీసీ సీజీఎం సిన్హా హాజరయి బాలుర, బాలిక విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్ పోటీలు ప్రారంభించారు. మండలంలోని హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని ఎంపి ఎంవివికి వినతి



ఆరిలోవ, మార్చి 20, (ప్రభాతవార్త)

స్థానిక 10వ వార్డు దైరీఫారం, రాజీవ్ నగర్ జాతీయ రహదారి వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఎపిఐఐసి డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, 10వ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు కలిసి విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో విశాలాక్షినగర్ ఎదురుగా దైరీఫారం ఏరియాలో బస్‌స్టాప్ ఉండేది, అయితే ఆ బస్‌స్టాప్‌ను తొలగించి జీవీఎంసీ మెకానిక్ షెడ్ ఏర్పాటు చేయడంతో అటు వైపుగా ప్రయాణించే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని, ఆర్టీసీ బస్సు ఎక్కువల్సిన ప్రయాణికులు బస్‌స్టాప్ లేకపోవడంతో సిగ్నల్ వద్ద ఆగి ఉన్న బస్సులు ఎక్కి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రాజీవ్‌నగర్ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని వినతిప త్రంలో కోరారు.

## నేడు నూకాంబిక జాతర



ఆరిలోవ, మార్చి 20, (ప్రభాతవార్త)

పాత దైరీఫారం వెటర్నరీ కాలనీలో వెలసిన శ్రీ నూకాంబిక ఆలయ జాతర మంగళవారం జరగనుంది. పరిసర ప్రాంతాలకు ఆరాధ్య దైవంగా గుర్తింపు పొందిన అమ్మవారి జాతరను ఏటా ఐదు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈనెల 17వ తేదిన ప్రారంభమైన ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. అమ్మవారికి మంగళవారం ఉదయాన్నే ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. మార్చి 28వ తేదిన మారువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

## 22న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు ఉగాది పురస్కారం




జగదాంబ, మార్చి 20, (ప్రభాతవార్త)

ఈనెల 22వ తేదిన సాయంత్రం 6 గంటలకు శోభకృత్‌నామ సంవత్సరం ఉగాది రోజున సాయిప్రియ రాగప్రభ సాంస్కృతిక సంస్థ 10వ వార్షికోత్సవ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరిజాశంకర్ పాత్రో కార్యదర్శి సూర్య ప్రభల సారథ్యంలో గత 30 సంవత్సరాలుగా మహానగర విశాఖలో ఆధ్యాత్మిక సాంస్కృతిక, సామాజిక రంగాల అభివృద్ధికి శ్రీకారం లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ను ఉగాది పురస్కారాన్ని అందజేస్తున్నారని తెలిపారు.

## ఏపి బాడీ బిల్డింగ్ కాంపిటేషన్‌లో పాడేరుకు చెందిన గిరిజన యువకులకు ద్వితీయ, తృతీయ బహుమతులు

### ఆంధ్రప్రదేశ్ బాడీబిల్డింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

### అల్లూరి జిల్లా సెక్రటరీగా కొట్టగుల్లి సుబ్బారావు నియామకం



పాడేరు, మార్చి 20,(ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ బాడీబిల్డింగ్ అసోసియేషన్ 23వ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన బాడీబిల్డింగ్ కాంపిటేషన్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం బాడీ కేర్ జిమ్ కోచ్ కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో కిముడు సూర్యప్రకాష్ 55 కేజీల విభాగంలోనూ లకే శశిపాత్రుడు 65 కేజీలు విభాగంలోనూ వీరిద్దరూ పాల్గొని చక్కటి ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో చక్కటి ప్రతిభను ప్రదర్శ చడంలో బాడీబిల్డింగ్ కాంపిటేషన్ ప్రదర్శనలో ద్వితీయ, తృతీయ స్థానాల్లో సూర్యప్రకాష్, శశిపాత్రుడు గెలుపొందారు. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ పౌండర్ మరియు ప్రెసిడెంట్ గురునాధ రావు, సెక్రటరీ స్వామినాయుడు,రాము ఆధ్వర్యంలో జరిగాయి. ఈ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గురు నాధరావు (ఫౌండర్), కార్యదర్శిగా స్వామినాయుడు, రాము, అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి రాష్ట్ర అసోసియేషన్ సెక్రటరీగా కొట్టగుల్లి సుబ్బారావును నియమించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం చెందిన వ్యాపారులు, వివిధ రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని పాడేరు నుండి వెళ్లి బాడీబిల్డింగ్ ప్రదర్శన చేసిన యువకులను అభినందించారు.



## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాగజగదీష్



అనకాపల్లి, మార్చి 20, (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయాన్ని పురస్కరించుకొని సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలుసుకొని పుష్పగుచ్ఛం అందించిన తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ అభినందనలు తెలిపారు. నాగజగదీష్ మాట్లాడుతూ టెలి కాన్ఫరెన్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో మీరు అందించిన సూచనలు సలహాలు తీసుకుని అభ్యర్థి విజయానికి అందరూ సమన్వయ కృషితో ముందుకు వెళ్లి అత్యధిక మెజార్టీ సాధించామని పిడిఎఫ్‌తో మీరు తీసుకున్న నిర్ణయం వల్ల రెండో ప్రాధాన్యతను ఓటు కలిసొచ్చిందని అలాగే అభ్యర్థి చిరంజీవిరావుగా కలిసి వచ్చిందని అన్నారు. నాగజగదీష్‌తో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొణ్ని బాలాజీ చంద్రబాబుకు శాలువాతో సత్కరించారు.

## దళిత శాసన సభ్యులపై దాడిని ఖండిస్తూ నిరసన



గాజువాక, మార్చి 20, (ప్రభాతవార్త)

పశ్చిమనియోజకవర్గం శాసన సభ్యులు గణబాబు ఆదేశాలతో అసెంబ్లీలో సోమవారం అధికార ధౌర్జన్యంగా తెలుగు దేశం పార్టీ దళిత శాసన సభ్యుల పైన వైసీపీ ఎమ్మెల్యేలు దాడికి నిరసనగా పార్టీ ఖాళికి ప్రాంత తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకాశ్‌నగర్ ఏడు గుళ్ల వద్ద డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాలివేర సీతారాం, కాకి పోలిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, నక్క లక్ష్మణరావు, రామ్మోహన్‌నాయుడు, మజ్జి సోమేష్, మాలినాయుడు, రాజమణి, జయశంకర్, మూత శ్రీను, మితిరెడ్డి శంకర్, పోతాబత్తుల శ్రీను, హరి, త్రినాధ్, కోరిబిల్లి రాము, చైతన్య, దుర్గారావు, కామరాజు, శ్రీధర్, చంద్రశేఖర్, పిల్లిరమణమ్మ, శ్రీను, కైలాష్, జయరాం, కోటీశ్వరరావు, నర్సింగ్‌రావు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్మశానవాటికలో సోలార్ లైట్లు ఏర్పాటు



ఆరిలోవ, మార్చి 20, (ప్రభాతవార్త)

స్థానిక 13వ వార్డు శివాజీనగర్-2 (40 గజాలు) వద్ద గల హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశానవాటిక ప్రాంగణంలో సోమవారం గ్లోబల్ సోషల్ సర్వీస్ సొసైటి హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ సహకారంతో వార్డు అధ్యక్షులు కె.ఎల్.సత్యనారాయణ ఆధ్వర్యంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వైకాపా నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో వ్యవస్థాపక మనస్తత్వం

### అభివృద్ధి కార్యక్రమం అమలు జరుగుతోంది

### జిల్లా సైన్సు ఆఫీసర్ కప్పల ప్రసాద్



పాయకరావుపేట, మార్చి 20 (ప్రభాతవార్త)


యువత ఉద్యోగాలు చేసే స్థాయినుండి ఎదగాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవిద్యాశాఖ ఆధ్వర్యంలో ఎసిసిఇఆర్‌టి అలాగే సమగ్రశిక్షసహకారంతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా విద్యార్థినులచే వ్యవస్థాపక మనస్తత్వం అలవాటు చేయాలనే దృక్పధంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాఠశాలలో ఈ వ్యవస్థాపక మనస్తత్వం అభివృద్ధి కార్యక్రమం అమలుచేస్తున్నట్లు జిల్లాసైన్సుఆఫీసర్ కప్పలప్రసాద్ తెలిపారు. ఈ విద్యాసంవత్సరం అనకాపల్లి జిల్లాలో ఈ ప్రత్యేక కార్యక్రమం 215 పాఠశాలల్లో 375మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి తద్వారా 9వ తరగతి చదువుతున్న 13వేల 151మంది విద్యార్థులను దీనిలో భాగస్వామ్యం జరిగినట్లు తెలిపారు. ఈరోజు జిల్లాస్థాయిలో ప్రాజెక్టు ఎక్స్‌పోను జీవీఎంసి మెయిన్‌పాఠశాలలో నిర్వహించగా జిల్లాసైన్సుఆఫీసర్ కప్పలప్రసాద్ పాటుగా ఎపిఎంఎ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎంహరిబాబు పరిశీలకులుగా వ్యవహరించారు. పిల్లల భవిష్యత్తు ఉత్తమస్థాయిలో ఎదగడం ఆనందంగా ఉందని ఎన్ ఎ పి ఎక్స్ మినరల్ ఎంఎంఎ కాలేజీ ప్రొఫెసర్ హరిబాబు అన్నారు. జిల్లానుండి 139 పాఠశాలలు 403ప్రాజెక్టులు చేయగా వాటినుండి 10 ఉత్తమప్రాజెక్టులు ఈ జిల్లాస్థాయి ఎక్స్‌పోకు అర్హత సాధించినట్లు తెలిపారు. వీటిలో రెండు ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అనకాపల్లి జిల్లానుండి జెడ్పీహెచ్ఎస్, చెట్టుపల్లి అలాగే ప్రభుత్వహైస్కూలు, పాయకరావుపేట స్కూల్లో రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయని ఇంఎడిపి జిల్లామేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఎంప్రసాద్, రుక్మిణీశరారం, హెచ్ఎం బ్రహ్మజీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డేను పురస్కరించుకుని మండల కేంద్రాలలో నిరసనలను జయప్రదం చేయండి

నక్కపల్లి, మార్చి 20 (ప్రభాతవార్త)

పత్రికాస్వేచ్ఛను కాపాడాలని పత్రికారంగఅస్తిత్వాన్ని పరిరక్షించాలని పాత్రికేయుల వృత్తివేతనా భద్రతలను హక్కులను పరిరక్షించాలని పాత్రికేయులపై దాడులు అరికట్టాలని కోరుతూ ఐజెయు పిలుపుమేరకు ఏపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో ఉమ్మడివిశాఖజిల్లా యూనిట్ సమక్షంలో అన్ని ప్రెస్‌క్లబ్‌ల పరిధిలో మండలకేంద్రాలలో ఈనెల 23వ తేదిన సేవ్ జర్నలిజం డే, పురస్కరించుకుని నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని యూనిట్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు స్వామి, జోగినాయుడు కోరారు. స్వయంగా పాత్రికేయుడిగా పనిచేసి ఎన్నోరచనలు చేసిన అమరవీరుడు సర్దార్ భగత్‌సింగ్ ఆయన సహచరులు అమరులు రాజగురు సుఖదేవ్ దేశమాత స్వేచ్ఛకోసం ధైర్యంగా ఉరికంబాన్ని ముద్దాడి ఆత్మబలిదానం చేసిన మార్చి 23వ తేదిన వారి పోరాటస్ఫూర్తితో సేవ్‌జర్నలిజం డే, పాటించాలని ఐజెయు నిర్ణయించినట్లు తెలిపారు. చెన్నై ప్లీనరీలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని విస్తతస్థాయిలో అమలుచేయాలని చండీఘర్‌లో జరిగిన జాతీయకార్యవర్గసమావేశం పునరుద్ఘాటించిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్య మనుగడకు జర్నలిజాన్ని పాత్రికేయులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ముఖ్యంగా ఉందని ఐజెయు దృఢంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ అంశాన్ని సాంసమాజం ముందు ఉంచడానికి వారి మద్దతు సమీకరించడానికి సేవ్‌జర్నలిజం డే,,కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. సభలు, సెమినార్లు, నిరసన ప్రదర్శనలు ఇంకా వినూత్నంగా వివిధరూపాలలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు, నేషనల్‌కౌన్సిల్ కౌన్సిల్ సభ్యులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, క్షేత్రస్థాయి పాత్రికేయులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏపియుడబ్ల్యుజె రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎంరాంబాబు, ఏపీఈఎంజేఏ రాష్ట్రకార్యదర్శి చింతకిషోర్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు రామకోటి, ఏపీఈఎంజేఏ రాష్ట్రకార్యకార్యవర్గ సభ్యుడు రాజేష్, ఏపీఈఎంజేఏ జిల్లాఅధ్యక్షులు జగదీష్, జిల్లా కార్యదర్శి వనరాజు, జిల్లా అక్రిడేషన్‌కమిటీ మెంబర్ కొరాడ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బాలికలు ఆరోగ్యం, బాల్యవివాహాలు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన




పాడేరు, మార్చి 20,(ప్రభాతవార్త)

పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పాడేరు మండలం లగిశపల్లి,జికెవీధి ఆశ్రమ పాఠశాలల్లో బాలికలకు ఆరోగ్యం పట్ల, బాల్య వివాహాలు పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల, పోషక ఆహారం,రక్తహీనత తదితర వాటి గురించి బాలికల్లో అవగాహన కల్పించారు. అనంతరం బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, అల్లూరి జిల్లా ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి,పాడేరు ఐసిడిఎస్ పిఒ పి.గ్రేస్‌రాణి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.


## విశాఖకు మెట్రో రైలు లేనట్లేనా?



విశాఖపట్నం, మార్చి 20, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎటువంటి ప్రతిపాదన లేదని కేంద్ర మంత్రి హర్దీప్ పూరి తెలిపారు. రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధాన మిస్తూ విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ మంజూరు కోసం ఏపీ ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదన చేయలేదన్నారు. సవివరంగా మెట్రో రైలు విధానం 2017 ప్రకారం మెట్రో రైలు డీపీఆర్ మళ్లీ సమర్పించలేదన్నారు.

## జి-20 సదస్సు సందర్భంగా యోగ తరగతులు నిర్వహణ



విశాఖపట్నం, మార్చి 20, (ప్రభాతవార్త)

ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జి-20 సదస్సు సందర్భంగా యోగ తరగతులను నిర్వహిస్తున్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు సోమవారం ఉదయం 5.30 నిమిషాలకు వుడా పార్కు ఎంజీఎం పార్కు, సాగర్‌నగర్ బీచ్ సెంట్రల్ పార్కుల్లో యోగా తరగతులు నిర్వహించబడునని తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం



అగనంపూడి, మార్చి 20, (ప్రభాతవార్త)

జీవీఎంసి 85వ వార్డు అగనంపూడి, పినమడక నివాసి అండిబోయిన రమణ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసి నర్సహిత చారిటబుల్‌ట్రస్టు సభ్యులు, కొంత వందించి సహాయంతో పోగుచేసి రూ.20లు ఆర్థిక సహాయంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు జనసేన ఎన్‌ఆర్టీ గవర సోమశేఖర్‌రావు, ట్రస్టు ప్రధానసలహాదారు పట్టాభిరాం అప్పారావుల చేతుల మీదుగా బాధితుని కుటుంబానికి సోమవారం ఉదయం అందజేసారు. ఈ వితరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాలాపు అచ్చిబాబు,ట్రస్టు వ్యవస్థాపక ఛైర్మన్ గుడేపుశీల గజేంద్రరావు, ప్రతినిధులు కడిమి హనుమంతరావు, మారా మస్తాన్‌రెడ్డి, పుట్టానరేష్, లక్కరాజారాము, పి.నరేష్ పాల్గొన్నారు.

## ఫార్మాసిటిలో అనధికార బోర్ల తవ్వకాలు నిలిపివేయాలి



పరవాడ, మార్చి 20, (ప్రభాతవార్త)

ఫార్మాసిటీలో అనధికార బోర్ల తవ్వకాలు నిలిపివేయాలంటు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ స్పందనలో ఫిర్యాదు చేశారు. సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటరమణకు ఫార్మాసిటీలో జీవీఎల బోర్లు నిర్మాణం చేసిన బోర్‌వెల్సును వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఫార్మాసిటీలో నిబంధనలు మేరకు ఏక్కడ ఎటువంటి బోర్ బావుల తవ్వకాలు చేపట్టరాదని ఉందని అయినప్పటికిని రాంకీ మెండి వైభరితో ఫార్మా పరిశ్రమల రెండు ల్యాండ్ ఫిల్ దగ్గరలో జీవీఎల్ బోర్ వెల్ ఏర్పాటు చేశారని దీనిపై చర్యలు చేపట్టాలని తాము ఫిర్యాదు చేసామని అన్నారు. ఇప్పటికే ఫార్మా సిటి కారణంగా తాడి, తానాం, పరవాడ, బొద్దపువానిపాలెం గ్రామాల్లో తీవ్రమైన కాలుష్యం నెలకొందని అన్నారు. ఫార్మా వ్యర్థాల కోసం రాంకీ యాజమాన్యం చేపట్టిన చెరువు తవ్వకాలు పని ఆపివేయాల దానిని మరల చేపట్టడానికి చూస్తున్నారని వీటి పనులు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్‌ను డిఆర్ఓ ద్వారా కోరామని తెలిపారు.

## బొద్దపువానిపాలెంలో ప్రారంభానికి సిద్ధమైన దుర్గాంబ ఆలయం



పరవాడ, మార్చి 20, (ప్రభాతవార్త)

బొద్దపువానిపాలెంలో ప్రారంభానికి నూతనంగా నిర్మించిన దుర్గాంబ ఆలయం సిద్ధమయ్యిందని సర్పంచ్ బొద్దపు శ్రీను వాసరావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బొద్దపు వానిపాలెంలో నూతనంగా నిర్మించిన దుర్గాంబ ఆలయంను ఈనెల 23వ తేదీ గురువారం ప్రారంభించనున్నామని తెలిపారు. దుర్గ మాంబ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమను 26రోజుల పాటు నిర్వహణ చేపట్టనున్న చర్యలు చేపట్టామని అన్నారు. ఉగాది రోజున ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు ప్రారంభించి హోమాలు నిర్వహిస్తు గురువారం అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరుతున్నానని అన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నర్సీపట్నం-II బ్రాంచ్-03831
సీతంపేట మెయిన్ రోడ్డు, కృష్ణా బజార్, నర్సీపట్నం, ఎపి-531116. ఫోన్: 08932-226077

[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, అందరి రూల్ 3 తో కలిపి చదువబడును సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 26/10/2022న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి రూ. 8,58,971.07 (అక్షరాల ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు ఏడు పైసలు) మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)/హామీదారు(లు): M/s. శ్రీ లక్ష్మీ కాస్మెటిక్ అండ్ ఫ్యాన్సీ స్టోర్స్ ... వారిని కోరడమైనది.

రుణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని 14-03-2023 న తేదీన స్వాధీనపరచుకున్నారని రుణగ్రహీతలకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నర్సీపట్నం-II బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 8,58,971.07 (అక్షరాల ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మరియు ఏడు పైసలు) + వడ్డీ మరియు ఇతర ఛార్జీల కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి రుణగ్రహీత(లు) దృష్టిని ఆకర్షించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం-1: (నర్సీపట్నం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 2100/2016 ప్రకారం శ్రీమతి దుర్గం వెంకట లక్ష్మికి చెందిన ఆస్తి). విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం సబ్ డివిజన్, మాకవరపాలెం మండలం, బూరుగుపాలెం పంచాయితీ, బూరుగుపాలెం గ్రామం, 32 వార్డు, 32 బ్లాక్, ... సర్వే నెం. 44, డి.నెం.3-41, ... 215.33 చ.గజాల ... 80.91 చ.మీ. ... హద్దులు: తూర్పు: ..., దక్షిణం: ..., పడమర: ..., ఉత్తరం: ...

ఆస్తి నెం-2: (నర్సీపట్నం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 3668/2015 ప్రకారం శ్రీమతి దుర్గం వెంకట లక్ష్మికి చెందిన ఆస్తి). విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం సబ్ డివిజన్, మాకవరపాలెం మండలం, బూరుగుపాలెం పంచాయితీ, బూరుగుపాలెం గ్రామం, సర్వే నెం.349/8 లోని ఎ. 0.13 సెంట్ల మరియు సర్వే నెం.349/7 లోని ఎ. 0.17 సెంట్లు, ... 0.30 సెంట్లు. హద్దులు: ...

ఆస్తి నెం-3: (నర్సీపట్నం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం. 5578/2015 ప్రకారం శ్రీ దుర్గం సత్యనారాయణకు చెందిన ఆస్తి). విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం సబ్ డివిజన్, మాకవరపాలెం మండలం, నర్సీపట్నం మున్సిపాలిటీ, పెదబొడ్డేపల్లి గ్రామం, ... ఫ్లాట్ నెం. 122, ... 62/3, 63, 64/1, 65, 66/1ఎ, 66/1బి, 66/2, 110, 112, 113 ... హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 123, దక్షిణం: ఫ్లాట్ నెం. 135, పడమర: 20 అడుగుల రోడ్డు, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు.

తేది: 14.03.2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## చిట్టివలస ఊరు పేరు గుర్తింపుకు చర్యలు తీసుకోవాలి



భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

చిట్టివలస గ్రామ చరిత్ర, ప్రాముఖ్యత, ప్రాధాన్యతలు వివరించి తెలుపుతూ, చిట్టివలస ఊరు పేరు గుర్తింపుకు చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందనలో విన్నపంలో బల్లా వెంకటరావు, కన్వీనర్, చిట్టివలస గ్రామ రెవెన్యూ డివిజన్ పరిరక్షణ సమితి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టివలసకు గుర్తింపులో భాగం, చిట్టివలస మావూరు పేరు కనుమరుగు కాకుండా తమ సచివాలయం ఆఫీసు నందు డిస్‌ప్లే బోర్డును తగరపువలసగా కాకుండా, చిట్టివలసగాను, ఉత్తర ప్రత్యుత్తరాలలోను, చిట్టివలస గ్రామ రెవెన్యూ డివిజన్ పరిధిలో జరుగు అభివృద్ధి కార్యక్రమాలలోను, పలు అంశాలను పరిశీలించి, వివిధ ఆలోచనలు చేసి వివిధ శాఖల అధికారులకు సిఫారసులు, ప్రతిపాదనలు, ఆదేశాలు ఇచ్చి చిట్టివలస గ్రామప్రజల మనోభావాలను మన్నించి చిట్టివలస ప్రాముఖ్య కాపాడాలని కోరుతూ వినతి పత్రంలో విన్నవించారు.

## భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సౌకర్యాల కల్పనకై వినతిపత్రం

భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



ప్రభుత్వానికి ఇబ్బడిముబ్బడిగా ఆదాయం సమకూర్చే భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కనీస అవసరాలైన టాయిలెట్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భీమిలి డివిజన్ సభ్యులు కోరారు. దీనికి సంబంధించిన వినతిపత్రాన్ని భీమునిపట్నం సబ్ రిజిస్ట్రార్ తులసీదాస్‌కి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, భీమిలి డివిజన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి రోజూ ఎంతో మంది తమ భూముల రిజిస్ట్రేషన్ల కోసం మాత్రమే కాకుండా పెళ్లి రిజిస్ట్రేషన్లు లాంటి వివిధ పనుల మీద ఇక్కడకు వస్తూ ఉంటారనీ, ఇలా వచ్చిన వారికి కనీసం మంచినీరు, టాయిలెట్ల వంటి సౌకర్యాలు లేకపోవడం విచారకరమని అన్నారు. ముఖ్యంగా టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడం వలన రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని వారు చెప్పారు. వెంటనే కార్యాలయ ఆవరణలో ఉన్న టాయిలెట్ల బాగుచేసి, వాటికి తలుపులను ఏర్పాటు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌ను కోరారు. అదే విధంగా రాబోయే వేసవి కాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఎంతో ఆదాయం ఇచ్చే కార్యాలయంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని వారు గుర్తు చేశారు. కావున అధికారులు సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భీమిలి డివిజన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని, ఈ వినతిపత్రం కాపీని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా పోస్ట్ ద్వారా పంపుతామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ భీమిలి డివిజన్ సభ్యులు సూర్య శ్రీనివాస్ ముసునూరి, సన్నీ కాళ్ళ పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఉచితంగా పరీక్షా మెటీరియల్ పంపిణీ



భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ 2023 ఏప్రిల్‌లో జరగబోయే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న 83 మంది విద్యార్థులకు ఉచితంగా పల్లంటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం తాటితూరు మాజీ సర్పంచ్ పల్లంటి రాజేశ్వరి, వారి కుమారుడు శ్యామ్ పరీక్ష మెటీరియల్ను రెండు బ్లూ పెన్నులు, ఒక బ్లాక్ పెన్, ఒక ప్లాంక్, రబ్బరు, స్కేలు ,పెన్సిల్, అన్ని పెట్టుకోవడానికి పౌచ్, అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి శ్యామ్ వారి నాన్న జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు అదే విధంగా ఈ సంవత్సరం కూడా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అందజేశారని, వారికి పాఠశాల తరపున, తల్లిదండ్రుల కమిటీ తరపున, తల్లిదండ్రుల తరపున, కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు టి.ఎస్.వి.ప్రసాదరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సరగడ రవి, గ్రామ యువ నాయకులు గురు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ ఉత్సవాల్లో మంచినీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి

భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



భీమిలి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాల్లో పారిశుధ్యం, మంచినీరుపై ప్రత్యేకదృష్టి పెట్టాలని భీమిలి జోనల్ కమీషనర్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు కోరారు. సోమవారం ఉదయం భీమిలి జోనల్ కార్యాలయంలో కమీషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈనెల 20 నుండి 23వ తారీకు వరకు ఉత్సవాలు జరుగుతాయని, ఈ నాలుగు రోజులు అమ్మవారిని దర్శించుకోవడం కోసం 2 నుండి 3 లక్షల వరకు భక్తులు సుదీర ప్రాంతాల నుండి వస్తారని అన్నారు. అమ్మవారి దర్శనం సమయంలో ఆలయం వద్ద, ఊరేగింపు సమయంలో పురవీధుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఎప్పటికప్పుడు చెత్తను డంప్ చేయడం, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడం చేయాలని అన్నారు. అవసరం అనుకుంటే ఈ నాలుగు రోజులకు పారిశుధ్యం కార్మికులను అదనంగా తెప్పించుకొనే ప్రయత్నం చేయాలని కోరారు. ఎంతో దూరం నుండి వచ్చే భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలిగించకుండా చూసుకోవలసిన భాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. అదేవిదంగా పండగ సమయంలో బంధువులు ఎక్కువగా రావడం వలన మంచినీటి సమస్య ఉంటుందని అన్నారు. అందు కోసం కుళాయిల ద్వారా రెండుపూటలా మంచినీటిని సరఫరా చేయడం, అవసరం అనుకున్న దగ్గర ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసేవిధంగా చేయాలని వినతిపత్రం ద్వారా గంటా నూకరాజు కోరారు. కమీషనర్‌ని కలిసిన వారిలో ఆదర్స్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు, తెలుగు యువత నాయకులు వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.


## కనుమాంలో కుటుంబ ఆరోగ్య కార్యక్రమం

ఆనందపురం, మార్చి 20, ప్రభాతవార్త



ఆనందపురం మండలం కనమాం గ్రామంలో కుటుంబ డాక్టర్ విధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.కె.హరీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఆబోతు అప్పలరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పల్లె ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలనే తలంపుతో ప్రభుత్వ అమలు చేస్తున్నదన్నారు. 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 69 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలింతలు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి పరీక్షలు జరిపారు. గర్భిణులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అంద జేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు తీసుకుంటున్న చికిత్స, వాడుతున్న మందుల వివరాలు అడిగి తెలుసుకుని సూచనలు సలహాలు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలను, స్థానిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తనిఖీలు చేసి పిల్లల ఆరోగ్య క్షేమం అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబ మూర్తి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, మందులు సక్రమంగా వాడాలని కోరారు. ఆరోగ్య పర్యవేక్షకులు టి. కళ్యాణమ్మ, పి.సన్యాసిరావు, సిహెచ్. దుర్గ, శ్యామ్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్.రాములమ్మ, బి.తారకేష్, టి.జ్యోతి, ఆశ కార్యకర్తలు పి. సన్యాసమ్మ, పి లక్ష్మి, ఈశ్వరమ్మ పైలెట్ పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నక్కపల్లి వారపు సంతపాట.. మళ్లీ దేవవరపు కే!



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రాముఖ్యత కలిగిన నక్కపల్లి వారపు సంత వేలంపాట ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను వేలం పాటకు ఎండివో దెందుకూరి సీతా రామరాజు ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పాటకు 29 మంది పాటదారులు పాల్గొనగా నక్కపల్లికి చెందిన శాశ్వత పాట దారులు దేవవరపు కొండలరావు 16,38,000 లక్షలకు ఎక్కువ మొత్తంలో పాడడంతో ఎండివో సీతారామరాజు పాటకు హాజరైన మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి కొండబాబు, ఉపసర్పంచ్ వీసం అప్పలరాజు సమక్షంలో ఖరారు చేశారు. ఈ పాటకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామ కృష్ణ, నక్కపల్లి ఇవో పివిపి రాజశేఖర్ సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, కుమారస్వామి, మూర్తిహాజరయ్యారు.

## ఉద్దండపురంలో ఆధార్ సేవలు ఉపయోగించుకోండి



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

గ్రామస్తుల అవసరాల రీత్యా ఎటువంటి ఇబ్బందులు పడకుండా గ్రామంలో ఉన్న ఆధార్ సేవలను ఉపయోగించుకోవాలని ఎంపిటిసి బచ్చల రాజు సోమవారం కోరారు. గ్రామంలో ఉన్న ఆధార్ సెంటర్‌లో అమలవుతున్న సేవలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరూ ఆధార్‌ని చేయించుకోవాలని ఏ ఒక్కరూ మిగిలి ఉండకూడదని, ఆధార్‌ని లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు ఇబ్బంది వస్తుందని ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు.

## అంగరంగవైభవంగా వేంపాడు నూకాలమ్మ పండుగ

### బారులు తీరిన భక్తులు... ఘనంగా ఏర్పాట్లు





నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

చరిత్ర కలిగిన మండలంలోని వేంపాడు నూకాలమ్మ పండుగ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ పండుగ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ పండుగ ప్రతీ ఏటా కొత్త అమావాస్య ముందు రోజు నిర్వహిస్తుంటారు. దేశంలో ఉన్న ఈ ప్రాంతానికే కాకుండా వేంపాడు చుట్టు ప్రక్కల గ్రామాలైన డిఎల్ పురం, నెల్లిపూడి, అమలాపురం గునుపూడి, చందనాడ, చినదొడ్డిగల్లు ప్రాంతాలకు చెందిన భక్తులు నూకాలమ్మ పండుగను వేంపాడు వద్ద ఉన్న ఆలయం వద్దకే చేరుకుని అమ్మవారికి పూజలు చేస్తారు. సోమవారం తెల్లవారు జామునుంచే వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని క్యూలైన్లలో దర్శించుకున్నారు. ప్రధానంగా మోటారు వాహనదారులు ఈ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది కూడా పెద్దఎత్తున గ్రామపెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేశం నలుమూలల నుంచి కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామానికి వస్తుండగా చెరువు వద్ద ఉన్న అమ్మవారి ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయానికి చేరుకుని పూజలు కుటుంబ సమేతంగా చేశారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. ఈ సందర్భంగా వేలాదిగా వచ్చిన భక్తులకు క్షత్రియ సేవా సంఘం హైదరాబాద్, వేంపాడు ప్రాంతాలకు చెందిన వారు సుమారు 10 వేల మందికి మజ్జిగ, మంచినీరు, లడ్డూ, పులి హెూర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఇడిచెర్ల వైద్యాధికారి కిషోర్‌కుమార్ ముందస్తుగా రామాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి జరిగే తీర్థంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సిఐవి నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శిరీష ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

### నూకాలమ్మను దర్శించుకున్న పలువురు

వేంపాడు నూకాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని నక్కపల్లి మండలానికి చెందిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, డిసిఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పేరాజు (బాబు), మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కళ్లేపల్లి బాబ్జీరాజు, కళ్లేపల్లి నాగుల రాజులతో పాటు పలువురు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆకట్టుకున్న ప్రదర్శనలు...

వేంపాడు నూకాలమ్మ జాతరలో కోలాటాలు, తప్పెడగుళ్ళు, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా విద్యుత్ దీపాలంకరణలు భక్తులను ఆనంద భరితులను చేశాయి. దర్శనాల కోసం వచ్చిన భక్తులకు ఆలయం చుట్టు టెంట్లు, సైడ్ వాల్స్ ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

### భక్తుల్లో సంతోషం...

చరిత్ర కలిగిన వేంపాడు నూకాలమ్మ జాతర సందర్భంగా కొద్ది రోజుల ముందు నుంచే నూకాలమ్మ ఘటాలు, ప్రతీ ఇంటివద్దకు పూజారులు తీసుకెళ్లడం, కుటుంబాల సమేతంగా ఆ ప్రతిమలకు పసుపు, కుంకుమలు ఇచ్చి మొక్కుబడులు చెల్లించడంతో వారితో సంతోషం ఇంతా అంతా కాదు.. అమ్మవారు మా ఇంటిని దర్శించారనే ఆనందంతో భక్తు శ్రద్ధలతో పూజలు చేశారు.

## హమాలీల ఆందోళన

నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త



దీర్ఘ కాలికంగా హమాలీస్ ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరు తూ జిల్లా సివిల్ సప్లై హమాలీస్ జూనియర్ (ఎఐటి యుసి) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నక్కపల్లి సివిల్ సప్లై గోడౌన్ వద్ద నల్ల బాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గోడౌన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, డీలర్స్ వద్దకు తీసుకువెళ్లే సరుకులకు డబ్బు చెల్లించాలని, 13 నెలలుగా ఏరియల్స్ సొమ్ము చెల్లించాలని, పిఎఫ్ మూడు జతల బట్టలు, కుట్టుకులి ఇవ్వాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. సంఘ నాయకులు పి.నారాయణరావు, అల్లాడ సన్యాసి రావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ హమాలీల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల ఆందోళన తప్పదని హెచ్చరించారు. పి.శ్రీనువాసు, పి.నూకయ్య, ఎం.దేవుళ్లు, ఎం.శ్రీను, జె.సతీష్, ఎం.అప్పారావు, పి.బానారావు, పి.లోవరాజు, ఇ.నూకరాజు, డి.లోవరాజు, కె.బాబురావులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి భవనాన్ని కేటాయించండి.. ఎంపీపీ, వైస్ ఎంపీపీకి వినతి



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివారు ఎంఎన్‌బి పాలెంలో అంగన్వాడీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ గొలగాన అప్పలనర్స ఆధ్వర్యంలో సోమ వారం ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ (నారాయణరావు)లకు వినతిపత్రాన్ని అందజేశారు. నిర్మాణంలో ఉన్న భవ నం పూర్తికాకపోవడం, ప్రస్తుతం నడుపుతున్న అద్దె భవనంలో సెంటర్‌ను కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సూపర్‌వైజర్ సత్యవతి,గ్రామ నాయకులు జి.సత్యనారాయణ కార్యకర్త కాసులు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎంపిపి, వైస్ నానాజీలు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సమాచార హక్కు చట్టం పట్ల నిర్లక్ష్యం తగదు



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత సమాచారం కోసం దరఖాస్తు చేసిన నెలల తరబడినప్పటికీ తగిన సమాచారం ఇవ్వకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది దారుణమని మండల కన్వీనర్ పి.వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో అధికారులను అడిగిన సమాచారం ఇవ్వడం లేదని, జిల్లా స్థాయి అధికారులు స్పందించి తక్షణమే నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, లేనియెడల రాష్ట్ర కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

### చేపలు చనిపోవడంపై మత్స్యకారుల ఆందోళన

## పొల్యూషన్ అధికారులకు ఫిర్యాదు -సంఘటన స్థలంలో సిఐ, ఎస్ఐ



నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త





ఉప్పుటేరులో చేపలు చనిపోయిన సంఘటనపై సోమవారం రాజయ్యపేటకు చెందిన మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. రాజయ్యపేట గ్రామానికి సమీ పంలో ఉన్న ఉప్పుటేరులో ఆదివారం కురిసిన వర్షానికి ప్రక్కనే ఉన్న ఔషధ పరిశ్రమ వ్యర్థజలాలను విడిచిపెట్టడంవల్లనే ఉన్న చేపలు చనిపోయాయని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ చేపలు మృతి చెందడానికి ప్రతీ సారి ఔషధ పరిశ్రమ నిర్లక్ష్యమేనంటూ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇ శ్రీనివాస్ సిఐ వి.నారాయణరావు, ఎస్ఐ శిరీషా, తహశీల్దార్ నీరజలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఉప్పుటేరును వారు పరిశీలించగా సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, జి.సోమేశ్వరరావు, సిహెచ్.సోమేశ్వరరావు, పి.రాజు, ఎ.తాతాజీ, బాబ్జీ, పిక్కికోటి, కె.కాని, పిక్కి రమణ, కె.రాజారావు, వార్డు సభ్యులు ఎం.మహేష్‌బాబులు ఫిర్యాదు చేశారు. ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా ఉప్పుటేరులోకి తుఫాన్ వచ్చిన సందర్భంలో విడిచిపెట్టడం వల్లనే చేపలు చనిపోతున్నాయని వారి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్య కారులకు నష్ట పరిహారం ఇవ్వాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు. సంఘటనాస్థలానికి వచ్చిన పొల్యూషన్ కంట్రోల్ ఎఇ శ్రీనివాస్ నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం తీసుకెళ్లారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజయ్యపేట మత్స్యకారులు ఆందోళన చేపట్టారు. విచారణ చేపడ తామని తహశీల్దార్ నీరజ మత్స్యకారులకు తెలిపారు.

## టెన్త్ టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

ఎస్.రాయవరం, మార్చి 20, ప్రభాతవార్త



మండలంలో గల కొరుప్రోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన స్థానిక సీఐ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో మెలిగినప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుతారని, త్వరలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దిశా చట్టంపై అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎం రమణ మాట్లాడుతూ ఇలాంటి నమూనా పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి కూడా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, ప్రజ్ఞా కాలేజ్ ప్రిన్సిపాల్ రాపర్తి రాము, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.బాబ్జి సహాయ కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తరహా దొంగతనాలు...

### తస్మాత్ జాగ్రత్త అంటున్న పోలీస్ శాఖ....




ఎస్.రాయవరం, మార్చి 20, ప్రభాతవార్త

ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులు లావాదేవీలు జరిపేటప్పుడు, దొంగతనానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఎస్.రాయవరం ఎస్బిఐ మేనేజర్‌కు ఎస్ఐపి ప్రసాద్‌రావు సూచించారు. సోమవారం మధ్యాహ్నం ఎస్.రాయవరం ఎస్బిఐ మేనేజర్‌తో ఆయన మాట్లాడుతూ డిక్కీ దొంగతనాలు జరుగుతున్నాయని మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఖాతాదారులకు బ్యాంకులో డబ్బులు విత్ డ్రా చేసినప్పుడు స్కూటీ డిక్కీలో లేదా బైక్ ముందు కవర్లో బ్యాగులతో నగదు ఉంచి మరల ఏదైనా అవసరం కోసం బ్యాంకులోకి వెళ్తే అది పసిగట్టిన దొంగలు దొంగతనాలు పాల్పడుతున్నారని చెప్పారు. అందుచేత ఈ విషయంపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాంకు బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు బ్యాంకుకు వస్తున్న వారిపై నిఘా ఉంచాలని అనుమానాస్పదంగా ఎవరైనా బ్యాంకు చుట్టుపక్కల కనిపిస్తే పోలీసులకు సమాచారమందించాలని సూచించారు.

## నేడు నక్కపల్లి నూకాలమ్మ సంబరం.. భారీ ఏర్పాట్లు





నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

చరిత్ర కలిగిన నక్కపల్లి నూకాలమ్మ వారి సంబరం ఘనంగా నిర్వహించేందుకు పెద్ద గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు. కొత్త అమావాస్య సందర్భంగా నూకాలమ్మ జాతరను నక్కపల్లిలో నిర్వహిస్తూ వస్తుంటారు. ఈ సంబరం మంగళవారం తెల్లవారు జాము నుంచి ప్రారంభం అవుతుంది. భక్తులు తెల్లవారు జాము నుంచే అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి కుటుంబ సమేతంగా దర్శించుకుంటారు. ఈ సంబరం సందర్భంగా నక్కపల్లిలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలంకరణలో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అమ్మవారి ఆలయాన్ని అందంగా నిర్వాహకులు తీర్చిదిద్దారు. ఈ సంబరం పరిష్కరించుకొని పలివెల వీధి, అద్దాల వీధితోపాటు అన్ని ప్రాంతాలు అందంగా తీర్చిదిద్దారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుపై స్పందించిన ఎంపీపీ, వైఎస్ ఎంపీపీ

నక్కపల్లి, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివారు మన బాలవాని పాలెంలో అంగన్వాడీ భవనం లేక ఇబ్బంది పడుతున్నామని ఎంపిపి ఏనుగు పల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీల దృష్టికి సోమవారం ఆ గ్రామస్తులు సూపర్ వైజర్, కార్యకర్త తీసుకొచ్చిన విషయంపై స్పందించిన వారు కేంద్రం ఏర్పాటుకు రంగంలో దిగారు. ఈ విషయాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజులతో చర్చించిన వీసం నానాజీ గ్రామానికి వెళ్లి పెద్దలతో చర్చించి నిర్మాణమైన అంగన్వాడీ భవనంలో సెంటర్ నడుపుకునే పట్టు వారు ఆ భవనానికి సంబంధించిన తాళాలను కార్యకర్త కాసు, సూపర్‌వైజర్‌కు అందజేశారు. సకాలంలో స్పందించిన ఎండివో, వైఎస్ ఎంపిపి నానాజీ, మాజీ ఎంపీటీసీ మనబాల తాతారావు, సర్పంచ్ అప్పల నర్స, జి.సత్యనారాయణ, కార్యదర్శి పివిపి రాజశేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తలను గృహనిర్భంధం



మాడుగుల మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తల ఆయాల న్యాయమైన సమస్యల పరిష్కారం చాలని కోరుతూ. సోమవారం ఛలో విజయవాడ ధర్నాకు వెళ్లకుండా అంగన్వాడీ కార్యకర్తలను ఆయాలను ఇంటి వద్దనే పోలీసులు గృహ నిర్బంధం చేసి వెళ్లకుండా పోలీసులు కాపలా కాయడం దుర్మార్గమైన చర్యని స్థానిక అంగన్వాడి ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి డోకల కుమారి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వెళ్లకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీస్ వారు గృహనిర్బంధం చేయడం అప్రజాస్వామిక సరే చర్యని మండిపడ్డారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఓట్లతో పట్టభద్రులు బుద్ధి చెప్పిన ముఖ్యమంత్రి తీరు మారకపోవడం చాలా హాస్యస్పందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తూ కార్మికుల తమ సమస్యలపై నిరసన చేసే రాజ్యాంగ హక్కును కాల రాస్తుందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పతామన్నారు. మండలంలోని చౌడువాడ ఆర్‌వై అగ్రహారం ఆర్ఎన్ పాలెం విసంతపాలెం ఎడ్లవానిపాలెం గ్రామాల అంగన్వాడి కార్యకర్తలను గృహ నిర్భంధనకు ప్రయోగించారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ గృహనిర్బంధాన్ని ఖండించాలని అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు.

### జివోనెం.1 రద్దు చేయాలని ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టిన

## అఖిలపక్ష నాయకుల అరెస్టు చేయడం దురదృష్టకరం

### చీకటి జీవో వల్ల ప్రజాస్వామ్యానికి విఘాతం -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిముడిదేవి

పాడేరు, మార్చి 20, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ ప్రతిపక్ష పార్టీలు గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలో ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు నిర్వహించకుండా అప్రజాస్వామికంగ ప్రవేశపెట్టిన జీవో నెం.1ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిముడు దేవి డిమాండ్ చేశారు. ఈ జిఓ వలన ప్రజలు తమ సమస్యల పట్ల శాంతియుతంగా ర్యాలీలు, రోడ్‌షోలు, సభలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టడం నేరమా? అని ఆమె ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష శాసనసభ్యులు దాడులు చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చన్నారు. ఈ ఘటన గతంలో బీహార్ అసెంబ్లీలో జరిగిన దృశ్యాలను గుర్తుకు తెస్తుందన్నారు. వినాశకారే! విపరీత బుద్ధిలా అసెంబ్లీలో అధికారపక్ష సభ్యుల ఆగడాలు ఉన్నాయన్నారు. నిన్న తిరువూరులో జరిగిన సీఎం సభలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు సీఎం ఫోటో ఉన్న ఐడి కార్డులు ధరింపజేయడం సమంజసం కాదన్నారు. ఈ ఘటన పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిస్తున్నారన్నారు. పోలీసు యూనిఫామ్‌కు విలువ తగ్గుతుందని కిముడు దేవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మీద తమే భయం తో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో అనే భయంతో తాము తప్ప మరి ఎవ్వరూ ఇలా సభలు చెయ్యకూడని ఇలాంటి నిర్ణయం తీసుకుందనీ దేవి ఆరోపించారు.



## వర్షం పడితే...

దేవీపట్నం, మార్చి 20 ప్రభాతవార్త

దేవీపట్నం మండలం పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపు పునరావాస కాలనీ అయిన కృష్ణుడుపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించారు. కాలనీ వద్ద వర్షం పడితే మాత్రం 1వ రోడ్డు 32 రోడ్డు సబ్ రోడ్డు ఎన్నున్నా అన్ని డ్రైనేజీ నీరు కిందికి వెళ్ళకుండా నిర్వాసితుల గృహాల్లోకి అవతలలోకి వెళ్లిపోతున్నాయి ఇప్పటివరకు ఒకటికి పదిసార్లు పరిస్థితి ఇది అని చెప్పిన రేపు మాపు అంటూ కాంట్రాక్టర్లు కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు. దీనిపై ప్రత్యేకంగా 3నెలల క్రితం స్పెషల్ కమిషనర్ ప్రవీణ్ ఆదిత్యకి అధికారికంగా వందమంది చూస్తుండగా కంప్లైంట్ లెటర్ పూర్వకంగా జనసేన పార్టీ నాయకులు ఇచ్చినా నేటికి ఆయన వద్దలేదు వీరి పరిష్కరం లేదని వాపోతున్నారు. నిర్వాసితుల గోడుని వినటానికి వారికి న్యాయం చెయ్యటానికి ఏ అధికారులు ముందుకు రావడంలేదని ప్రజా ప్రతినిధులు ఉన్నారో అర్థం కాని పరిస్థితుల్లో నిర్వాసితులు వున్నారు. గొప్పలు చెప్పుకోవటానికి మాత్రం పునరావాస కాలనీల్లో సకల సౌకర్యాలు ఉన్నాయని పూర్తి స్థాయిలో పాక్షికంగా చేశామని చెప్పే ప్రజా ప్రతినిధులు వారికి జేబీలు కొట్టడానికి అధికారులు తప్ప సమస్యలు పరిష్కరానికి మాత్రం లేరని చెప్పాలా అనే విధంగా ఉందని అధికారులు డ్రైనేజీ లోతులు అడుగున్నర, రెండు అడుగుల తూరలను వేస్తే నీరుకాని, వ్యర్థం కానీ ఎటు పోతాయో ఏ ప్లాన్ వేసిన ఇంజనీరికిగా క్లారిటీ ఉండా అనే పరిస్థితి ఇక్కడ నెలకొందని ఎన్ని సార్లు చెప్పిన ఇప్పటికి చర్య తీసుకున్నట్లు కాని పరిష్కారం చేసిన దాఖలు కాని లేవని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకుని సమస్య పరిష్కరానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నారు.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం

మధురవాడ, మార్చి 20 ప్రభాతవార్త



సమస్త జీవజాలానికి, చెట్టూ చేమకు (ప్రాణాధారమైన నీటిని ప్రతి ఒక్కరూ ప్రాణప్రదంగా చూసుకోవాలని బి. రఘువీర పేర్కొన్నారు. స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇండో అమెరికన్ వాటర్ సిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బి.రఘువీర ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 60 కోట్ల మంది తీవ్ర నీటి ఎద్దడితో దురవస్థల పాలవుతున్నారని, 2030 నాటికి అందుబాటులోని నీటికంటే అవసరాలు రెండింతలు అధికం కానున్నాయని, ఈ నీటికొరతను నివారించడానికి ప్రతి పౌరుడూ జల సంరక్షణ కోసం తమవంతు తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. నీటి శుద్ధీకరణ ప్రక్రియ గుర్చి వివరిస్తూ, క్లోరినేషన్ వల్ల దుష్ప్రభావాలు, క్లోరినేషన్ బదులుగా నీటి శుద్ధీకరణకు అతినీలలోహిత కిరణాలు (అల్ట్రా వయిలెట్), ఓజోన్ (ఓ3), హెచ్2హెచ్ (హైడ్రోజన్ పెరాక్సైడ్) వంటి వాటిని ఉపయోగించే ప్రక్రియలు గుర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌లో ఇటువంటి ప్రత్యామ్నాయ ప్రక్రియలపై కృషి చేయాలని ఆయన సూచించారు. వర్షపు నీటి సంరక్షణ ద్వారా భూగర్భ జలాల నాణ్యత, పరిమాణాలను మెరుగు పరుచు కోవచ్చన్నారు. కళాశాల డైరెక్టర్ డా.ఎమ్.శశిభూషణ రావు జల దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నిత్యావసరమైన నీటి కోసం నేటికీ గ్రామాల్లో వివాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలకు ఆస్కారం లేకపోలేదని అన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ నీటి సారాంశం తెలిసిన వారికి ప్రతీది తెలుసునని అన్నారు. సనాతన ధర్మం, భగవద్గీతలో వివరింపబడిన నీటి ప్రాముఖ్యత గుర్చి ఆయన విశ్లేషించారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని అభినందించారు. కళాశాల ఉప ప్రధానాచార్యులు సి.హెచ్.వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల వృద్ధి కోసం సీతం ఎంతో కృషి చేస్తుందని, రఘువీర వంటి ప్రముఖ వ్యక్తుల నుండి నేర్చుకోవలసిం ఉందని విద్యార్థులకు సూచించారు. సివిల్ విభాగాధిపతి, ఈ సంవత్సర ప్రపంచ నీటి దినోత్సవం నేపథ్యం ఏక్సెలరేటింగ్ చేంజ్ (మార్పును వేగవంతం చేయు) గుర్చి వివరిస్తూ నీటి, పారిశుద్ధ్య సంక్షోభాన్ని పరిష్కరించి, స్థిరమైన వ్యవసాయం, నీటి నిర్వహణ ప్రాముఖ్యత గుర్చి మనం మరింత తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమం అనంతరం నీటి పరిరక్షణ నేను ప్రతిరోజు నీటిని సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను దానిని తెలివిగా ఉపయోగించుకుంటానని దానిని వృధా చేయనని నేను చేయగలిగిన ప్రతి చుక్కను, వారంలోని ప్రతి రోజు, సంవత్సరం మొత్తం ఆదా చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంత ఉపయోగకరమైన కార్యక్రమం నిర్వహించినందుకు సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు కళాశాల వైస్ ప్రిన్సిపల్ బొత్స సత్యనారాయణ, సెక్రెటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి అభినందించారు.

## ఎన్ఏడి బ్రిడ్జ్ క్రింద రోటరీలోకి భారీ వాహనాలు ప్రవేశించరాదు

మాధవధార, మార్చి 20 ప్రభాతవార్త



ఎన్ఏడి బ్రిడ్జి కింద మార్గంలోకి భారీ వాహనాలు రాకూడదని బస్సులు, లారీలు లాంటి భారీ వాహనాలు విధిగా ఎన్ఏడి బ్రిడ్జిపై నుండి ప్రయాణం సాగించాలని కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు తెలిపారు. బస్సులు లారీలు లాంటి భారీ వాహనాలు బ్రిడ్జి పైనుంచి విధిగా ప్రయాణం సాగించాలని మోటార్ సైకిళ్లు ఆటోలు లాంటి చిన్న వాహనాలు బ్రిడ్జి క్రింద రోటరీ మార్గంలో ప్రయాణించాలని సూచించే బోర్డ్ ఎన్ఏడి బ్రిడ్జి నలువైపులా ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు వాటిని గమనించి వాటి ప్రకారం ప్రయాణం సాగించాలని తెలిపారు. బ్రిడ్జి కింద నుంచి భారీ వాహనాలు ప్రయాణం చేయడానికి వీలు లేకపోవడం వల్ల అవి బ్రిడ్జి కింద నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నాయని బ్రిడ్జికి డామేజ్ చేస్తున్నాయని అన్నారు. కాబట్టి భారీ వాహనదారులు తమ వాహనాలను ఎన్ఏడి బ్రిడ్జిపై నుండే ప్రయాణించాలని క్రింద రోటరీలోకి రాకూడదని, అలా ప్రవేశించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ఖండించండి : సిఐటియు

వి.ఆర్.పురం, మార్చి 20, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కార సాధన కోసం సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడలో తలపెట్టిన మహాధర్నాకు వెళ్తున్న అంగన్వాడీ వర్కర్ల నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధాలు, అరెస్టులు చేయటాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం రేఖపల్లిలో సిఐటియు నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణ ప్రభుత్వం కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతానని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడీలకు వాగ్దానం చేసి, ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యి నాలుగేళ్ళు కావస్తున్నా ఇచ్చిన హామి నెరవేర్చలేదన్నారు. ప్రక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు రూ.13,600 ఇస్తున్నారని, ఇక్కడ రూ.14,600 ఇవ్వాల్సి ఉండగా, రూ.11,500 మాత్రమే ఇస్తున్నారని సత్యనారాయణ ఆరోపించారు. ఆయాలకు, మినీ వర్కర్లకు మాత్రం రూ.7,000 ఇస్తున్నారన్నారు. అంగన్ వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాల్సి ఉండగా, ముఖ్యమంత్రి బడ్జెట్లో ఒక్క రూపాయి సైతం పెంచలేదన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలు ఈ ప్రభుత్వపు పతనానికి నాందన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఎంపిపి కారం లక్ష్మి నాయకులు, నాయకులు కుంజా నాగిరెడ్డి, వడ్లాది రమేష్, అంగన్‌వాడీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎంపిపి

వి.ఆర్.పురం, మార్చి 20, ప్రభాతవార్త



గులాబ్ తుఫాన్ కారణంగా సంభవించిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు గాను, రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎంపిపి కారం లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంపిపి లక్ష్మి సిపిఎం నాయకులతో కలిసి కల్లాల్లో తడిసిపోయిన మిర్చి, పొగాకు పంటలను పరిశీలించారు. పంటలను పరిశీలించటానికి వెళ్ళిన ఎంపిపి బృందానికి రైతులు తమ గోడు వెళ్ళబోసుకొని ఆదుకోవాలని కోరారు. ఎంపిపి వెంట సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, రైతు సంఘ మండల కార్యదర్శి వడ్లాదిరమేష్, రైతు సంఘ నాయకులు కుంజ నాగిరెడ్డి, రైతు వెంకన్నబాబు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

### మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ అధ్యక్షుడు డిటివిఎన్ స్వామి

చింతపల్లి, మార్చి 20, ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని గిరిజనులు సంపూర్ణ ఆరోగ్యవం తులుగా జీవితాన్ని గడపాలని మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ అధ్యక్షుడు డిటివిఎన్ స్వామి అన్నారు. మానవహక్కుల మిషన్ జిల్లా అధ్యక్షుడు సల్లంగి సూర్యనారాయణ ఆధ్వర్యంలో లంబసింగి ప్రభుత్వ పాఠశాల వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణలు ముఖ్య అతిథులుగా హాజరవగా స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిని పి.మారెమ్మ, మానవ హక్కుల మిషన్ ఆధ్వర్యంలో విచ్చేసిన వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత రుగ్మతలకు అదే విధంగా సాధారణ రుగ్మతలకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు సరఫరా చేశారు. తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, వైకాపా నాయకుడు నూకరాజు, మానవ హక్కుల మిషన్ బృందం సభ్యులు సత్యనారాయణ, ముత్యాలమ్మ, రమణమ్మ, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడనాడాలి సీఐటీయు డిమాండ్

మోతుగూడెం/చింతూరు, మార్చి 20 ప్రభాతవార్త



రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అవలంభిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న విజయవాడలో మహాధర్నకు పిలుపునిచ్చిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులను కార్యకర్తలను రాష్ట్రంలో పలుచోట్ల అరెస్టు చేయడం నోటీసులు ఇవ్వడానికి రంపచోడవరం సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మహిళలను కూడా చూడకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు సీఐటీయూ నాయకులను సైతం అరెస్ట్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి విజయవాడ బయలు దేరుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌లను అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా నిరంకుశ పద్ధతిలో ప్రజా గళాన్ని అణిచివేయాలను కోవడం అవివేకమని విమర్శించారు. ఆంధ్ర బ్యాంకు నుండి ఐటీడీఏ వరకు ర్యాలీగా వెళ్లి ఆందోళన చేశారు. అనంతరం ఐటీడీఏ ఏఓ వారికి డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని అలానే ఫేషియల్ యాప్ రద్దు చేయాలని పెండింగ్‌లో వున్న టిఏ బిల్లులు చెల్లించాలని రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని ప్రమోషన్లు విషయంలో రాజకీయ జోక్యం అరికట్టాలని అంగన్వాడీ వాళ్లకు జాబ్ కేలండర్ నిర్ణయించాలని ర్యాలీలు సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని హెల్పర్లు ప్రమోషన్లు వయో పరిమితి 50సం.కు పెంచాలని పని భారాన్ని తగ్గించాలని వేధింపులు ఆపాలని పలుసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పోడియం సావిత్రి అధ్యక్షులు సవలం వెంకటరమణ అన్నపూర్ణ కామేశ్వరి వసంత దుర్గ జయ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా డేవిడ్

చోడవరం మార్చి 20 ప్రభాతవార్త



చోడవరం న్యాయవాదుల సంఘం (బార్) అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ ఎన్నికయ్యారు. స్థానిక న్యాయ స్థానాల సముదాయంలో సోమవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 105 ఓట్లకుగాను 103 పోలవ్వగా వాటిల్లో 65 కాండ్రేగుల డేవిడ్‌కు రాగా పోతల ప్రకాష్‌కు 35 ఓట్లు పోల్ అయ్యాయి. కార్యదర్శిగా గొర్లే కృష్ణవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన డేవిడ్ వై.కా.పా. న్యాయ సలహాదారు. విజేతలను వై.కా.పా. నాయకులు, అభిమానుల కోలాహలం మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొడ్డేటి సూర్యనారాయణ, నాగులపల్లి చందు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 20 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఆదేశాలు మేరకు నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విశాఖ జిల్లాలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం-2023 నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు మనం ప్రతీపూట ఏదో ఒకటి తినడం, తాగటం చేస్తూ ఉంటామని దీంతో నోరు మురికిగా మారుతుంటుందని నోటిలో హానికర బ్యాక్టీరియా వృద్ధి చెందుతూ ఉంటుందని కాబట్టి నోటి పరిశుభ్రత చాలా ముఖ్యమని రోజువారీ బ్రషింగ్, హాఫ్లాసింగ్ హావంటివి బ్యాక్టీరియాను అదుపులో ఉంచుతాయని అయితే, రోజుకు కనీసం రెండు సార్లు దంతాలను బ్రష్ చేసు కోవడం ఉత్తమంమని అంతేకాకుండా ఏదైనా తిన్నవెంటనే నోటినిహాపుక్కిలించాలని సరైన నోటి పరిశుభ్రత లేకపోతే దంతాలు పసుపు రంగులోకి మారతాయని నోటి నుంచి దుర్వాసన వస్తుందని దంత క్షయం, చిగుళ్ల వ్యాధి సహా ఇతర నోటి ఇన్‌ఫెక్షన్లకు ఇది దారితీస్తుందని నోరు ఆరోగ్యంగా ఉంటేనే మీరు ఆరోగ్యంగా ఉంటారని నోటి ఆరోగ్యానికి అంతటి ప్రాముఖ్యత ఉందని అందుకే ప్రతీ ఏడాది మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవంగా పాటిస్తారని తెలిపారు. నోటి పరిశుభ్రత, దంతాల పరిశుభ్రత, నోటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన సంరక్షణ చర్యలు మొదలైన వాటివి అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేకమైన రోజును జరుపుకోవడం వెనక ఉన్న ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాకధికారి డా.జగదీశ్వర రావు, డా.సమత మాట్లాడుతూ స్టూడెంట్స్ అందరూ ఏదైనా తిన్న పుడు దంతాలు రంగు మారతాయని అయితే కొన్ని పండ్లను తినడం ద్వారా దంతాలు వాటంతటవే శుభ్రపడతాయని నోటి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆపిల్, అనాసపండు, జామ, క్యారెట్, విటమిన్-సి అధికంగా ఉండే పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎన్‌సిడి స్టాఫ్ పాల్గొన్నారు.

## సిహెచ్ నాగాపురంలో పైప్‌లైన్ నిర్మాణం పనులు

గొలుగొండ, మార్చి 20 ప్రభాతవార్త



సిహెచ్ నాగాపురం గ్రామంలో ఇంటింటికి తాగు నీరు అందించే కార్యక్రమంలో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా 33 లక్షలు నిధులతో పైప్‌లైన్ నిర్మాణం పనులు సర్పంచ్ యలమంచిలి రఘు రామచంద్రరావు ప్రారంభించారు. గ్రామం మొత్తం ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించే ఉద్దేశంతో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ద్వారా పంచాయితీకి రూ.33లక్షలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ వేసవిలో తాగునీరు అందించేందుకు వీలుగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా పూర్తి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలను అడ్డుకోవడం తగదు : సిఐటియు

హుకుంపేట, మార్చి 20 ప్రభాతవార్త

కార్మికుల సమస్యలపై పోరాటం చేసే అంగన్వాడీ కార్యకర్తలను గృహ నిర్బంధం చేసి అడ్డుకోవడం తగదని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు హైమావతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు టీచర్స్ మినీవర్కర్లు ఆందోళన కార్యక్రమం నిర్వహించిన అనంతరం రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఆమె మాట్లాడుతూ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకొని కార్మికుల గొంతును నొక్కేస్తున్నారని ఆమె ఆరోపించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించి పదవి విరమణ నాటికి కనీసం ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ప్రతీనెల పింఛన్ సౌకర్యం అందించాలని వారి డిమాండ్ చేశారు. కార్మికుల చిన్నచిన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేపట్టవలసి వస్తుందని హామీ హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గిరిజన విద్యార్థిని మృతి

హుకుంపేట, మార్చి 20 ప్రభాతవార్త



హుకుంపేట మండలం గాలిపాడు గ్రామానికి చెందిన వల్ల ఈ.శాంతి అనే విద్యార్థిని(10) అనారోగ్యంతో మృతి చెందింది. గాలిపాడు గ్రామానికి చెందిన వల్ల ఈ. చిన్నమ్మ అప్పన్న దంపతులకు జన్మించిన శాంతి గ్రామంలో గల ఎంపిపి పాఠశాలలో 4వ తరగతి చదువుతుంది. విద్యార్థిని ఆరోగ్యం క్షీణించడంతో జిల్లా కలెక్టర్ సమక్షంలో విశాఖ కేజీహెచ్‌కు గత 15వ తేదీ శుక్రవారం తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితులపై ఎస్టీషియల్ విభాగం, వైద్యులు సకాలంలో స్పందించకపోవడం వలన తమ కుమార్తె మృతి చెందిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. గుండెకు సంబంధిత వ్యాధి వలన తమ కుమార్తె ఆరోగ్యం క్షీణించిందని ఆసుపత్రికి తీసుకువెళ్తే వైద్యులు సమయానికి వైద్యం అందించక పోవడం వలన తమ కుమార్తె మృతి చెందిందని వారు ఆరోపిస్తూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థినికి సకాలంలో వైద్య సేవలు అందించని వైద్యులపై చర్యలు తీసుకొని మృతి చెందిన విద్యార్థిని తల్లిదండ్రులకు రూ.50వేల ఎక్స్‌గ్రేషియా అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్లు కే ఆనంద్ జై బాలన్న రత్న కుమారులు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో సీలేరు మారెమ్మ ఆలయంలో పుణ్యస్నానాలు ఘాట్ నిర్మాణం

గూడెంకొత్తవీధి, మార్చి 20 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం సీలేరులో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చొరవతో విడుదలైన నిధులతో నిర్మిస్తున్న అమ్మవారి పుణ్యస్నానాలు ఘాట్ నిర్మాణం తుది దశకు చేరుకుంది. సీలేరు మారెమ్మ ఆలయం వద్ద మండల నిధులతో నిర్మిస్తున్న అమ్మవారి పుణ్యస్నానాలు ఘాట్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. సీలేరు గ్రామదేవత మారెమ్మ ఆలయం వద్ద నిత్యం భక్తులు రద్దీగా ఉంటుంది. అదేవిధంగా మన్యం శభరిమలైగా పేరుగాంచిన అయ్యప్ప ఆలయం కూడా అమ్మవారి ఆలయం ప్రక్కనే ఉంది. ఈ ఆలయాలకు వచ్చే భక్తులు స్నానాలు చేయడానికి, అమ్మ వారి ఉత్సవాలు సమయంలో కార్యక్రమాలు నిర్వహించడానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని, భక్తులు అగచాట్లు పడుతున్నారని, స్థానిక గ్రామపెద్దలు విషయాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పుణ్యస్నానాలు ఘాట్ నిర్మించడానికి చొరవ తీసుకోవాలని ఆమెను కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఎంపీపీ బోయిన కుమారితో మాట్లాడి రూ.5 లక్షలు మండల నిధులు విడుదలయ్యేలా కృషిచేశారు. ఈ మేరకు మండల నిధులు విడుదల కావడంతో పనులు ప్రారంభించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టడంతో ప్రస్తుతం అమ్మ వారి పుణ్యస్నానాలు ఘాట్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. చిన్న చిన్న పనులు మినహా మిగతా పనులు పూర్తయ్యాయని, పనులు పూర్తికావడంతో త్వరలో ఎమ్మెల్యే చేతులు మీదుగా పుణ్యస్నానాలు ఘాట్ ప్రారంభిస్తామని పీఆర్ జేఈ జ్యోతిబాబు తెలిపారు. భక్తుల సమస్యను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యేకు పలువురు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఇంటర్న్‌షిప్‌పై అవగాహన

అరకులోయ, మార్చి 20 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి, మహిళా డిగ్రీ కళాశాలల తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 6వ సెమిస్టర్‌లో చేయబోయే ఇంటర్న్‌షిప్‌పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్.రామకృష్ణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించనున్న అంజన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఇంటర్న్‌షిప్‌ను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంజన ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఎక్కువ కోర్సులను నేర్పిస్తామని ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐక్యూఎసి కో- ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అకడమిక్ కో-ఆర్డినేటర్ పి.నాగబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, ఎవిఆర్ ప్రసాదరావు, ఎన్.నాగేశ్వరరావు, వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, బి.గుర్రయ్య, ఎస్.రాజు, కె.గోపాలకృష్ణ, పి.శోభన్, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు, జి.సంధ్య, ఎస్.అన్నపూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శోభాకృత్ నామ ఉగాది సంబరాలు

### -ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ మధురవాడ యూనిట్ జర్నలిస్టులకు దుస్తులు, మిఠాయిల పంపిణీ -ఐక్యతతోనే హక్కులు సాధ్యం -జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం -కుటుంబ సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ అవసరం -ఎస్సీఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్

విశాఖపట్నం, మార్చి20 ప్రభాతవార్త



జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయమని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం శిల్పారామం (జాతర)లో నిర్వహించిన ఎస్సిఆర్‌డబ్ల్యూఏ (మధురవాడ యూనిట్) సభ్యులకు దుస్తులు, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. జర్నలిస్టులకు అండగా అసోసియేషన్ ఉంటుందన్నారు. సంస్థ ఆవిర్భావం, సభ్యుల సంక్షేమం కోసం సంస్థ తరపున చేస్తున్న కార్యకలాపాలను వివరించారు. నిరంతరం పాత్రికేయుల సంక్షేమం కోసం పరితపించే సంస్థగా వారి యోగక్షేమాలు, కష్ట నష్టాల్లోనూ పాలుపంచుకుంటూ ఎప్పుడూ వెన్నంటే పాత్రికేయలతోనే ఉంటున్న సంస్థగా ఆయన చెప్పారు. ప్రతి జర్నలిస్ట్ ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలనేది అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సుమారు 7 ఏళ్ళు అవుతొందన్నారు. ఈ ఏడేళ్లలో అసోసియేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి అలాగే అసోసియేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టులు తమ తమ కుటుంబ సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు సాక్షి కేట రామునాయుడు మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉంటూ అసోసియేషన్ ను అభివృద్ధి బాటలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. మరో సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి శ్రీనివాస్ జర్నలిస్టు సమస్యల సంక్షేమంతో పాటుగా జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అధ్యక్షులు అశోక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సభ్యులకు దుస్తులు, మిఠాయిలు అందజేసి శోభాకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కిరణ్, ఎల్లాజీరావు, బాలు పాత్రో, సీనియర్ పాత్రికేయులు నాగోతి నర్సినాయుడు, సాక్షి సత్యనారాయణ, వేణుగోపాల్ పట్నాయక్, సునీల్ కుమార్ పోలిమాటి పాల్గొన్నారు.

## 25న కూనవరం, రుద్రం కోటల మధ్య గోదావరి రేవు పాట

కూనవరం, మార్చి 20, ప్రభాతవార్త

కూనవరం- రుద్రం కోటల మధ్య గోదావరి రేవు పాట ఈనెల 25న స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని పంచాయితీ కార్యదర్శి సురేష్ తెలిపారు. 2023-24 సంవత్సరానికి గానూ రెండు గ్రామ పంచాయితీలు కలిపి బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ పాటలో పాల్గొనదలచిన వారు గిరిజన అభ్యర్థులు అయ్యి ఉండవలెనని, లక్ష రూపాయల దరావత్తు లేదా రూ.5 లక్షల సాల్వెన్స్ చెల్లించాలని అన్నారు. వేలంలో గిరిజన అభ్యర్థులు ఆధార్‌కార్డుతో పాల్గొనాలని, పాటదారులు రెండు గ్రామ పంచాయితీలకు ఎటువంటి బకాయిలు ఉండరాదని అన్నారు. పాట ఖరారు అయిన వారు 50శాతం సొమ్ము చెల్లించాలని తెలిపారు.

## టిడిపి వైపు మొగ్గు చూపుతున్న యువత

### ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతో ఉత్సాహం : టిడిపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కలి మహేష్

గూడెంకొత్తవీధి మార్చి 20 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం సాధించడంతో యువతకు భవిత, మహిళలకు భద్రత, రైతుకు భరోసా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని నిరుద్యోగ యువత ఉద్యోగ కార్మిక మేధావి వర్గాలు దూరదృష్టితో ఆలోచించి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించడం శుభపరిణామమని టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. పట్టభద్రుల సహకారంతో గెలిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల సైతం చట్టసభలలో ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ యువత కొరకు పోరాడాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఇదే తొలి మెట్టని తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, మాజీ జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

నర్సీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



విజయవాడలో భవానీ పురం సీఐ ఉమర్, ఎఎస్సైపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ స్తంభించింది. న్యాయవాది భగవాన్ తన కుమార్తె లైంగిక వేధింపులకు గురవుతున్నట్టు ఫిర్యాదు చేస్తే, భగవాన్‌పైనే పోలీసులు కేసు నమోదు చేశారని నిరసనగా సివిల్ కోర్టుల ఎదురుగా సీఐ ఉమర్‌ను సస్పెండ్ చేసే వరకు ఆందోళన ఆపబోమని న్యాయవాదులు అన్నారు. విజయవాడలో సీనియర్ అడ్వకేట్‌పై పోలీసులు దౌర్జన్యంకు నిరశిస్తూ సోమవారం నర్సీపట్నంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. అడ్వకేట్‌పై దౌర్జన్యం చేసిన పోలీసులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావాడ సత్యనారాయణ, సెక్రెటరీ లోక లోవరాజు, ట్రెజరర్ గోవర్ధనగిరి, జాయింట్ సెక్రెటరీ కొరుప్రోలు వెంకటరమణ, ఉపాధ్యక్షులు సూరిబాబు, లైబ్రేరియన్ అనిమిరెడ్డి గోవిందా, సీనియర్ అడ్వకేట్ పొక్కునూరి నరసింహం, మాకిరెడ్డి బుల్లిదొర తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

నర్సీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల పృద్వీరాజ్ ఆధ్వర్యంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీవో హెచ్.జయరాంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పృద్వీరాజ్ మాట్లాడుతూ పారిశుధ్యం లోపించడం వల్ల ప్రజలు రోగాలబారిన పడే అవకాశం ఉందన్నారు. కావున తక్షణమే పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నీటి పైపులైన్లు వల్ల తవ్విన గోతులు ప్రమాదకరంగా ఉన్నాయని, దీని వల్ల చిన్న పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కావున దీనిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్, నరేంద్ర పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దని, వీలైనంత త్వరగా పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్.యరాం అధికారులకు సూచించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి వినతులు స్వీకరించారు. భూసమస్యలు, హౌసింగ్ పేమెంట్లు వంటి వివిధ సమస్యలపై వినతులను అందజేశారు. సాధ్యమైనంత త్వరగా స్పందన అర్జిలు పరిష్కరించాలని సంబం ధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప కేంద్ర బృందం

నర్సీపట్నం, మార్చి 20, ప్రభాతవార్త



సోమవారం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిని కాయకల్ప బృందం తనిఖీ చేసింది. విజయవాడ నుంచి వచ్చిన బృందంలోని జేడీ డాక్టర్ నరసింగరావు నేతృత్వంలో ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్లు, ఆస్పత్రి స్టోర్‌లో వున్న మందుల నిల్వలను పరిశీలిం చారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రిలో వున్న పలు పరికరాలను పరిశీలించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నీలవేణిదేవి, పద్మావతి వైద్యులు పాల్గొన్నారు.

## బ్రదర్‌కు బర్త్‌డే విషెస్



స్టార్‌భామ అనుష్కశెట్టి.. తాజాగా యంగ్ డైరెక్టర్ పి.మహేష్ దర్శకత్వంలో నవీన్ పోటిశెట్టి హీరోగా రూపొందుతున్న మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి మూవీలో నటిస్తోంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది.. ఇదిలా ఉండగా మరోవైపూఉ తన సోషల్ మీడియాలో ఆమె సినీ, వ్యక్తిగత విషయాలను షేర్ చేసే సంగతి తెలిసిందే. అందులో భాగంగా సోమవారం తన సోదరుడు గుణరంజన్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేకంగా సోషల్‌మీడియా ద్వారా బర్త్‌డే విషెస్ తెలిపిం ది.. తను ఎల్లపుడూ ఆనందం, ఆరోగ్యంతో ఉండాలని పేర్కొంటూ అనుష్క పెట్టినపోస్ట్ వైరల్ అవుతోంది.

## నేను ప్రేమలో లేని రోజంటూ లేదు



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ తాజాగా ప్రేమ గురించి ట్విట్టర్ సిఇఒ ఎలాన్‌మస్క్ పెట్టిన పోస్ట్‌పై స్పందించింది.. నా జీవితంలో ఉన్న మలుపులు ఎవరికీ ఉండవు. ప్రేమ వ్యవహారంలో మొత్తం సినిమా మాఫిమా నన్నుజైలుకి పంపించ టానికి ప్రయత్నించింది.. అయితే దానికంటే మస్క్ పెట్టి ట్వీట్ మాత్రం ఇంకా ఆసక్తికరంగా ఉంది.. అంటూ కంగనా ట్వీట్ చేసింది. గతంలో కంగనా హృతిక్ ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిందే.. కంగనా తాజా కామెంట్స్ హృతిక్ ప్రేమ గురించే కావటంతో ఈ కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గామారాయి.. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలోకూడ తన వ్యక్తిగత విషయం గురించి మీడియాతో పంచుకుంది.. . నా జీవితంలో ప్రేమ విషయంలోఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొన్నా.. కానీ వాటి నుంచి వెటనే బయటపడిపోయాను. ఇపుడు నాజీవితంలో ఒక వ్యక్తి ఉన్నాడంటూ పేర్కొంది.

## బాలకృష్ణ మూవీలో జాయిన్

గాడ్ ఆఫ్ మాసివ్ నటసింహ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ ప్రాజెక్టు ఎన్‌బికె 108 . షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్ శ్రీలీల చాలా కీలక పాత్రను పోషిస్తోంది.. ఈనెల ప్రారంభంలోనే సినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యింది.. కాజల్ అగర్వాల్ మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోంది మేకర్స్ తెలిపారు.. సోమవారం ఆమె హైదరాబాద్‌లో షూటింగ్‌లోజాయిన్



అయ్యింది.. బాలకృష్ణతో కాజల్ నటిస్తున్న తొలి చిత్రం కావటం విశేషం.. బాలకృష్ణ, కాజల్ ఒకరిని నొకరు పిడికిలితోషేక్ హ్యాండ్స్ ఇస్తున్నట్టుగా కన్పిస్తున్న ఫోటోను షేర్‌ఏశారు. బాలకృష్ణ మును పెన్నడూ చూడని పాత్రలో నటిస్తున్నారు.. సినిమాలో డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్నారు.. ఈచిత్రంలో బాలకృష్ణ మార్క్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్ అనిల్‌రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి...థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం చరిత్ర సృష్టించటానికి సిద్ధంగా ఉందని మేకర్స్ తెలిపారు.

## ‘అధర్వ’ టీజర్ రిలీజ్

నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమ్పణలోపెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐనా నటీ, నటలుగా తెరకెక్కుతున్న చిత్రం అధర్వ... డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్‌చేస్తూ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా రూపొందుతోంది.. ఈసినిమాకు మహేష్‌రెడిడ దర్శకత ్వం వహిస్తుండగా, సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ప్రస్తుతంపోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు చివరిదశలోఉన్నాయి.. అతి త్వరలో తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ



మూవీని ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. హీరో ఆకాష్ పూరి క్లూస్‌హెడ్ వెంకన్న, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, స్పైడైరెక్టర్, ఎడిటర్ గ్యారీ, డైరెక్టర్లు సుశాంత్‌రెడ్డి, కనక మామిడి తదితరులు పాల్గొన్నారు. థ్రిల్లింగ్స్ ఎలిమెంట్స్ క్యూరియాసిటీని పెంచేశాయి... వరుస హత్యలకు సంబంధించిన మిస్టరీ ఛేదించేందుకు సైబరాబాద్ క్లూస్ టీంలో జాయిన్ అయిన హీరో, హంతకులను పట్టుకోవటానికి ఎలాంటి పన్నాగాలు వేశారు? అనే సీన్స్ ఆసక్తికరంగా చూపిస్తూ యాక్షన్‌సీన్స్ కలగలిపి ప్రేక్షకుల దృష్టిని లాగేశారు.. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ, టీజర్ చూస్తుటే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. హీరో కార్తీక్ రాజుచాలా బాగా నటించారని అన్నారు. యూనిట్‌కు అల్‌దిబెస్ట్ అని అన్నారు.. నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ, మంచి కథతో వస్తున్న సినిమా అన్నారు. కంటెంట్ ఉన్న కథలను ప్రేక్షకులకు తప్పకుండా ఆశీర్వదిస్తారని అన్నారు. కార్యక్రమంలో క్లూస్ టీ హెడ్ వెంకన్న, కూచిపూడి వెంకట్, గ్యారీ, దర్శకుడు సుశాంత్, చక్రి, అంజిరామ్, గంగాధర్, చిత్ర దర్శకుడు మహేష్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, నటుడు గగన్, చిత్ర హీరో కార్తీక్ రాజు, చిత్ర హీరోయిన్ సిమ్రన్ చౌదరి, నటుడు కిరణ్ తదితరులు మాట్లాడారు.

**మాస్‌మహారాజా రవితేజ, మోస్ట్ ఎవైటెడ్ మూవీ రావణాసుర.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రంయాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో భారీ అంచనాలను పెంచింది.. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలోచిత్రంలోని హీరోయిన్స్‌లో ఒకరైన దక్షా నగర్కర్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

## నా పాత్ర సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది:



**ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

రావరణాసుర కోసం నిర్మాత అప్రోచ్ అయ్యారు. మొదట ఇందులో పాత్ర లుక్ గురించి చెప్పారు. చాలా ఎక్స యిటింగ్‌గా అన్పిం చింది.. దర్శకుడు సుధీర్‌వర్మ వర్క్ అంటే నాకు చాలా ఇష్టం.. రవితేజగారి సినిమాలో భాగం అవ్వటం చాలా ఆనందాన్నిఇచ్చింది.

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది? నటనకు ఆస్కార్ ఉండే పాత్రేనా?**

రావణాసురలో నా పాత్ర గురించి ఇపుడే చెప్పకూడదు.. ప్రస్తుతానికి అది సస్పెన్స్.. నటన విషయానికొస్తే.. పెర్ఫామెన్స్‌కు చాలా స్కోప్ ఉన్న పాత్ర చేశాను.

**క్రైమ్‌థ్రిల్లర్ చేయటం మీకు కొత్త కదా..? ఎలా అన్పించింది?**

నేను ఎపుడూ కొత్తగానే చేయాలని ప్రయత్నిస్తాను.. హోరాహోరిలో మెంటల్ డిస్టర బ్గా ఉండేఅమ్మాయిగా చేశాను. హుషారులో దిల్ చహతహ్ తరహా పాత్ర అలాగే జాంబిరెడ్డిలో మొదటి జాంబి ఫిల్మ్. రావణాసురలో కూడ చాలా డిఫరెంట్ మూవీ. ఇందులో నా పాత్ర చూసి సర్‌ప్రైజ్ అవుతారు.

**దర్శకుడు సుధీర్‌వర్మ ఈ కథను చెప్పినపుడు ఎలా ఫీలయ్యారు?**

సుధీర్ వర్మ గారి గత చిత్రాలు చూశాను.. చాలా డిఫరెంట్‌గా ఉంటాయి.. రావణాసుర కథను కలర్‌పేలెట్‌తో సహా ఎలా ఉంటుందో చెప్పారు.. ఆయన చెబుతున్నపుడే ఒక సినిమా చూసిన అనుభూతి కలిగింది.. ఆయన డైరెక్షన్‌లో పనిచేయటం ఆనందాన్ని ఇచ్చింది

**ఇందులోచాలా మంది హీరోయిన్స్ ఉన్నారు కదా.. మీ పాత్రకు ఎంత ప్రాధాన్య ఉంటుందో అనే సందేహం రాలేదా?**

నాకు అలా ఏం అన్పించలేదు.. నాకు ఒక పాత్ర ఇచ్చారు. ఆపాత్రని ఎంత న్యాయం చేయగలనో అనే దానిపైనే దృష్టిపెట్టాను.. నా పాత్రతోనే ఇన్వాల్వ్ అయ్యాను.

**రవితేజ లాంటి పెద్దస్టార్‌తో పనిచేయటంపై మీ ఫీలింగ్?**

రవితేజగారు బిగ్‌స్టార్.. మాస్ మహారాజా , ఆయన వ్యక్తిత్వం చాలా గొప్పది. చాలా హంబుల్‌గా ఉంటారు.. సెట్స్‌లో చాలా సరదాగా ఉంటారు. అయనతో వర్క్‌చేయటం మంచి అనుభవం.

**ఈచిత్రానికి బలాబలాలు ఏంటి?**

రవితేజగారు, దర్శకుడు సుధీర్‌వర్మ, సుశాంత్, డివోపి, మా టెక్నికల్‌టీం ఇలా అందరం కష్టపడి ది బెస్ట్ ఇచ్చాం.

**సుశాంత్‌గారితో పనిచేయటం ఎలా అన్పించింది?**

సుశాంత్‌గారు చాలా సరదా మనిషి... ఈసినిమాలో ఆయన్ని చాలా కొత్తగా చూస్తారు

**ఎలాంటి పాత్రల్లో కన్పించాలని ఉంది?**

ఒక నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది.. చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చాను.. ఇంకా చాలా దూరం ం ప్రయాణించాలి.. చాలా నేర్చుకోవాలి.. ఇటీవలే ఒక యాక్టింగ్ కోర్స్ చేశాను. అందరి హీరోలతో కలిసి పనిచేయాలని ఉంది.

**కొత్తగా చేయబోతున్న ప్రాజెక్టులు?**

రెండు సినిమాలకు సైన్‌చేశాను. వివరాలు మేకర్స్ అనౌన్స్‌చేస్తారు.

## వరుస ఆఫర్లు



అందాల భామ శ్రీలీల.. ధమాకా చిత్రంతో కమర్షియల్ హిట్‌ను ఖాతాలోవేసుకుంది.. అంతకుముందు పెళ్లి సంద-డి సినిమాలో నటించింది.. కాగా ఈ భామకు అవకాశాలు క్యూ కట్టాయి. ఒకవైపుఅందం అభినయంతో ఆకట్టుకుం టోంది.. ధమాకా సక్సెస్‌తో తన పారితోషికం కూడ పెంచేసిందని తెలిసింది.. కాగా సోషల్ మీడియా ఫాలోయింగ్ కూడ ఉంది.. ఇదిలా ఉండగా,, మాస్ డైరెక్టర్ బోయపాటి దర్శకత్వంలో రామ్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. అంతేకాకుండా నటసింహ నందమూరి బాలకృష్ణ 108వ చిత్రంలో కూడ నటిస్తోంది.. ఇందులో ఆమె బాలయ్యకు సోదరి పాత్రలో కన్పించనుంది.. అంతేకాకుండా పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ మూవీ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలోకూడ ఎంపికైంది..

**డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ తొలిపాన్‌ఇండియా మూవీ దాస్ కా ధమ్కీ... విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో.. దర్శకుడు, నిర్మాత కూడా.. ఈచిత్రంలోవిశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల చేసిన పాటలు చార్ట్‌బస్టర్‌గా నిలిచాయి..ఇటీవలే విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ 2.0సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పింది... దాస్ కా ధమ్కీ ఈనెల 22న ఉగాది కానుకగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ నివేదా పేతురాజ్ మీడియాతో మాట్లాడారు.**

## దర్శకత్వం ఇపుడే కాదు



**పాగల్ తర్వాత మళ్లీ విశ్వక్‌సేన్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

పాగల్ చేస్తున్నపుడు ఓరి దేవుడా కి కాల్ వచ్చింది..కానీ ఆపాత్ర నాకు సరిపోదని భావించాను.. తర్వాత ధమ్కీ స్క్రిప్టు విన్నాను. చాలా నచ్చింది.. చాలా యూనిక్ కథ.. విశ్వక్‌సేన్ డైరెక్షన్ చేయటం మరింత స్పెషల్‌గా మారింది.

**ఇలాంటి పాత్రలోగతంలో కన్పించలేదు కదా?**

అవును. కెరీర్‌లోమొదటిసారి ఇలాంటి పాత్ర చేశాను.. డ్యాన్సు లు చేయటం కొత్తగా అని ్పంచింది.. చాలా గ్లామరస్ రోల్. ఇలాంటి పాత్రలోకన్పించటం ఇదే తొలిసారి

**పాగల్‌లో విశ్వక్‌సేన్ హీరోగా చేశారు..కానీ ఇందులో హీరోతోపాటు దర్శకుడు నిర్మాత కూడ చేశారు.. ఎలా అన్పించింది?**

హీరో నిర్మాతగా చేయటం వేరు. కానీ దర్శకత్వం ఒక ప్రధాన బాధ్యత.. హీరో, నిర్మాత దర్శకత్వం ఇలా మూడు బాధ్యతలను తీసుకున్నారు.. విశ్వక్ నిర్మాతగా పూర్తిన్యాయంచేశారు.. ఎపుడు ఏం కావాలన్నా సమకూర్చారు.. ఇక దర్శకుడిగా అయితే విశ్వక్ ఎనర్జీ చాలా గొప్పగా అన్పించింది..నేను పనిచేసిన దర్శకుల్లో త్రివిక్రమ్ శ్రీనివాస్‌గారి తర్వాత అంత ఎనర్జీ ఉన్న దర్శకుడిని విశ్వక్‌సేన్‌లో చూశాను.

**ఎన్టీఆర్, విశ్వక్‌ను దర్శకత్వం ఆపేయాలని అన్నారు కదా?**

విశ్వక్ గొప్ప ఎనర్జీ ఉన్న దర్శకుడు.. తన వద్ద చాలా అద్భుతమైన పాయింట్స్ ఉన్నాయి. అయితే తానే నటుడిగా కాకుండా వేరే హీరోలని డైరెక్టు చేయాలని నా అభిప్రాయం.. విశ్వక్‌లో చాలామాస్ ఉంది.. లోకేష్‌కనకరాజ్ లాంటి టచ్ ఉంది.. బాలకృష్ణగారు లాంటి పెద్ద స్టార్లను డైరెక్టు చేసే సత్తా ఆయనలోఉంది. తనకి గ్యాంగ్‌స్టర్ సినిమాలంటే పిచ్చి... తను చాలా మంచి గ్యాంగ్‌స్టర్ అవుతారు.. తన వద్ద చాలా మంచికథలు ఉన్నాయి.

**ఈచిత్రంపై మీ అంచనలు ఏంటి?**

దాస్ కా ధమ్కీ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్.. విశ్వక్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చే సినిమా అవుతుందని భావిస్తున్నాను.. అలాగే ఈచిత్రం ఆయన కెరీర్‌లో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుంది.

**దర్శకత్వం చేయాలనే ఆలోచన ఉందా?**

ఉంది కానీ ఇపుడు కాదు. నిర్మాణం, మాత్రం చేసే ఆలోచన లేదు (నవ్వుతూ).. నటనతో పాటు బిజినెస్‌పై కూడ దృష్టి పెడుతున్నా.. చెన్నైయ్‌లో రెస్టారెంట్ ఒకటి ప్రారంభించా..

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు?**

సుస్మితగారి నిర్మాణంలో ఒకసినిమాచేస్తున్నా.. హిందీ వెబ్‌సిరీస్‌లోఒక సినిమాచేస్తున్నా.

## ‘అన్వేషి’ మంచి హిట్‌గా నిలుస్తుంది



విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం అన్వేషి... అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శకత్వంలోటి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సోమవారం ఈసినిమా నుంచి ఏదోఏదో కలవరం.. అనే పాటను భీమ్స్ సిసిరోలియో చేతుల మీదుగా రిలీజ్ చేశారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. సినిమాలోని పాటను చైతన్యవర్మ రాశారు.. అనురాగ్‌కులకర్ణి, దీప్తి ప్రశాంతి ఆలపించారు. నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడుతూ, మల్లిక్‌గారుచాలా హెల్ ్పచేశార న్నారు. ఆయన వల్లే ఈ ప్రోగ్రామ్ ఇంత బాగా జరుగుతోందనానరు. నిర్మాతగా అన్వేషి నా తొలి చిత్రమన్నారు. మా డైరెక్టర్ మంచి కథ, స్క్రీన్‌ప్లేతో మంచి సినిమా చేశారన్నారు. షూటింగ్ పూర్తయిందని, మే రెండో వారంలో రిలీజ్‌కు ప్లాన్‌చేస్తున్నామన్నారు. హీరో విజయ్, హీరోయిన్ సిమ్రాన్ అద్భుతంగా నటించారన్నారు.. మా బ్యానర్‌లో ఈచిత్రం మంచి హిట్ అయ్యి మైల్‌స్టోన్‌గా మూవీగా నిలుస్తుందన్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్, దర్శకుడు విజె ఖన్నా, హీరో విజయ్ ధరణ్ దాట్ల, నాగి మాట్లాడారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల

బ్లాక్‌ఏంట్ పిక్చర్స్, శ్రీనాధ కథలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ప్రభుత్వ జూనియర్‌కళాశాల.. ప్రణవ్ సింగంపల్లి పగ్న శ్రీ వేణున్ జంటగా శ్రీనాధ్ పులకురం దర్శకత్వంలో భువన్‌రెడ్డి కొవ్వూరి నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఆన్‌లైన్‌లో విడుదలచేశారు.. అనంతరం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో బుల్లితెర, వెండితెర



హీరోసాగర్ చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. సాగర్ మాట్లాడుతూ, ఈసినిమా గ్లింప్స్ చూస్తుటే ఒకఫీల్‌గుడ్ మూవీలా అని ్పస్తోందన్నారు. మా మధు అన్న అబ్బాయి ప్రణవ్‌కు ఈసినిమా మంచి లాంచింగ్ ప్రాజెక్టు అవ్వాలనికోరుకుంటున్నానని అన్నారు.. దర్శకుడు శ్రీనాధ్‌గారు నాకు మంచి మిత్రుడు అన్నారు. ఈచిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నటుడు మధు సింగంపల్లి, సంగీత దర్శకుడు కార్తీక్, హీరోయిన్లు పగ్న శ్రీవేణున్, హీరో ప్రణవ్, నిర్మాత భువన్‌రెడ్డి కొవ్వూరి,. దర్శకుడు శ్రీనాధ్, తదితరులుమాట్లాడారు.

## ‘దయ్యం మంచిది’

ప్రముఖ సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వం పర్యవేక్షణలో ‘సంస్కృతి రత్న’ డాక్టర్ ధర్మారావు కథ, మాటలు, పాటలు, స్కీన్‌ప్లే,నిర్మాతగా దయ్యం మంచి లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. సోమవారం మేడ్లీ హర్ ఆర్ట్ గ్యాలరీలో ప్రముఖ నటీనటులతో క్లైమాక్స్ ఘట్టాలను చిత్రీకరించినట్టు నిర్మాణ, నిర్వాహకుడు కెవిఆర్‌ఆర్ వర్మ తెలిపారు. గౌతమ్ కెమెరా అందిస్తున్నారు. మధు స్రవంతి సంగీతం అందిస్తున్నారు. ఈలఘుచిత్రం నిర్మాణ దశలోఉంది.. జి.సత్యం, సౌమ్య, గౌతమ్‌రాజు, మాణిక్, టి.రామసత్యనారాయణ, వంశీ రామరాజు, లయన్ ఏ. విజయకుమార్, ఎస్‌హెచ్‌ఆర్ ప్రసాద ,ఎస్ రాజు, భుజంగరావు తదితరులు నటిస్తున్నారు.



## మహిళలపై జరుగుతున్న నేరాలు-నియంత్రణపై చైతన్య కార్యక్రమాలు

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు మూడు సబ్ డివిజన్లలో మూడు పోలీస్ బృందాలు, ఒక్కొక్క టీంలో తొమ్మిది మంది పోలీస్ కానిస్టేబుళ్లుతో కలిసి స్ఫూర్తి పోలీస్ కళా బృందం పేరుతో జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు రోజుల పాటు పాఠశాలలు, కాలేజీలు, గ్రామాల్లో విద్యార్థులను, ప్రజలను కలిసి ప్రస్తుత సమాజంలో మహిళలపై జరిగే నేరాలు వాటి నియంత్రణ తదితర చర్యలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు జరుగుతున్న సంగతి పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా ఈ నెల 20, 21 తేదీల్లో స్ఫూర్తి పోలీస్ కళాబృందం వారిచే మండలంలోని కొత్తూరు కుంటిభద్ర గ్రామాల్లోని ప్రజలను మరియు మండల కేంద్రం పరిధిలోని విజ్ఞానభారతి మహర్షి విద్యాలయ శ్రీరాజ్ శ్రీనివాస్ వంటి ప్రైవేటు పాఠశాలల్లో అలాగే జిహెచ్‌ఎస్ కొత్తూరులోని విద్యార్థులను, మహిళల భద్రత సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, గంజాయి మత్తులో మహిళలను ఎలా వాడుకుంటున్నారు, తదితర అంశాలపై చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టినట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు వెల్లడించారు. కొత్తూరు పోలీసుల నేతృత్వంలో మండలంలో జరిగే స్ఫూర్తి పోలీస్ కళా బృందం వారిచే జరిగే సాంఘిక నాటకం ద్వారా జరిపూ కార్యక్రమం పట్ల మండలంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్, ఎస్సై మురపాక గోవిందలతో పాటు పలువురు సిబ్బంది కూడా హాజరయ్యారు

## పైడిభీమవరం బాలాజీ లాడ్జిలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి

రణస్థలం, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని పారిశ్రామికవాడ పైడిభీమవరం బాలాజీ లాడ్జీలో అహ్మదాబాద్‌కు చెందిన సోలంకి గోవింద్‌బాయ్ (53) అనే వ్యక్తిఅనుమానస్పదంగా మృతి చెందాడు. మృతుడు డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని రిపర్ చేసి వెళ్లిపోతుంటాడనిపరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం నుంచి మృతుని ఫోన్ రింగ్ అవుతున్నా లిఫ్ట్ చేయకపోవడంతో పరిశ్రమప్రతినిధులు అతను ఉంటున్న లాడ్జికి ఫోన్ చేసి ఆరా తీశారు. లాడ్జీ సిబ్బంది అతను ఉంటున్న రూమ్ తలుపును ఎంతసేపు కొట్టితియ్యకపోవడంతో తలుపును బద్దలుకొట్టి సిబ్బంది లోపలకు వెళ్లి చూడగా అతను మృతి చెంది మృతదేహం వాసన వస్తుండటంతోజెఆర్‌పురం పోలీస్‌స్టేషన్ సమాచారం అందించారు. ఎస్‌ఐ రాజేష్ హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.శ్రీకాకుళం క్లూస్ టీమ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎస్‌ఐ రాజేష్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ముగిసిన చండీ హోమం

శ్రీకాకుళం, మార్చి 20 ప్రభాతవార్త



శ్రీకాకుళం పట్టణంలోని నీలమ్మతల్లి ఆలయ సమీపంలోని రొట్టవలస గ్రామంలో గల శ్రీశారదా కామేశ్వరమ్మ జ్యోతిషాలయం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మావుడూరు సుబ్రహ్మణ్యశర్మ సోదరులు ఆధ్వర్యంలో అరసవిల్లి పురోహితులు భాస్కరభట్ల చంద్రశేఖర్‌శర్మ పర్యవేక్షణలో 11 మంది రుత్విపులుతో నిర్వహించిన లోక కళ్యాణార్థం చండీ హోమం కార్యక్రమం మాస శివరాత్రి సోమవారం పర్వదినం రోజున కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్బంగా సుబ్రహ్మణ్య శర్మ సోదరులు, చంద్రశేఖర శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోకకళ్యాణార్థం నిర్వహించిన చండీ హోమం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం సూర్య నమస్కారములు తదితర కార్యక్రమాలు మాస శివరాత్రి సోమవారం పర్వదినం రోజున ముగించడం జరిగిందని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్, మండప పూజలు, తదితర పూజలతో చండీ హోమం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని సోమవారం మహా పూర్ణాహుతితో కార్యక్రమం ముగించడం జరిగిందని తెలిపారు. సోమవారం మాస శివరాత్రి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిఎం మెప్పు కోసం తెదేపా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ సాక్షిగా దాడి అమానుషం

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మెప్పు పొందేందుకు కొంత మంది వైకాపా శాసనసభ్యులు తెలుగుదేశం ఎమ్మెల్యేలపై అసెంబ్లీ సాక్షిగా దాడి చేయడం పట్ల శ్రీకాకళం జిల్లాకు చెందిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి తీవ్రస్థాయిలో వైకాపా ఎమ్మెల్యేల తీరుపై మండిపడ్డారు. సోమవారం కొత్తూరు మండలం మాతల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర మీడియా సమావేశంలో ఆయన ఉద్వేగంతో మాట్లాడుతూ సోమవారం నాటి అసెంబ్లీ సమావేశాన్ని చీకటి రోజు (బ్లాక్‌డే)గా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర సమస్యలపై పోరాడుతూ అసెంబ్లీలో తమ నిరసన తెలియజేస్తున్న తెదేపా ఎమ్మెల్యేలు డోల బాలవీరాంజనేయస్వామిపై తన సీట్లో కూర్చున్న గోరెంట్ల బుచ్చయ్యచౌదరిపై వైకాపా ఎమ్మెల్యేలు గుండాల వలె దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కలమట ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 108 నియోజకవర్గ పరిధిలో 3 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ క్లీన్‌స్వీప్ చేయడంతో వైకాపా నాయకులు జీర్ణించుకోలేక జగన్మోహన్‌రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకు గుండాల వలె ప్రవర్తించి భౌతిక దాడులకు పాల్పడడం విడ్డూరంగా ఉందన్నారు. సాక్షాత్తు దేవాలయం లాంటి శాసనసభలో స్పీకర్ చూస్తుండగానే దాడికి పాల్పడిన వైకాపా ఎమ్మెల్యేలపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు రక్షణ కల్పించాలన్నారు. అయ్యా వైకాపా ఎమ్మెల్యేలు దేవాలయం లాంటి అసెంబ్లీలో మీ అందరి ప్రవర్తన తీరును టెలివిజన్ ముందు కూర్చుని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్న సంగతి కూడా మర్చిపోవడం ఈ ప్రజల దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసెంబ్లీలో మీ తీరును మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు ఇప్పటికే సిద్ధంగా ఉన్న సంగతిని గుర్తు చేశారు.

## ఏప్రిల్ 25 నాటికి వీరఘట్టం రహదారి పూర్తి చేస్తాం

వీరఘట్టం, మార్చి 20 ప్రభాతవార్త



వీరఘట్టంలో గత కొద్ది రోజుల నుంచి నిలుపుదల చేసిన రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. సోమవారం ఆర్‌అండ్‌బి జెఇ జగన్మోహనరాజు, గుత్తేదారులు రహదారిని పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. మే 7, 8, 9 తేదీలలో గ్రామ దేవత ఉత్సవాలు జరుగనున్న దృష్ట్యా పనులు వేగవంతం చేస్తామని అన్నారు. ఇరువైపులా రెండు మెటల్ లేయర్లు వేసిన అనంతరం బిటి రెండు లేయర్లు వేయవల్సి ఉందన్నారు. రేయంబవళ్లు పనులు చేస్తే తప్ప అనుకున్న తేదీకి రహదారిని నిర్మించలేమని అన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీస్ శాఖ సహకరించాలని జెఇ అన్నారు. ముందుగా మిగిలిన కాలువల నిర్మాణం పూర్తి చేసి తర్వాత రహదారిని నిర్మించాల్సి ఉందన్నారు. నాణ్యత లోపం లేకుండా పనులు చేపడతామన్నారు. వీరితో పాటు గ్రామపెద్దలు ఉన్నారు.

## నవధాన్యాలు సాగు ద్వారా భూమికి కలిగే లాభాలపై అవగాహన ర్యాలీ


కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



మండలం కలిగాం గ్రామంలో సోమవారం నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కొరకు ర్యాలీ చేపట్టారు. వీటితో పాటు నవధాన్యాలు వేసుకోవడం వల్ల భూమికి కలిగే లాభాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ విధంగా 30 రకాల విత్తనాలు పొలంలో వేసుకోవడం వల్ల 30రకాల వేర్లు భూమిలోకి వెళ్లి భూమిని గుల్ల వారిస్తాయని రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే మహసింగి గూడ గ్రామంలో ఎంటి సూర్యనారాయణ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఘనజీవామృతం తయారీ విధానంపై ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ఘన జీవామృతం వల్ల వచ్చే లాభాలు గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు ఎంటి సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు, ఎంపీ సూర్యనారాయణ, ఎంసిఆర్‌పి రాములమ్మ, విఎఎ పూర్ణిమ, రైతులు, మహిళా సంఘ సభ్యులు, ఐసిఆర్‌పిలు గోవిందరావు, ముఖలింగం, కూర్మారావు, చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

## పారాపురంలో వడగళ్ల వాన భీభత్సం

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పారాపురం, మహసింగి, మహార్తాపురం తదితర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో హఠాత్తుగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుని మేఘామృతమై ఒక్కసారిగా వడగళ్ల వాన భీభత్సం సృష్టించడంతో ప్రయాణాల్లో ఉన్న వాహన చోదకులు, పంట పొలాల్లో ఉన్న రైతాంగం బయట పనులు చేసుకునే రోజు కూలీలు పరుగుపెట్టారు. అక్కడక్కడ కొంత మందికి వడగళ్ల దెబ్బలకు చిన్నచిన్న గాయాలైన పరిస్థితులు కూడా చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## జ్వరాలు బారిన భావనపాడు

సంతబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



మండలంలోని భావనపాడు, కొత్తపేట గ్రామాల్లో గత వారం రోజులుగా జ్వర పీడితుల సంఖ్య పెరుగుతుంది. ఇంటింటికి ఒకరిద్దరు చొప్పున జ్వరం, మోకాలు నొప్పులు బారిన పడుతున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వచ్చిన అకాల వర్షాలు, వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీంతో వ్యాధుల తీవ్రత అధికం అయ్యింది. ఇటీవల కాలంలో అనేక వైరస్‌లు విజృంభిస్తున్న నేపథ్యంలో భావనపాడు, కొత్తపేట గ్రామాల్లో జ్వరం, వళ్ల నొప్పులు, కాలు, చేతులుపొంగులు రావడంతో ఆందోళన కలిగిస్తోంది. దీంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫీవర్ సర్వే తూతేమంత్రంగా నిర్వహిస్తున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఇంటిలో జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. కొంత మంది జ్వరంతో బాధ పడుతూ ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నామని తెలుపుతున్నారు. గత కొద్ది రోజుల నుంచి ఎక్కువ మంది జ్వరం వంటి నొప్పులు, నీరసంతో బాధ పడుతున్నారు. చిన్నారులు జ్వరాలతో విలవిలలాడుతున్నారు. ఆర్‌ఎంపీల వద్ద నుంచి పెద్దాసుపత్రి వరకు అన్ని జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నా ఫీవర్ సర్వేలు, వైద్య పరీక్షలు చేస్తున్నా జ్వరాల కేసులు ఏమీ లేవని నౌపడ పిహెచ్‌సి వైద్య సిబ్బంది తెల్పడం గమనార్హం. కొత్తపేట, భావనపాడు గ్రామాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించి రక్తపరీక్షలు చేసే విధంగా సంబంధిత ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ జ్వరాలు విషయం నౌపడ పిహెచ్‌సి వైద్యాధికారిణి పరిమళ దృష్టికి తీసుకు వెళ్లగా అక్కడ ఫీవర్ సర్వే 50శాతం వరకు పూర్తి చేశాము. ఇప్పటి వరకు జ్వరం ఉండి బాధ పడుతున్నట్లు మా దృష్టికి రాలేదు. ఒకవేళ ఒళ్లునొప్పులు, జ్వరం లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. వైద్యులు, సిబ్బంది సలహా మేరకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరీక్షలు చేయించుకోవాలి. ఇటీవల భావనపాడు గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశాము.

## న్యాయవాదులపై అక్రమ అరెస్ట్‌లు ఆపాలి

ఆమదాలవలస, మార్చి 20 ప్రభాతవార్త



బెజవాడ బార్ అసోసియేషన్ మెంబర్ అతూమూరి వెంకట భగవాన్ అక్రమంగా పోలీసులు అరెస్ట్‌కు నిరసనగా ఆమదాలవలస బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక్కరోజు విధులు బహిష్కరించారు. ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి మాట్లాడుతూ న్యావాదులపై అక్రమ అరెస్ట్ ఆపాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులపై పోలీసులు కక్ష సాధింపు దోఱణి విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధు ధనుంజయరావు, పి.వి.నర్సింహులు, కింతలి త్రినాధరావు, హెచ్.అచ్చెన్నాయుడు, పేడాడ మోహనరావు, బగాది గోవిందరావు, అల్లాడ విజయ్‌కుమార్, వి.రాజేశ్వరరావు, సనపల ప్రసాదరావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారాపురంలో వడగళ్ల వాన భీభత్సం

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పారాపురం, మహసింగి, మహార్తాపురం తదితర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో హఠాత్తుగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుని మేఘామృతమై ఒక్కసారిగా వడగళ్ల వాన భీభత్సం సృష్టించడంతో ప్రయాణాల్లో ఉన్న వాహన చోదకులు, పంట పొలాల్లో ఉన్న రైతాంగం బయట పనులు చేసుకునే రోజు కూలీలు పరుగుపెట్టారు. అక్కడక్కడ కొంత మందికి వడగళ్ల దెబ్బలకు చిన్నచిన్న గాయాలైన పరిస్థితులు కూడా చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## కిడ్నీ బాధితుడికి రూ.3లక్షలు ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న కంబాల ముకుందకు సాయం చేసేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఇటీవల పలు పత్రికల్లో బాధితుని దుస్థితి వెలుగులోకి తేవడంతో సాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా సౌదీలో ముకుందతో పని చేసిన హెచ్‌ఆర్, క్యూ సి లేబర్స్ సిబ్బంది స్పందించి రూ.3లక్షల 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సాయాన్ని నౌపడ గ్రామం ముకుంద ఇంటిలో నగదు ఇచ్చారు. భవిష్యత్తులో మళ్లీ అవసరానికి సాయం అందిస్తామని సౌది నుంచి వారంతా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దాట్ల జోగారావు, దాట్ల బాలరాజు, దాట్ల చంద్ర, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ

సంతబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామంలో సనపల వాసుదేవు కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందించారు. ఇటీవల వాసుదేవ మృతి చెందగా ఆ కుటుంబంలో అనూషకు 10వేల రూపాయలు సర్పంచ్ కె.లక్ష్మి సోమవారం అందించారు. ఈ క్యాక్రమంలో పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, విద్యా సంక్షేమ సహాయకురాలు హైమావతి, గ్రామపెద్దలు, వలంటీర్ పాల్గొన్నారు.

## రాబోయేది చంద్రన్న పాలన

కంచిలి, మార్చి 20 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో రాబోయేది చంద్రన్న పాలన అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన మూడుస్థానాలు చాలా ఓట్లు తేడాతో గెలుపొందడం హర్షనీయమని అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి స్వగృహంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ పరిపాలనపై ప్రజలు విసిగిపోయారని అధికార దాహం కోసం పాదయాత్ర చేపట్టి హామీలు నిలబెట్టుకోలేకపోయి ప్రతి ఒక్కరి నోట ఛీ అనిపించుకుంటున్నారని అన్నారు. అలాగే సోమవారం అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేపై వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యేలు దాడి చేయడం సరి కాదని అన్నారు. రాష్ట్రంలో రౌడీ పాలన సాగుతుందని వైఎస్సార్ పార్టీ నాయకులు రౌడీల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాదిన రామారావు, తమరాల శోభన్‌బాబు పిలక చిన్నబాబు, బొడ్డ హరిబాబు, పి.వి.రమణ, వాసాల రమేష్‌రెడ్డి, మ్రపాటి పూర్ణ, పైల రామారావు, మద్దిల భాస్కరరావు, సిద్దు, వూనా రవి, మ్రపాటి పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం

పాతపట్నం, మార్చి 20 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం మురికింటిభద్ర గ్రామానికి చెందిన లండ వెంకటరావు భార్య లండ విజయలక్ష్మి గత కొద్ది రోజుల క్రితం గుంటూరులో విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను 10వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తనను సంప్రదిస్తే తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకటరావు, సనపల తిరుపతిరావు, రాజశేఖర్, ఎంజిఆర్ శ్రేణులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పరిశీలకులు పోస్టు జోగారావుకు ఇవ్వాలి

మెళియాపుట్టి, మార్చి 20 ప్రభాతవార్త



అంపురం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలకులు పోస్టు ఖాళీ ఉన్నందున గ్రామ ప్రజాభిప్రాయం లేకుండా, వేతనదారులకు తెలియజేయకుండా స్థానిక సర్పంచ్ తన సొంత సోదరుడు ద్వారా ఆ పోస్టు భర్తీ చేయడానికి ప్రయత్నించిన నేపథ్యంలో ఆ గ్రామ పంచాయతీ ప్రజలు, వేతనదారులు దాన్ని వ్యతిరేకించి జిల్లా కలెక్టర్, డ్వామా పీడీకి తెలియజేసి ఆ పోస్టును వేతనదారులు నిర్ణయం మేరకు మా గ్రామ పంచాయతీలో ఉన్న నిరుపేద గిరిజన నిరుద్యోగి అయిన కోడంగి జోగారావుకు అవకాశం కల్పించాలని పంచాయతీ వేతనదారులంతా గ్రామ తీర్మానం చేసి ఇవ్వడం జరిగింది.

## 'పూజారి'కి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ మరియు తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ జన్మదినం పురస్కరించుకుని పలువురు ప్రముఖులు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చరవాణి ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలానికి చెందిన మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గొండు లక్ష్మణరావు, నాయకులు కోరాడ గోవిందరావు, కర్రి అప్పారావు, సాసుమంతు ఆనందరావు తదితరులు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెల్పగా తన పంచాయతీకి చెందిన పలువురు స్వయంగా తన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రానున్న వేసవి దృష్ట్యా మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న మంచినీటి బోరుబావులు, తాగునీటి సరఫరా వ్యవస్థల నుంచి ఎటువంటి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోబడునని ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్ తెలిపారు. అందుకు గాను మండల పరిషత్‌లో సీనియర్ సహాయకులు బి.వెంకటరావు, బలగ ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో కంట్రోల్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను 7780374690కి ఫోన్‌చేసి తెలియజేయగలరని ఆయన ప్రజలను విన్నవించారు.

## షూగైడ్ ప్రాజెక్ట్ ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక

పలాస, మార్చి 20 ప్రభాతవార్త

బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బి.సాల్మన్‌రాజు విద్యార్థి, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కొయ్యల శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో రూపొందించిన షూగైడ్ ప్రాజెక్ట్ ఇన్‌స్పైర్ మనక్ రాష్ట్రస్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపికైంది. తొలుత అంతర్జాలం ద్వారా జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో 240 ప్రాజెక్టులు పోటీ పడగా 24 రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వగా అందులో షూగైడ్ ప్రాజెక్ట్ ఒకటి. దృష్టిలోపం కలవారికి ఎటువంటి అవరోధం లేకుండా సరైన మార్గనిర్దేశానికి, మహిళలు, పిల్లలు ఆపదలో ఉన్నప్పుడు ట్రాక్ చేయడానికి అలాగే సైనికులు, పోలీసులు బాంబులను గుర్తించడానికి ఈ షూగైడ్ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుంది. సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలో ఈ ప్రాజెక్టును తిలకించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మరియు జిల్లా విద్యాశ్శాఖ అధికారి జి.పగడాలమ్మ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వైకుంఠరావు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, గ్రామస్తులు విద్యార్థి సాల్మన్‌రాజు, మార్గదర్శి ఉపాధ్యాయుడు శ్రీనివాసరావుని అభినందించారు.

శ్రీకాకుళం వార్త

## నేటి నుంచి ఉద్యోగుల వర్క్ టు రూల్

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త



అమరావతి ఎపిజెఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 21 నుంచి వర్క్ టురూల్ పాటిస్తున్నట్లు మండల అధ్యక్షులు కంచరాన శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ పని గంటల్లో మాత్రమే పని చేస్తామని చెప్పారు. పాత పెండింగ్ బకాయిలు, డిఎ బకాయిలు, పిఆర్‌సి బకాయిలు తదితర బిల్లులు చెల్లించాలని రాతపూర్వకమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్యమం ఆపేది లేదని న్యాయపరమైన సమస్యలకు, ఆర్థికేతర సమస్యలకు రాతపూర్వక హామీ ఇచ్చేవరకు విరమించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సదాశివుని గురుప్రసాద్, సిఎస్‌డిటి కె.సంతోష్‌కుమార్, జాయింట్ సెక్రటరీ వాణి, సర్వేయర్‌తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి రూ.40వేలు ఆర్థిక వితరణ

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్న ఎస్సీ వీధికి చెందిన సతివాడ హేమంబర్ ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల ప్రమాద వశాత్తు కిందకు పడడంతో తలకు గాయమై పక్షవాతానికి గురయ్యాడు. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996-97 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు, తోటి స్నేహితులు వైద్య సహాయం నిమిత్తం 40వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల ఇతర అలవెన్సుల కల్పించాలి

పాలకొండ, మార్చి 20 ప్రభాతవార్త



ఆర్‌టిసి ఉద్యోగస్తులకు రావాల్సినటువంటి ఇతర అలవెన్సులు, గ్యారేజీ సిబ్బంది అలవెన్సులు, స్క్వాడ్ టిటిఐలకు రావాల్సిన అలవెన్సులు, ఇతర ఉద్యోగస్తులకు ప్రభుత్వం నుండి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎపిటి ఎస్‌ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. సోమవారం ఇడికు 10 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్బంగా ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి బికె మూర్తి మాట్లాడుతూ 2019లో ఇచ్చిన సర్క్యులర్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా వున్న జిల్లా నుండి జిల్లాకు, డిపోనుండి డిపోలకు బదిలీలు పెట్టుకున్నవారిని వెంటనే బదిలీలకు అనుమతినివ్వాలన్నారు. అన్ని కేటగిరి ఉద్యోగస్తులకు ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే వాహనాల కండిషన్‌ను పూర్తి మెరుగుపర్చాలని, విజయనగరం జోన్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. గత కొన్ని నెలలుగా ఆర్టీసీ ఉద్యోగుస్తులకు రావాల్సిన ఓటిలు, ఇంక్రిమెంట్లు కోసం పోరాటం చేశామని, దీనిపై ఆర్‌టిసి ఎండి స్పందించి ఒటిలకు సంబంధించి పైకము, ఇంక్రిమెంట్లు అందించినందుకు ఎంప్లాయిస్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో వున్న సమస్యలు కూడా పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జోన్‌ల అధ్యక్షులు కెజె సుభాకర్, ట్రెజరర్ జి. తాతాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.శంకరరావు,జోనల్ నాయకులు కెవి రమణ, కెబి, లత, బి జనార్దన, వై. రా ము, యు.ఎస్.నారాయణ, పి.పద్మ, పి.కన్నయ్య, ఎస్.రాజులు, ఎం.సత్యవతి, డిఎల్.నారాయణలు వున్నారు.

## పలు ఆలయాల హుండీల లెక్కింపు

పాలకొండ, మార్చి 20 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో వున్న పలు దేవాలయాల హుండీలను సోమవారం లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.రాధాక్రిష్ణ, ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మిప్రసాద్ శర్మలతో పాటు దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు. జగన్నాథస్వామి ఆలయ హుండీ లెక్కింపు చేయగా 1602 రూపాయలు, ఆంజనేయస్వామి ఆలయ హుండీ ద్వారా 10418 రూపాయలు, ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కించగా 39691 రూపాయలు భక్తులు విరాలంగా అందించారు. అదేవిధంగా ఉత్కళాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి హుండీను కూడా లెక్కించగా మొత్తం 46 రోజులకు గాను 5 లక్షల 74 వేల 737 రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఇఒ తెలిపారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు
ఎం.వి.ఆర్. వినాయగర్ సెంటర్
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.09-02-2023

**శ్రీ నిక్కు రవి కుమార్,** తండ్రి : ఎన్. తవిటి నాయు (లేటు), 1-10, కోమనపల్లి, హిర మండలం, శ్రీకాకుళం - 532214. వేరొక చిరునామా : **శ్రీ నిక్కు రవి కుమార్,** ఫ్లాట్ నెం.201, 1వ ఫ్లోర్, హెచ్‌ఎస్‌ఆర్ ఆర్కేడ్, కొన్న వీధి, బలగ వార్డు, శ్రీకాకుళం - 532001.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: శ్రీ నిక్కు రవికుమార్ గారు హౌసింగ్ లోన్ ఖాతా నెం.13527811000073 లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, శ్రీకాకుళం బ్రాంచ్ మరియు అసిల్‌మెట్ట బ్రాంచ్ నుండి మీరు శ్రీ నిక్కు రవి కుమార్ గారు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| మ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 09-02-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | హౌసింగ్ లోన్: 13527811000073 | రూ. 35,00,000/- | రూ. 36,41,167/- |
| 2 | పర్సనల్ లోన్: 105610NB00000018 | రూ. 7,95,000/- | రూ. 6,47,860/- |
| 3 | వెహికల్ లోన్: 13527815016233 | రూ. 75,000/- | రూ. 11,032/- |
| 4 | స్టాఫ్ క్లీన్ ఒడి: 13525105015601 | రూ. 7,00,000/- | రూ. 7,12,701/- |
| | | | రూ. 50,12,760/- |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం **తేది.02.02.2023** నాటి లెటర్ సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.08-02-2023** నాటికి బకాయి మొత్తము **రూ.50,12,760/-** (అక్షరాల యాభై లక్షల పన్నెండు వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

ఆస్తి వివరములు:

సమాన తనఖాలో గల శ్రీకాకుళం మున్సిపాలిటీ, బలగ వార్డు, కొన్నా వీధి, టి.ఎస్.నెం.882/2, 882/3, ఎస్.నెం.42 వద్ద 43.4 చ॥గ॥ల అవిభాజ్యపు ఏరియా విస్తీర్ణంతో హెచ్‌ఎస్‌ఆర్ ఆర్కేడ్ లోని ఫ్లాట్ నెం.201 నివాస ఫ్లాట్. **ఆస్తి హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** బొడ్డేపల్లి జనార్ధనరావు గారి ఖాళీ భూమి, **పడమర :** హబీబున్నీసా బేగం గారి ఖాళీ భూమి, **ఉత్తరం :** రోడ్డు మరియు తంగి హరినారాయణ గారి స్థలం మరియు బొడ్డేపల్లి సునీల్ భరత్ కుమార్ గారి స్థలం. **ఫ్లాట్ హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఫ్లాట్ నెం.202 తదుపరి డక్ట్, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.50,12,760/-** (అక్షరాల యాభై లక్షల పన్నెండు వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమైనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

* **మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

* **దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 20-03-2023 — సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం — పంజాబ్ నేషనల్ బ్యాంక్

21-03Pg10exHMNWJQE:Layout 1 3/21/23 12:05 AM Page 1



# మూడో వన్డేకు అదేజట్టుతో టీమిండియా



## ఎంతో కీలకం అయితే వాషింగ్టన్ సుందర్ రాక

**చెన్నై:** ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో చిత్తుగా ఓడిన టీమిండియా చివరిపోరుకు సిద్ధం అయింది. బుధవారం చెన్నైలోని చేపాక్‌స్టేడియం వేదికగా జరగనున్న మూడో వన్డేలో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అవుతోంది. మూడు వన్డేలసిరీస్‌లో ఇరుజట్లు చెరొకమ్యాచ్ గెలిచాయి. చెన్నై వన్డే ఇపుడు ఫైనల్ మ్యాచ్. ఈమ్యాచ్‌లో గెలిచిన జట్టునే సిరీస్ వరించనున్నది. ఇరుజట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ముఖ్యంగా విశాఖ వన్డేలో పది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన టీమిండియా ఈ ఘోరపరాజయానికి బదులు తీర్చుకోవాలనే ప్రతీకారంతో రగిలిపోతోంది. మరోవైపు రెండో వన్డే విజయంతో ఉత్సాహంగా ఉన్న ఆసీస్ అదే జోరులో చివరి మ్యాచ్‌గెలిచి సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. దాంతో చెన్నై వన్డేపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఎలాంటి మార్పులు లేకుండానే బరిలోకి దిగాలని చూస్తోంది. చేపాక్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందన్న భావనతో లోకల్‌బాయ్ వాషింగ్టన్ సుందర్‌ను తుదిజట్టులోకి తీసుకోవచ్చని అంచనా. అతడిని ఆడించాలని భావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటుపడుతుంది. ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటే తప్ప అంతకుమించి మ్యాచ్‌లో మార్పులుండకపోవచ్చని అంచనా. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలం అయినా ఆతడి స్థానాన్ని భర్తీచేసే ఆటగాడు జట్టులో లేడు. ఇషాన్‌కిషన్‌ను ఆడించాలనుకుంటే తప్ప సూర్యప్లేస్‌కు ఢోకాలేదు. విశాఖ మ్యాచ్ తర్వాత రోహిత్‌కూడా సూర్యకు అండగా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్‌స్థానంలోనే సూర్యకుమార్‌ను ఆడిస్తున్నామని, వైట్‌బాల్‌క్రికెట్‌లో ఆతడి సత్తా నిరూపించుకున్నాడని, అలాంటివారికే ఎక్కువ ఛాన్సలిస్తామన్నాడు.

మూడో వన్డేలో కూడా శుభమన్‌గిల్ రోహిత్‌తోకలిసి ఓపెనర్‌గా వస్తాడు. విశాఖలో కాస్త మెరుగుపడిన విరాట్ ఇన్‌స్వింగ్ డెలివరీకి ఔట్ అయ్యాడు. అతడు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. సూర్యకు ఇది చావోరేవో మ్యాచ్. తొలివన్డేలో జట్టును గెలిపించిన రాహుల్ మరోసారి సత్తా చూపాల్సి ఉంది. హార్ధిక్ పాండ్యా, రవీంద్ర జడేజా బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ సత్తాచూపించాలి. ఇక కుల్దీప్‌యాదవ్ స్పిన్నర్‌గా వస్తాడు. జడేజా అక్షర్‌పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఉంటారు. వాషింగ్టన్ సుందర్‌ను ఆడిస్తే అక్షర్ బెంచ్‌కే పరిమితం. పేసర్లు మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్ బరిలోకి వస్తారు. షమీకి రెస్ట్ ఇస్తే జయదేవ్ ఉనద్కత్, ఉమ్రాన్‌మాలిక్‌లలో ఒకరు ఉంటారు. ఇక తుదిజట్టులో రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్; వాషింగ్టన్ సుందర్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌షమీ ఉమ్రాన్‌మాలిక్ మహ్మద్‌సిరాజ్‌లు ఉండవచ్చని ఫ్యాన్స్ అంచనాలుగా ఉన్నాయి.

## గుజరాత్‌పై యుపి వారియర్స్ గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్ ఓటమి



**ముంబయి:** మహిళా ప్రీమియర్‌లీగ్ 2023లో ఉత్కంఠ భరితంగాసాగిన మ్యాచ్‌లో గుజరాత్‌జెయింట్స్‌పై యుపి వారియర్స్ ఘనవిజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్త్ ఖరారుచేసుకుంది. తద్వారా లీగ్‌నుంచి రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు విరమించాల్సివచ్చింది. పాయింట్లపట్టికలో తొలిరెండుస్థానాల్లో ఉన్న ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ గతంలోనే ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా తాజా విజయంతో వారియర్స్ ప్లే ఆఫ్‌బెర్త్ కన్‌ఫర్మ్‌చేసుకుంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన జెయింట్స్ దయాలన్ హేమలత 33 బంతుల్లో 57పరుగులుచేసింది. ఆరుఫోర్లు మూడు సిక్సులు సాధించింది. ఆష్లే గార్ట్‌నర్ 39 బంతుల్లో 60 పరుగులుచేసింది. ఆరుఫోర్లు, మూడు సిక్సులు సాధించింది. మెరుపు అర్ధశతకాలతో విరుచుకుపడటంతో నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 178 పరుగుల భారీ స్కోరుచేసింది. తహీల మెక్‌గ్రాత్ 38 బంతుల్లో 57 పరుగులుచేసి ఆకట్టుకుంది. ఆమె 11 ఫోర్లు చేయడంతో స్కోరు పరుగులుతీసింది. గ్రేస్ హ్యాఇస్ 41 బంతుల్లోనే 72 పరుగులుచేసింది. ఏడుఫోర్లు, నాలుగు సిక్సర్లు తన ఖాతాలో వేసుకుంది. విధ్వంసక ఇన్నింగ్స్‌తోమెరిసి జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చారు.

చివరిలో సోఫీ ఎక్లెస్టోన్ 13 బంతుల్లో 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి మరో బంతి ఉండగానే వారియర్స్‌ను విజయంవైపు నడిపించింది. 19వ ఓవర్‌లో ఐదో బంతిని ఎక్లెస్టోన్ బౌండరీకి తరలించడంతో వారియర్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన వారియర్స్‌ను తహీల మెక్‌గ్రాత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తోగ్రేస్ హ్యారిస్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో గెలిపించారు. ఈ సీజన్లఓ జెయింట్స్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో అజేయమైన మెరుపు అర్ధసెంచరీతో 26 బంతుల్లో 59 పరుగులుచేసి వారియర్స్‌ను అవే వికెట్ల తేడాతో గెలిపించిన హ్యారిస్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది.

## జెమీసన్‌కు మంగళ రీప్లేస్‌మెంట్

### చెన్నైజట్టులోకి దక్షిణాఫ్రికా బౌలర్

**చెన్నై:** న్యూజిలాండ్ బౌలర్ కైల్ జెమీసన్ గాయం కారణంగా ఐపిఎల్ 2023కి దూరం అయ్యాడు. ఆతడికి రీప్లేస్‌మెంట్‌గా కేవలం నాలుగు అంతర్జాతీయ టి20లు మాత్రమే ఆడిన అనుభవం ఉన్న దక్షిణాఫ్రికా బౌలర్ సిసిండ మంగళను చెన్నై సూపర్‌కింగ్స్ ఎంపికచేసుకుంది. సిసిండా 50 లక్షల బేస్‌ప్రైజ్‌కు ఫ్రాంచైజీలో చేరుతున్నాడు. ఇటీవల ముగిసిన ఎస్‌ఎ20 లీగ్‌లో మంగళ ఆకట్టుకున్నాడు. సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేప్ తరపున 12 మ్యాచ్‌ల్లో ఆడిన మంగళ 14 వికెట్లుతీసాడు. సిఎస్‌ఎ నాలుగురోజుల సిరీస్ డివజిన్‌వన్‌టోర్నీలోను లయన్స్‌తరపున ఆకట్టుకున్నాడు. 50 లక్షల ప్రాథమిక ధరకు ఐపిఎల్ వేలంలోకి వచ్చినా ఫ్రాంచైజీలు ఆతడిని పట్టించుకోలేదు. కానీ జెమీసన్ గాయంతో మంగళకు తొలిసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడే అవకాశం లభించింది. నాలుగు అంతర్జాతీయ టి20లే ఆడినప్పటికీ 94 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు 122 లిస్ట్‌ఎ, 127 టి20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం 32 ఏళ్ల మంగళ సొంతం. టి20లో ఆతడు ఓవర్‌కు ఎనిమిదిపరుగుల ఎకానమీలో 136 వికెట్లుతీసాడు. అందులో రెండు ఐదు వికెట్ల హాల్స్‌కూడా ఉన్నాయి. యార్కర్లు వేయడంతోపాటు వైవిధ్యంగా బంతులను సంధించడం మంగళప్రత్యేకత. దూకుడుగా బౌలింగ్‌చేసిన ఆతడి తీరు టి20లకు నచ్చుతుంది. కైల్‌జెమీసన్‌లా మరీ పొడగరి కాకపోయినా కివీస్‌పేసర్లఆగే మంగలకూడా భారత పిచ్‌లమీద మంచి బౌన్స్ రాబడతాడని అంచనా. అయితే సిఎస్కే తొలిమ్యాచ్‌లకు మంగళ దూరం అవుతాడు. ఆతడికి దక్షిణాఫ్రికా సెంట్రల్‌కాంట్రాక్టు లభించింది. వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపికైన ఆతడు త్వరలో నెదర్లాండ్స్‌తో కూడా సిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.



## శ్రీలంకపై న్యూజిలాండ్ గెలుపు

### రెండు టెస్టుల సిరీస్ కివీస్ కైవసం

**వెల్లింగ్టన్:** శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో న్యూజిలాండ్ ఇన్నింగ్స్58 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను 2:0తో గెలుపొందింది. అంతకుముందు క్రైస్ట్‌చర్చ్ వేదికగాజరిగిన తొలి టెస్టులోన్యూజిలాండ్ చివరి బంతికి విజయం సాధించింది. రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసిన నికోలస్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా సెంచరీతో తొలి టెస్టులో కివీస్‌ను గెలిపించడంతోపాటు రెండో టెస్టులో ద్విశతకం బాదిన కేన్ విలియమ్సన్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. వెల్లింగ్టన్ టెస్టులో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 580/4 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. మాజీ కెప్టెన్‌కేన్ విలియమ్సన్ 296 బంతుల్లో 215 పరుగులుచేసాడు. హెన్రీ నికలోస్ 240 బంతుల్లో 200 పరగులకు నాటౌట్‌కగా నిలిచాడు. భారీ లక్ష్యంతో బరిలోకిదిగిన శ్రీలంక 164 పరుగులకే మొదటి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. కెప్టెన్ కరుణరత్నే 89 పరుగులు మినహా ఇతర ఆటగాళ్లెవరూ అర్ధసెంచరీ నమోదుచేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగుల భారీ ఆధిక్యం సాధించిన న్యూజిలాండ్ ప్రత్యర్థిని ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ శ్రీలంక తేలిగ్గా తలవంచుతుందనిభావించినా లంకజట్టు అద్భుత పోరాటపటిమను చూపించింది. 142 ఓవర్లపాటు బ్యాటింగ్‌చేసిన లంక 358 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లంకపరువు కాపాడే యత్నంచేసిన కెప్టెన్‌కరుణరత్నే రెండో ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీచేసాడు. కుశాల్ మెండిస్ 50, దినేశ్ చండీమల్ 62 అర్ధశతకాలు బాదగా ధనంజయ డిసిల్వా రెండుపరుగుల తేడాతో సెంచరీచేసే అవకాశాన్ని కోల్పోయాడు. ప్రధాన బ్యాటర్లు రాణించడంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక పోరాడింది. కానీ సాధించాల్సిన లక్ష్యం భారీగా ఉండటంతో ఇన్నింగ్స్ 58 పరుగుల తేడాతో శ్రీలంక ఇపుడు ఓటమి పాలయింది.

## అభిమానిని ప్రపోజ్‌చేసిన రోహిత్‌శర్మ!



**విశాఖపట్టణం:** టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మైదానం లోపల బయటా కూడా చాలా సరదాగా ఉంటాడు. ఫ్యాన్స్ విషయంలో హిట్‌మ్యాన్ చాలా కూల్‌గా ఉంటాడు. తాజాగా ఇదే సంఘటన మరోసారి జరిగింది. తన బావమరిది పెళ్లికోసం తన తొలివన్డేకు దూరం అయిన రోహిత్ రెండో వన్డేలో ఆడాడు. సెకండ్ మ్యాచ్‌కోసం రోహిత్ విశాఖకు చేరుకోగా ఆతడితో సెల్ఫీలు దిగడానికి ఓ అభిమాని ఉత్సామంచూపించాడు. గమనించిన రోహిత్ ఆతడికి చేరువగా వెళ్లాడు. ఎవరూ ఊహించనిరీతిలో తన చేతిలో ఉన్న గులాబీ పువ్వును తీసి ఆతడికి ఇచ్చాడు. అక్కడితో ఆగకుండా నువ్వునన్ను పెళ్లాడతావా అంటూ చిలిపిగా ఓ ప్రశ్నవేసి వెళ్లిపోయాడు. కెప్టెన్ సరదాగా తనతో మాట్లాడిన తీరుచూసి ఆ అభిమాని ఒరకంగా షాక్‌లోకి వెళ్లిపోయాడు.

## ఉద్యోగులను నిలువరించేందుకు 'ఆపిల్' కసరత్తు

**వాషింగ్టన్, మార్చి 20:** మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ట్విట్టర్ ఇలా బడా టెక్ సంస్థలన్నీ ఉద్యోగులను భారీస్థాయిలో తొలగించాయి. ఈ బాట పట్టని ఒకే ఒక సంస్థ ఆపిల్. ఇప్పటి వరకూ ఆపిల్ ఉద్యోగుల తొలగింపునకు పూనుకోలేదు. అయితే ఉద్యోగులను కాపాడుకుననే క్రమంలో ఆపిల్ విశ్వప్రయత్నమే చేస్తోంది.



ఖర్చులను తగ్గించుకుంటూ దుబారా ఖర్చులకు కత్తెర వేస్తోంది. అంతేకాకుండా కొందరు ఉన్నతోద్యోగులకు బోనస్‌లు కూడా నిలిపివేసింది. కొత్త ఉద్యోగులను కూడా పరిమిత సంఖ్యలోనే తీసుకుంటోంది. లేఆఫ్ బాటపట్టకుండా ఉండేందుకు ఆపిల్ యాజమాన్యం శతవిధాలుగా ప్రయత్నిస్తున్నట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఆపిల్ టాప్ ఎగ్జిక్యూటివ్‌లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా కొత్తతరం హోంపాడ్ ఉత్పత్తి ప్రారంభాన్ని వాయిదా వేస్తున్న ఆపిల్, ఆర్థికవనరులను తక్షణ అవసరాలకు కేటాయిస్తోందని తెలిసింది. యేటా రెండు సార్లు ఉద్యోగులకు ప్రమోషన్లు, బోనస్‌లు ఇచ్చే ఆపిల్ సుమారు ఈ విషయాల్లో దూకుడు తగ్గించింది. వృధా ఖర్చులు తగ్గించే క్రమంలో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్‌లో కోతలు విధించింది. అంతేకాకుండా ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగుల పర్యటనలకు కూడా కత్తెర వేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగిస్తే, ఆపిల్ నాయకత్వం తప్పు చేసిందన్న సంకేతాలు వెళతాయని ఆపిల్ భావిస్తోంది. అంతేకాకుండా ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు అనుకున్న దానికంటే మరింత దిగదుడుపుగా ఉన్నాయన్న భావన కూడా మొదలవుతుందని ఆపిల్ యాజమాన్యం అభిప్రాయంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## క్రెడిట్ స్యూయిస్‌తో యుబిఎస్ డీల్!


**జెనీవా, మార్చి 20:** ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న స్విట్జర్లాండ్ బ్యాంకు క్రెడిట్‌స్యూయిస్‌ను కొనుగోలు చేసేందుకు ఆదేశంలోని దిగ్గజ బ్యాంకు యుబిఎస్ ముందుకు వచ్చింది. ఈ కొనుగోలు ఒప్పందం విలువ 3.2 బిలియన్ డాలర్లు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తోన్న ఆందోళనలకు తెరపడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. క్రెడిట్ స్యూయిస్ పతనం ఖాయమనే విషయం ఇటీవలే తెరపైకి వచ్చిన విషయం విదితమే. అప్పటినుంచి దాన్ని రక్షించేందుకు స్విట్జర్లాండ్ ప్రభుత్వం సహా ఆ దేశ నియంత్రణాసంస్థలు తీవ్రంగా కృషి చేశాయి. అందులో భాగంగా యుబిఎస్‌తో చర్చలు జరిపాయి. ఎట్టకేలకు ఒప్పందం ఖరారయ్యేలా చూశాయి. 166యేళ్ల చరిత్ర ఉన్న క్రెడిట్ స్యూయిస్ ఒకప్పుడు స్విట్జర్లాండ్ ప్రతిష్టకు మకుటంలా నిలిచింది. అలాంటిది గడ్డు పరిస్థితులు ఎదుర్కోవడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఇది కేవలం స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవస్థకేకాకుండా యావత్ ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థను కుదుపులకు లోను చేసే అవకాశం ఉందని ప్రభుత్వం గ్రహించింది. స్విట్జర్లాండ్ రైల్ నెట్‌వర్క్‌కు నిధులు సమకూర్చడమే లక్ష్యంగా 1856లో



క్రెడిట్ స్యూయిస్ ఏర్పాటైంది. అక్కడి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఆర్థిక రంగంలో కీలక సంస్థగా మారింది. ఓ దశలో అమెరికా దిగ్గజమైన జెపి మోర్గాన్ చేజ్‌తో పోటీ పడింది. కానీ గత కొన్ని దశాబ్దాలుగా అనేక కుంభకోణాలు ఈ బ్యాంకులో వెలుగులోకి వచ్చాయి. సమస్యల నుంచి గట్టెక్కించే సంస్కరణల ఫలాల్ని నిర్వహణ లోపాలు నీరుగార్చాయి. మరోవైపు అనేక వివాదాలు చుట్టుముట్టి కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఫలితంగా సంస్థ ప్రతిష్ట మసకబారింది. ఇన్వెస్టర్ల విశ్వాసం సన్నగిలింది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంతో అందరి కళ్లు క్రెడిట్ స్యూయిస్‌పైకి మళ్లాయి. బ్యాంకింగ్‌వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్న సౌదీ నేషనల్ బ్యాంకు ఇకపై క్రెడిట్ స్యూయిస్‌కు నిధులు సమకూర్చే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని తేల్చిచెప్పింది. దీంతో ఆందోళన తీవ్రమైంది. స్టాక్ మార్కెట్లలోని షేర్ల పతనం ఊపందుకుంది. స్విస్ కేంద్ర బ్యాంకు ఆఫర్ చేసిన 54 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం కూడా ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపలేకపోయింది. చేసేదిలేక ప్రభుత్వమే రంగంలోకి దిగింది. క్రెడిట్ స్యూయిస్ పూర్తి షేర్లను 3 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌తో యుబిఎస్ కొనుగోలు చేస్తుంది. దీని కోసం 100 బిలియన్ ఫ్రాంక్ల క్రెడిట్ లైన్‌ను స్విస్ నేషనల్ బ్యాంకు సమకూరుస్తుంది. క్రెడిట్ స్యూయిస్ ఆస్తుల వల్ల సంభవించబోయే నష్టాలకుగానూ స్విస్ ప్రభుత్వం 9 బిలియన్ ఫ్రాంక్‌ల గ్రాంట్ ద్వారా పూచీకత్తు అందచేస్తుంది. 16 బిలియన్ ఫ్రాంక్‌లు విలువ చేసే క్రెడిట్ స్యూయిస్ బాండ్లు విలువను కోల్పోతాయి. క్రెడిట్ స్యూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ విభాగాన్ని యుబిఎస్ క్రమంగా కుదిస్తుంది.

## ఇకపై ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మారనున్న సిగ్నేచర్ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 20:** అమెరికాలో బ్యాంకింగ్ విధ్వంసం కొనసాగుతోంది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే నెలలో మూడు బ్యాంకులు దివాలా తీశాయి. ఈ క్రమంలో చెలరేగిన ఆందోళనలను తగ్గించడానికి రెగ్యులేటరీ సంస్థలు చర్యలు చేపట్టాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో కుప్పకూలిన సిగ్నేచర్ బ్యాంకును న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకును 2.7 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ డీల్‌లో భాగంగా సోమవారం నుంచి సిగ్నేచర్ బ్యాంకుకు చెందిన 40 శాఖలు ఫ్లాగ్ స్టార్ బ్యాంకుగా మానున్నట్లు వెల్లడించారు. ప్లాట్ స్టార్ బ్యాంకు అనేది న్యూయార్క్ కమ్యూనిటీ బ్యాంకు సబ్సిడరీ అని ఫెడరల్ డిపాజిట్ వెల్లడించింది. ఈ డీల్ ద్వారా సిగ్నేచర్ బ్యాంకుకు సంబంధించిన 38.4 బిలియన్ డాలర్ల ఆస్తులను ఈ డీల్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సిగ్నేచర్ బ్యాంకు రుణాలలో 60 బిలియన్ డాలర్ల రిసీవర్‌షిప్‌లో ఉంటాయని, వాటిని సకాలంలో విక్రయిస్తామని అధికారులు తెలిపారు. రెగ్యులేటర్లు మూసివేసే సమయానికి సిగ్నేచర్ యుఎస్ చరిత్రలో మూడవ అతిపెద్ద బ్యాంకు వైఫల్యంగా నమోదైంది. డిసెంబరు 31, 2022 నాటికి సిగ్నేచర్ బ్యాంకు వద్ద మొత్తం 88.6 బిలియన్ డాలర్ల డిపాజిట్లను కలిగి ఉంది. అయితే బ్యాంకులు మునిగిపోవడంతో చాలా మంది డిపాజిటర్లు తమ డబ్బుల కోసం బ్యాంకుల వద్ద క్యూ కడుతున్నారు. డబ్బును సురక్షితంగా కస్టమర్లు తిరిగి పొందవచ్చని రెగ్యులేటరీ స్పష్టం చేసింది. ప్రజల్లో భయాందోళనలను తగ్గించేందుకు వారు చర్యలు వేగవంతం చేశారు.




## జయంతి చౌహాన్ చేతికి 'బిస్లరీ'!

**న్యూఢిల్లీ, మార్చి 20:** టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌కు బిస్లరీ ఇంటర్నేషనల్‌ను విక్రయించే ప్రతి పాదన విజయవంతం కాకపోవ డంతో బిస్లరీ ప్రమోటర్, వ్యవస్థాపకుడు రమేష్ చౌహాన్ అనూహ్య నిర్ణయాన్ని ప్రక టించారు. చౌహాన్ కుమార్తె జయంతి చౌహాన్ ఇక మీదట బిస్లరీ ఇంటర్నేషనల్‌ను నడిపించనున్నట్లు ప్రకటన వెలువడింది. 'మా నిపుణులైన బృందం సాయంతో జయంతి వ్యాపారాన్ని నడిపిస్తుంది. వ్యాపారాన్ని మేము విక్రయించాలని అనుకోవడం లేదు' అని రమేష్ చౌహాన్ ప్రకటించారు. తన తండ్రి స్థాపించిన బిస్లరీ ఇంటర్నేషనల్ కంపెనీలో జయంతి చౌహాన్ (42) వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. సిఇఒ యాంగెలో జార్జ్ ఆధ్వర్యంలోని బృందం కంపెనీని నడి పించనుంది. వీరిపై జయంతి పర్యవేక్షణ ఉంటుంది. నిజానికి జయంతి చౌహాన్‌కు బిస్లరీ వాటర్ వ్యాపారం పట్ల ఆసక్తిలేదు. రమేష్ చౌహాన్ వృద్ధాప్యంలో ఉన్నారు. ఆయన వయసు 82 యేళ్లు. కుమార్తెకు ఆసక్తి లేకపోవడంతో కంపెనీని విక్రయానికి పెట్టారు. టాటా కన్స్యూమర్ చర్చలకు ముందుకు వచ్చింది. కానీ బిస్లరీని బిలియన్ డాలర్ల కంటే తక్కువకు విక్రయించే ఉద్దేశ్యం రమేష్ చౌహాన్‌కు లేకపోవ డంతో డీల్ సఫలం కాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు జరిగినట్లు తెలుస్తోంది. దేశ సంఘటిత రంగం ప్యాకేజ్డ్ నీటి వ్యాపరాంలో బిస్లరీకి 32 శాతం వాటా ఉంది. భవిష్యత్తులో ప్రమోటర్లు తమ నిర్ణయం మార్చుకోరని చెప్పలేమని, మెరుగైన ఆఫర్ వస్తే విక్రయించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.



## ఎయిరిండియా సర్వీసులు కుదింపు

**న్యూఢిల్లీ, మార్చి 20:** అమెరికాలోని కొన్ని నగరాలకు విమాన సర్వీసుల సంఖ్యను తాత్కాలికంగా కుదిస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. సిబ్బంది కొరత వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందని సంస్థ సిఇఒ క్యాంబెల్ విల్సన్ సోమవారం తెలిపారు. బోయింగ్ 777 విమానాలకు 100 మంది పైలటర్లు వచ్చే మూడు నెలల్లో చేరనున్నట్లు క్యాంబెల్ తెలిపారు. మరో 1,400 మంది క్యాబిన్ సిబ్బంది ప్రస్తుతం శిక్షణలో ఉన్నట్లు వెల్లడించారు. సిబ్బంది కొరత వల్ల సుదూర లక్ష్యాలకు నడిచే పలు విమానాలను ఇటీవల ఎయిరిండియా రీషెడ్యూల్ చేసింది. ఇలాంటి సమస్యలు తరచూ తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఎయిరిండియాలో 11,000 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. నష్టాల్లో కూరుకుపోయిన ఎయిరిండియాను టాటా గ్రూప్ జనవరి 2022లో కొనుగోలు చేసింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సహా ఎఐఎటిఎస్‌ఎల్ లోనూ 50శాతం వాటాలను చేజిక్కించుకుంది. విహాన్‌డాట్‌ఏఐ పేరిట సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా విమానాల ఇంటీరియర్స్‌ను మరింత మెరుగుపర్చడం కోసం 400 మిలియన్ డాలర్లు కేటాయించింది. అలాగే 470 కొత్త విమానాల కోసం భారీ ఆర్డర్ పెట్టింది.



## వాణిజ్యం

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిసాయి. ఈ దశలో భారీ అమ్మకాల సెగతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. బ్యాంకింగ్ సంక్షోభ పరిణామాలు మార్కెట్లను వెంటాడాయి. దిగ్గజ షేర్లు పతనం అవడంతో మరింత దిగజారాయి. మరోవైపు ఈ వారం జరగనున్న ఫెడ్ సమావేశం కూడా ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. ఉదయం సెన్సెక్స్ 57,773.55 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 57,084.91 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 360.95 పాయింట్ల నష్టంతో 57,628.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,066.60 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 16,828.35 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. చివరికి 111.65 పాయింట్లు క్షీణించి 16,988.40 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి,



కోటాక్ మహీంద్రా బ్యాంకు, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటాస్టీల్, టాటా మోటార్స్, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు సహా క్రెడిట్ స్యూయిస్ వంటి బ్యాంకుల ఆర్థిక ఇబ్బందులు మార్కెట్లను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఆయా సంస్థలను కాపాడడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇన్వెస్టర్లలో మాత్రం భాయాలు తొలగడం లేదు. ఈ ప్రభావం మరికొన్ని బ్యాంకులకూ విస్తరించే ప్రమాదం ఉందనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో ప్రారంభమైన అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్ పతనం ఇంకా కొనసాగుతూనే ఉంది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో మధ్యలో కొన్నిరోజులు రాణించినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాలతో తిరిగి నష్టాల బాటపట్టాయి. సోమవారం అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్ లోయర్ సర్క్యూట్‌ని తాకాయి. ఒక్క అదానీ గ్రీన్ ఎనర్జీ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.